సాహితీ
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 91, పేజీలు : 10+4 వెల : 6.50

కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత

ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హతమార్చాం: ఎర్డోగన్

5లో

# పూర్తి అదుపులో కోవిడ్



## ● 'ఫ్యామిలీ డాక్టర్' పకడ్బందీగా అమలు ● విద్యార్థులకు అదనంగా 2,100 ఎంబిబిఎస్ సీట్లు ● ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత రానివ్వం ● వైద్య ఆరోగ్య రంగంపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కోవిడ్ పూర్తిస్థాయిలో అదుపులో ఉందని, వ్యాధి ప్రబల కుండా పకడ్డందిగా నియంత్రణ చర్యలను ఒక కార్యచరణతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే 2100 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖపై తన మజిలీ కార్యాలయంలో సోమవారం సిఎం జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కోవిడ్ వ్యాధిగ్రస్తులను రాష్ట్రంలో లేకుండా చేయాలనే నిర్ణయంతో పనిచేస్తుందన్నారు. ఎప్పటి కప్పుడు కోవిడ్ ప్రభావిత పరిస్థితులపై సమీక్షను నిర్వహిస్తూ పరిస్థితిని అదుపు చేస్తున్నామన్నారు. గత వారంరోజుల గణింకాలను పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా నమోదైనకేసుల్లో రాష్ట్రం23వ స్థానంలో ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచి బోధానప్రత్రుల వరకు అన్ని ఆస్పత్రుల్లో కోవిడ్ పరీక్షలు, నియం త్రణ మందులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో తగినంత సిబ్బంది ఉండాలన్నారు. సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేరనే మాట రాకూడదన్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కుడా సరిపడా ఉండాలన్నారు. వీటిపై ఆస్పత్రి యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.

ప్రతి సమీక్షా సమావేశంలో సిబ్బంది ఎంత మంది ఉన్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న అంశంపై అధికారులు తనకు వివరాలు సమర్పించాలంటూ ఆదేశించారు. ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. గ్రామాల సందర్శనలో వైద్యులు ఎస్ఒపి కచ్చితంగా అమలు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6వ తేది నుంచి 28వ తేదివరకు 20,25,903 మందికి సేవలు వైద్యులు అందించారన్నారు. 10,032 గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందించారని తెలిపారు. దేశంలోనే వైద్యరంగంలో అత్యంత సంచలనాత్మ కంగా కుటుంబ వైద్యవ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్)ను అమలులోకి తీసుకుని వచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వెల్లడించారు. నిర్దేశిత గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి 4గంటల వరకు ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.

ఆయా కుటుంబాలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం ఫ్యామిలీ డాక్టర్‌దగ్గర ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. క్రమం తప్ప కుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. కంటి వెలుగు ద్వారా పేజ్-1లో 60, 393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం

≫2



# ఇద్దరూ కోరుకుంటే వెంటనే విడాకులు

## 6 నెలలు వేచి చూడాల్సిన అవసరం లేదన్న రాజ్యాంగ ధర్మాసనం

**న్యూఢిల్లీ, మే 1:** విడాకుల అంశంపై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. భార్యాభర్తలు కలిసి జీవించలేని పరిస్థితిలో వారికి వెంటనే విడాకులు ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పరస్పర అంగీకారంతో దంపతులు విడిపోవాలనుకుంటే అందుకు 6 నెలలు ఆగా ల్సిన అవసరం లేదని పేర్కొంది. కొన్ని షరతు లతో ఈ ఆరు నెలల నిబంధనను సుప్రీంకోర్టు సడలించింది.

దంపతుల మధ్య వివాహబంధం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైతే..ఆ కారణం కింద వారికి విడాకులు మంజూరు చేయడం ఈ కోర్టుకు సాధ్యమే. అధికరణం 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించుకొని సుప్రీంకోర్టు వారికి విడాకులు మంజూరు చేయొచ్చు. భార్యాభర్తలు పరస్పరం విడిపోవాలనుకుంటే.. అందుకోసం ఆరు నెలలు ఆగాల్సిన అవసరంలేదు. కొన్ని షరతులతో తప్పనిసరి నిరీక్షణ గడువును ఎత్తేయొచ్చు అని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

కుటుంబ న్యాయస్థానాలకు రిఫర్ చేయకుండానే సుప్రీంకోర్టు నేరుగా విడాకులు మంజూరు చేసే అంశంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. 2016 జూన్ 29న ఈ పిటిషన్లను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ

≫2

# మొదటి తారీఖునే వైఎస్సార్ పెన్షన్

## డిప్యూటీ సిఎం ముత్యాల నాయుడు



**విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైఎస్సాఆర్ పెన్షన్ కానుకలను ఎట్టి పరిస్థితుల్లో నెల మొదటి రోజున అందజేస్తామని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధిశాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. పెన్షన్ కానుకల పంపిణీకి సెలవుదినాలతో పనిలేదన్నారు. మేడే బ్యాంకు సెలవు అయినప్పటికి నెల మొదటి రోజు నాటికి 90శాతం మందికి పెన్షనులు అందించామన్నారు. 63.33లక్షల మంది పెన్షనర్లుకు 1747.48 కోట్లు విడుదల చేసామన్నారు. పంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున ఆరంభమైందన్నారు. ఏపి వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా మధ్యాహ్నం 1.30 గంటలవరకు 67.25 శాతం పెన్షన్ల పంపిణీ జరిగింది. 42 లక్షల మందికి రూ.1174.80కోట్లు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. మే కూడా పెన్షన్లు అందించారని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈ రోజు 60 లక్షల 80 వేల మందికి పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. కొన్ని దూర ప్రాంతాల్లో స్వల్పంగా అందకపోవచ్చని, స్వల్ప మొత్తం అందకపోతే తప్పుడు ప్రచారం చేయకూడదన్నారు. ఈ రాత్రి తొమ్మిది, పదిగంటలైన వాలంటీర్లు పెన్షన్లు ఇస్తానికి సైతం వాలంటీరు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఒకకచ్చితమైన ప్రణాళికతో పెన్షన్ పథకాన్ని అందిస్తుంది. నెలలో మొదటి రోజు వచ్చిందంటే ఆ రోజు తమకు గ్యారెంటీగా ఫించను అందుతుందన్న నమ్మకం పెన్షన్‌దారుల్లో ఉంద న్నారు. సిఎం జగన్ అవ్వతాతలతో పాటు దివ్యాం గులు, ఒంటరి మహిళలు, వితంతులు, దీర్ఘకాలిక అనారోగ్యవంతులకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించారన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి లబ్ధిదారులకు నెలకు రూ.3000ల పెన్షన్ అందిస్తా మన్నారు.



# ఎపిలో అంతా కుల రాజకీయాలే

## పోలవరం కట్టేది కెసిఆరే: తెలంగాణ మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, కాపు అంటూ కుల రాజకీయాలు చేయడమే తప్ప ప్రజలపట్ల, వారి సమస్యలపై సోయేలేదని, రానున్న రోజుల్లో ఏపి ప్రజలను పట్టించుకొనేది బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ మాత్రమేనని, పోలవరం కట్టేది, విశాఖ ఉక్కును కాపాడేది దమ్ము ఆయనకే ఉందని ఈరోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో జరిగిన మే డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ కార్మిక ఉపాధికల్పనా నైపుణ్యాభివృద్ధి శాఖలమంత్రి చామకూర మల్లారెడ్డి... కెసిఆర్‌ఆశయాలు, పట్టుదల,

≫2

# నార్వే వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు

## పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం




సోమవారం కర్నూలులో నార్వే అగ్ధర్ వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

**కర్నూలు కలెక్టరేట్,మే 1,ప్రభాతవార్త:** పరస్పరం ఉమ్మడి ఉమ్మడి పరిశోధన, విద్యార్థులకు రెండేళ్ల అంతర్జాతీయ విద్యతో కూడిన మాస్టర్ డిగ్రీ అందించటమే ధ్యేయంగా నార్వే అగ్ధర్ విశ్వ విద్యాలయంతో తమ సంస్థ ఒప్పందం చేసుకుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సంచాలకులు ఆచార్య సోమయాజులు తెలిపారు. దీర్ఘకాలిక వాణిజ్యేతర ప్రాతిపదికన జ్ఞానాన్ని వ్యాప్తి చేస్తూ, పరిశోధన, అభివృద్ధి, విద్య, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం వంటివి ఈ ఒప్పందంలో ముఖ్య ఉద్దేశాలన్నారు. సోమవారం కర్నూలులోని ఐఐఐటి డిఎం ఆవరణలోని సంచాలకుల నూతనచాంబర్‌లో నార్వే అగ్ధర్ విశ్వ విద్యాలయంతో ఈమేరకు అవగాహన ఒప్పందం జరిగింది. ఒప్పంద పత్రాలను మార్చుకున్న అనంతరం ఆచార్య సోమయాజులు మీడియాతో మాట్లాడుతూ వివిధ రంగాలలో పరస్పర అసక్తులను గుర్తించి, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర యొక్క ప్రాముఖ్యతను పెంపొందించటం వంటివి ఈ ఒప్పంద కార్యక్రమంలో కీలకంగా ఉన్నాయన్నారు.

ఇన్‌ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ, మ్యాన్యుఫాక్చరింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాలలో ఇకపై ఈ రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. కర్నూలు ఐఐఐటి డిఎంలో చదివే విద్యార్థులకు ఎక్రైజ్ కార్యక్రమంలో భాగంగా నర్వేలో చదువుకునే అవకాశం

≫2

## తుని రైలు దగ్ధం కేసు

# కొట్టివేసిన రైల్వే కోర్టు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** తుని రైలు దగ్ధం ఘటనలో విజయవాడ రైల్వే కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తెలిపింది. సోమవారం మధ్యాహ్నం రైల్వేకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఈ కేసు విచారణకు సంబంధించి ముగ్గురు రైల్వే ఉన్నతాధికారులు సరిగ్గా వ్యవహరించలేదని అసహనం వ్యక్తం చేసింది. అత్యంత సున్నితమైన ఈ అంశంలో అధికారులు ఐదేళ్లపాటు కాలాన్ని ఎందుకు సాగదీశారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారణ చేపట్టిన బాధ్యులైన ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయిదేళ్లకు పూర్వం తుని సమీపంలో కాపులను బీసీల్లో చేర్చాలనే అంశంపై సభ జరుగుతున్న సమయంలో అనూహ్యంగా కొందరు రైల్వే స్టేషన్‌పై దాడి

≫2

# పిఎస్సీ సభ్యురాలిగా డాక్టర్ బిఎస్ సెలీనా



**విజయవాడ, మే1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా గుంటూరుకు చెందిన డాక్టర్ జీఎస్ సెలీనాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమించారు. ముఖ్యమంత్రి జగన్ సిఫార్సు మేరకు జస్టిస్ అబ్దుల్ నజీర్ సెలీనా నియామక ఉత్తర్వులు జారీ చేసారు. డాక్టర్ సెలీనా గుంటూరు ఎసి కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ టి.చంద్రపాల్ కుమార్తె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా పనిచేస్తూ ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత విద్యామండలి అకడమిక్ విభాగంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. ఇంగ్లీషులో డాక్టరేట్ డిగ్రీ కలిగి ఉన్నారు. ఆంగ్ల సాహిత్యంపైన ఇతర సామాజిక అంశాలపై డాక్టర్ సెలీనాకు మంచి గుర్తింపు ఉంది. విద్యామండలి అకడమిక్ విభాగంలోను ఆమె పనితీరుకు మంచి గుర్తింపు ఉంది. ఆమె సేవలను గుర్తించిన సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్

≫2

# మరో 14 మొబైల్ యాప్‌లపై నిషేధం



**న్యూఢిల్లీ, మే 1:** ఉగ్రవాదుల సమాచార వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్‌లోని ఉగ్రవాదులకు పాక్ నుంచి వారి బాస్‌లు కోడెడ్ సందేశాలు పంపుతున్న 14 మొబైల్ యాప్స్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు కాశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసే తమ కార్యకర్తలు, ఆపరేటివ్‌లకు సూచనలు, సందేశాలుపంపేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తేలింది. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన మొబైల్ అప్లికేషన్లపై కేంద్రం కొన్నేళ్లుగా చర్యలు తీసుకుంటోంది. కేంద్రం తాజాగా బ్లాక్ చేసిన వాటిలో క్రిప్‌వైజర్, ఎనిగ్మా, సేఫ్‌వైజ్, వికర్‌మి, బ్రియార్, బీఛాట్, నాండ్ బాక్స్, కొనియాన్, ఐఎంఒ, ఎలిమెంట్, సెకండ్‌లైన్, జంగీ, త్రిమా ఉన్నాయి. దేశంలోని ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సిఫారసులమేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్స్ భారత చట్టాలను ఉల్లంఘించడంతోపాటు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయి. 'కాశ్మీర్‌లోని క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కదలికలు, వారి సమాచార మాధ్యమాలపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి. కొన్ని యాప్‌లకు దేశీయంగా ఒక్క ప్రతినిధి కూడా లేని విషయం బయటపడింది. ఇలాంటి వాటిలో జరిగే కార్యకలాపాలు గుర్తించడం చాలా కష్టం అని ఓ అధికారి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం దాదాపు 250 చైనా యాప్‌లను నిషేధించింది. దేశ సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడేందుకు వాటిపై నిషేధం విధించినట్లు కేంద్రం అప్పట్లో తెలిపింది. వాటిలో టిక్‌టాక్, షేరిట్, వీఛాట్, హెలోలాంటి పాపులర్ మొబైల్ అప్లికేషన్లున్నాయి.

# చికోటి ప్రవీణ్ థాయ్‌లో అరెస్టు



## పోలీసుల అదుపులో మరో 83 మంది గ్యాంబ్లర్లు

## పట్టుబడిన వారిలో పలువురు ప్రముఖులున్నట్లు సమాచారం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఏడాది క్రితం గోవాతో పాటు పలువిదేశాల్లో క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల ప్రముఖులను తీసుకువెళ్లిన అభియోగాలపై ఐటి, ఇడి విచారణ ఎదుర్కొన్న హైదరాబాద్ వాసి చీకోటి ప్రవీణ్ సహా పలువురు ప్రముఖులు దక్షిణాసియా దేశమైన థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ దొరికి పోయిన ఉదంతం సంచలనం రేపింది. గత ఏప్రిల్ నెల 27వ తేదీన వీరంతా థాయ్‌లాండ్‌లోని బాంగ్ లామంగ్ ఆసియా పటాయా హోటల్‌లో కొన్ని గదులను, ఒక పెద్ద హాల్‌ను అద్దెకు తీసుకుని వరుసగా నాలుగైదు రోజులుగా గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నట్లు అందిన సమాచారంపై అక్కడి పోలీసులు దాడులు చేసి వీరందరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. పోలీసుల దాడుల సమయంలో చీకోటిప్రవీణ్ సహా మిగతా గ్యాంబ్లర్లంతా అక్కడే గ్యాంబ్లింగ్ ఆడుతున్నట్లుగా తేలింది. పోలీసుల దాడులనుంచి తప్పించుకు నేందుకు వీరు ప్రయత్నించగా వీలుకాలేదని సమాచారం. ఈ దాడుల్లో మొత్తం 93 మంది పట్టుబడగా ఇందులో 83 మంది భారతీయులేనని తెలిసిది. మిగతా వారు విదేశీయులు. వీరిలో 30 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారుగా తేలింది.

నిందితుల నుంచి కోటీ 60 లక్షల రూపాయల భారతీయ కరెన్సీతో పాటు 20 కోట్ల గ్యాంబ్లింగ్ చిప్స్, 92 సెల్‌ఫోన్లు, ఎనిమిది సిసిటివిలను పోలీసులు జప్తు చేశారు. ఈ హోటల్‌లో వంద కోట్ల రూపాయల మేరకు గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలోతేలింది. అక్కడ గ్యాంబ్లింగ్‌కు అవసరం అయిన పరికరాలను భారత్ నుంచి తెచ్చినట్లు తేలింది. పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసిన థాయ్‌లాండ్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్ గత ఏడాది క్యాసినో నిర్వహణకు సంబంధించి ఐటి విచారణను ఎదుర్కోవడం తెలిసిందే. గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా పలు దేశాల్లో క్యాసినోలను నిర్వహిం చడంలో చీకోటి పేరుగడించగా

≫2




# అంతరాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్

**కడప క్రైం, మే 1, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ పేరిట ఫేక్ కాల్ సెంటర్‌తో అమాయకులను మోగిస్తున్న అంతర్ రాష్ట్ర సైబర్ నేరగాడిని కడప టుటౌన్, సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. సోమవారం ఎస్పీ విలేకరుల సమావేశంలో ఈ సైబర్ క్రైం నేరగాడి వివరాలను వెల్లడించారు. కడప నగరానికి చెందిన ఓ బాధితుడి నుంచి రూ.24 లక్షలు విడతలవారీగా వసూలు చేయడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఢిల్లీకి

≫2

# బిసిలను అణగదొక్కుతున్న జగన్

## - యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి తాటాకు చప్పుళ్లకు తెలుగుదేశం పార్టీ భయపడదని, అక్రమ కేసులు, అరెస్టులకు భయపడి ప్రజాసమస్యలపై వెనక్కు తగ్గదని టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని కుటుంబసభ్యులు అరెస్టులు అక్రమమని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఆదిరెడ్డి అప్పారావు, వాసు చిట్ ఫండ్ కంపెనీ నిర్వహించడం జగన్‌దృష్టిలో నేరమా? వాళ్లేమీ జగన్మోహన్‌రెడ్డిలా సూట్‌కేసు కంపెనీలు పెట్టి వేలకోట్లు దోచుకోలేదే? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏం తప్పుచేశారని వారిని అరెస్టుచేశారు? సిఐడిని అడ్డ పెట్టుకొని ఎంతమందిని అరెస్టు చేస్తారు? వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని నిలదీశాలు మొన్నటిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిరెడ్డి భవాని టిడిపికి ఓటు వేయకుండా అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించారని అది విఫలం కావడంలో కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు. దీనికి తోడు రాజమండ్రిలో జరగనున్న మహానాడు నిర్వహణలో ఆదిరెడ్డి కుటుంబం చురుగ్గా పాల్గొనకూడదని

≫2



సోమవారం న్యూఢిల్లీలో రెజ్లర్ల నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నేత నవజోత్ సింగ్ సిద్ధూ తదితరులు

# ఐఐఐటి ఎంఓయు

≫ లభిస్తుందన్నారు. ఎంటెక్ రెండు సంవత్సరాలలో ఏదేని ఒక ఏడాది నార్వేలో మరో ఏడాది కర్నూలు ఐఐఐటి డిఎంలో విద్యాభ్యాసం చేస్తారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్ ఆటోమేషన్ విభాగాలలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను ఎంటెక్ కోర్సును ప్రారంభిస్తున్నామని తెలిపారు. అగ్డర్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ జోరున్ మెనా స్కోప్టెలాండ్ గిస్లెఫాస్ మాట్లాడుతూ ఒప్పందం ఫలితంగా కేవలం విద్యార్థులే కాక శాస్త్రవేత్తలు,అధ్యాపకులు పరస్పర మార్పిడి సాధ్యమవుతుందన్నారు. ఐఐఐటి డిఎం రిజిస్ట్రార్ క్యాతారి గురుమూర్తి మాట్లాడుతూ ఈ అవగాహన వలన విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నార్వే విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ గుర్తింపుకలిగిన ట్రాన్స్ క్రిప్ట్ పొంద గలుగు తారన్నారు.

ఇక్కడ చదివే విద్యార్థులకు పూర్తిగా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుం దని, కేవలం వసతి, ఆహారం కోసం మాత్రమే వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. నార్వే విశ్వ విద్యాలయంతో ప్రస్తుతం ఐదేళ్ల ఒప్పందం చేసుకు న్నామని గురుమూర్తి తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రొఫెసర్ క్రిష్ణమోహన్,నార్వే అగ్డర్ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య లింగారెడ్డి,రిజిస్టర్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు
# పరిహారంపై వారం రోజుల్లో పరిష్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం లభించని వైనంపై వారం,పది రోజుల్లో విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చెగ్యాం గ్రామానికి చెందిన నిర్వాసితులు సోమవారం సచివాలయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్‌తో చర్చించి వారి విషయంపై పూర్తి వివరాలను మంత్రి తెలుసుకున్నారు. భూసేకరణ చట్టం ప్రకారం భూమి హక్కు పట్టాలు ఇచ్చినప్పటికీ... ఇళ్ల నిర్మాణానికి నిధులు రాలేదని నిర్వాసితులు తెలిపారు. సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప తమకు న్యాయం జరగలేదని వాపోయారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, చెగ్యాం బాధితుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పూర్తి అదుపులో కొవిడ్

≫ చారు. వీరిలో 1,58,227 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు ఇచ్చారు.310మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఫేజ్ మూడులో భాగంగా అవ్వతాతలకు కంట వెలుగు కార్యక్రమాన్ని 60 ఏళ్ళు దాటిన 24,65,300మందికి అమలు చేసారు.వారిలో 8లక్షల మందికి కళ్ళద్దాలు అందించారు.మరో 4,70,034 మందికి కంటిశుక్లాలు తొలిగించారు. ఇప్పుడు మిగిలిన వారికి కంటి వెలుగును అమలు చేస్తున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విషయంలో అసలు నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. దీనిపై ఒక కార్యచరణ అమలు చేయాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈక్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియామకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచారమన్నారు.దీర్ఘకాలిక సెలవుల సమయంలో సేవలకు అంతరాయం లేకుండా ఉండేందుకు అదనపు నియామకాలు కుడా చేసామని సీఎం తెలిపారు.

విలేజి క్లినిక్‌ల్లో ఉండే మందులు పెంచామన్నారు.విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రతిక్లినిక్ ఒక ఏఎన్ఎం.వారితో పాటు సీహెచ్‌వో,మూడు నుంచి నలుగురు ఆశావర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. విలేజీ క్లినిక్‌ల్లో ఇప్పటి వరకు 67 రకాల మందులను ఇస్తున్నామని,వాటి సంఖ్యను 104కు పెంచామని తెలిపారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు.ఇందుకు రూ.700కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు.ఫలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్ట్ సెంటర్,200 పడకల ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కుడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్లు స్థాయి వరకు కుడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు. ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు.ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. రాష్ట్రంలో వైద్యవిద్యను పటిష్టం చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఈ విద్యాస ంవత్సరం(2023-4)నుంచి పలు వైద్యకళాశాలలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యవిద్యలో కొత్తగా 2100మందికి ఎంబీబీఎస్‌లో సీట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇప్పుడు వున్న కళాశాల ద్వారా 2185 మంది విద్యార్థులకు మెడికల్ సీట్లు లభిస్తున్నాయన్నారు.కొత్త వైద్య కళాశాల వలన రెట్టింపుకుపైగా సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.

కొత్త విద్యాసంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఐదుకాలేజీల ద్వారా 750సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.మరి కొన్ని వైద్యకళాశాలలు ఈ విద్యాసంవత్సరమే అందుబాటులోకి వస్తాయన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.విద్యార్థుల్లో రక్తహీనత సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మెడికల్ పీజీ సీట్లు కుడా గణనీయంగా పెరుగుతాయన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్,ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎస్ హరీందిర ప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ ఎండీ డీ,మురళీధర్‌రెడ్డి, ఏపీవీవీపీ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డైరెక్టర్ మెడికల్ ఏడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ వి.రామిరెడ్డి, డైరెక్టర్(టెక్నికల్),నాడు,నేడు అధికారి ఆర్ మనోహర్‌రెడ్డి.ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖరరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



కార్మిక దినోత్సవమైనా.. సోమవారం నోయిడాలోని ఇటుక బట్టీలలో పని చేస్తున్న కూలీలు

# రైల్వే కోర్టు

≫చేసి, ఆగివున్న రైలును దగ్ధం చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది.ఈ కేసులో 41 మందిని రైల్వే పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఏ1 నిందితునిగా ముద్రగడ పద్మనాభం, ఏ2గా ఆకుల రామకృష్ణ, ఏ3 ఎపి మంత్రి దాడిశెట్టి రాజా కుడా నిందితులుగా ఉన్నారు.తుని అల్లర్లపై కేసులను ఎపి ప్రభుత్వం కొట్టేసిన రైలు దగ్ధం కేసును రైల్వే పోలీసులు కొనసాగించారు.ఈ కేసు సుదీర్ఘ విచారణలో అవసరమైన సాక్ష్యాలను,నిందితులపై అభియోగించిన నేరాన్ని బలపర్చే రుజువులు పోలీసులు కోర్టుకు సమర్పించలేదు.అంతే కాకుండా ఘటనపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీకుడా సరైన అంశాలను ఆధారాలతో ఇవ్వడంలో విఫలమైందని విజయవాడ రైల్వే కోర్టు అభిప్రాయపడింది.అధికారులు ఈకేసులో అయిదేళ్ల కాలపరిమితి తీసుకున్నా, ఘటనపై సమగ్ర నివేదికను ఇవ్వలేక పోయిందని రైల్వే కోర్టు అభిప్రాయపడింది.రాష్ట్ర వ్యాప్తంగా తుని రైలు,రైల్వే స్టేషన్‌పై దాడి ఘటన పెనుసంచలనం సృష్టించింది.

# డాక్టర్ బిఎస్ సెలీనా

≫ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా నియమించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా సిఎం జగన్ ఆమె నియామకానికి సంబంధించి గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రతిపాదనను పంపించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా సెలీనాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.త నను కమిషన్ సభ్యురాలిగా నియమించినందుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.తన పట్ల మంచి నమ్మకంతో అప్పగించిన బాధ్యతను విధాన నిర్ణయాలకు అనుగుణంగా నిర్వహిస్తానని తెలిపారు.తన నియామకానికి కృషి చేసిన శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్,ప్రభుత్వ విప్ చేర్ల జగ్గిరెడ్డిలకు డాక్టర్ సెలీనా కృతజ్ఞతలు తెలిపారు.

# థాయ్‌లో అరెస్టు

≫ ఇదే క్రమంలో అతన్ని ఐటి, ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు. అప్పట్లో చీకోటితో సన్నిహితంగా వున్న పలువురు రాజకీయ నాయకులను కూడా విచారించడం సంచలనం రేపింది. అయితే క్యాసినోల నిర్వహణలో ఎలాంటి గోల్‌మాల్ లేదని ఆయా దేశాల్లో అంతా చట్టబద్ధంగానే ఇది వుందని చీకోటి తెలపడం గమనార్హం. అప్పటి ఘటనలపై ఐటి విచారణ ఇంకాసాగుతుండగానే తాజాగా థాయ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహస్తూ దొరికిపోయిన వారిలో చీకోటి వుండడం సంచలనం రేపింది.

# 4,5,6 తేదీల్లో చంద్రబాబు
## తిరుపతి పర్యటన ఖరారు

**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మే నెల 4,5,6 తేదీల్లో తిరపతి జిల్లాలో పర్యటన ఖరారైనట్లు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.వర్షాల కారణంగా తిరుపతి జిల్లాలో 2,3,4తేదీల్లో జరగాల్సిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన రెండు రోజులు వాయిదా పడింది. మంగళవారం నుంచి 3 రోజులపాటు జరగాల్సిన చంద్రబాబు నాయుడు పర్యటన వర్షాల కారణంగా మేనెల 4,5,6 తేదీల్లో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మే 4న సూళ్ళూరుపేట,5వ తేది గూడూరు,6వ తేది వెంకటగిరి నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటారని ప్రకటించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 859374
2nd Prize Rs.7000/- 23830
3rd Prize Rs.3500/-
05680 25940 27947 41007 59163
61863 70740 85942 88903 94281
4th Prize Rs.200/-
0043 0324 0965 2230 3664 4007 4051
6121 7236 9590
5th Prize Rs.100/-
0181 0466 0806 1160 3281 3350 6615
8244 8377 8615
6th Prize Rs.50/-
0200 1952 4214 5528 6680 7944 9053
0289 1990 4258 5608 6718 7982 9151
0306 2075 4301 5649 6811 8051 9453
0417 2204 4430 5767 6852 8123 9472
0443 2435 4452 5784 6924 8260 9540
0828 2690 4512 5799 6928 8281 9553
0890 2867 4521 5910 6999 8321 9627
0957 3199 4608 5924 7035 8341 9674
1197 3407 4649 5982 7086 8391 9700
1360 3512 4712 6269 7109 8417 9730
1368 3719 4874 6370 7167 8628
1379 3723 5111 6417 7485 8729
1403 3895 5122 6488 7554 8746
1575 3936 5157 6519 7640 8906
1673 4070 5206 6610 7752 9026

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 164453
2nd Prize Rs.7000/- 80590
3rd Prize Rs.3500/-
09948 16472 28513 34969 67029
77707 81479 92485 94198 97183
4th Prize Rs.200/-
1003 1363 1432 1954 3719 4048 4049
4159 6051 7076
5th Prize Rs.100/-
0588 1620 2450 3524 5042 6412 9214
9327 9921 9970
6th Prize Rs.50/-
0171 2130 3245 5456 6648 8381 9561
0244 2150 3250 5494 6697 8410 9569
0431 2297 3310 5609 7141 8425 9588
0448 2335 3447 5662 7277 8481 9650
0635 2372 3537 5850 7539 8576 9665
0998 2420 4095 6067 7581 8671 9689
1032 2424 4335 6090 7786 9081 9732
1178 2471 4345 6131 7797 9097 9745
1249 2491 4459 6147 7799 9221 9772
1268 2626 4556 6166 7879 9273 9853
1471 2639 4576 6501 7975 9284
1646 2681 4668 6502 8041 9285
1709 2698 5049 6507 8156 9371
1924 2730 5243 6529 8362 9389
1975 2839 5383 6555 8375 9394

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 488684
2nd Prize Rs.7000/- 71422
3rd Prize Rs.3500/-
01306 52139 59893 63801 67148
78199 84499 84801 94500 94967
4th Prize Rs.200/-
2268 3380 3813 4475 5470 6716 7752
8433 9037 9127
5th Prize Rs.100/-
1801 2396 2651 3493 4245 5086 6515
8095 8208 9058
6th Prize Rs.50/-
0178 2237 3859 5121 5931 7509 9448
0327 2281 4092 5170 6094 7534 9453
0519 2306 4157 5186 6207 7611 9464
0554 2541 4170 5255 6221 7748 9471
0610 2552 4181 5329 6460 7831 9553
0944 2620 4456 5339 6654 7902 9563
1027 2812 4550 5447 6685 8210 9598
1275 2855 4759 5464 6780 8332 9808
1503 2861 4769 5487 7058 8462 9947
1562 3173 4779 5697 7111 8803 9949
1563 3184 4938 5794 7123 8914
1838 3373 4977 5811 7379 8933
1862 3403 5097 5815 7391 9144
2006 3687 5115 5916 7400 9170
2121 3771 5118 5919 7500 9412

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 782209
2nd Prize Rs.7000/- 58870
3rd Prize Rs.3500/-
00853 02102 14657 36531 37838
43564 54886 57925 83992 94911
4th Prize Rs.200/-
0665 2153 3466 3504 5150 5442 5490
7536 9137 9258
5th Prize Rs.100/-
0483 1389 5211 6040 6148 7416 7769
7994 8659 9670
6th Prize Rs.50/-
0017 1282 2754 4965 5662 7248 8598
0069 1300 2840 4987 5728 7331 8836
0096 1330 2995 5003 5911 7351 8850
0105 1794 3201 5025 5972 7414 8852
0149 1857 3280 5056 5988 7556 8945
0184 1862 3517 5095 6024 7568 9132
0285 1872 3568 5105 6198 7707 9213
0533 1885 3660 5138 6208 7789 9330
0698 1944 3782 5158 6264 7985 9709
0962 2091 3926 5432 6462 7990 9778
1018 2179 4554 5454 6482 8083
1021 2201 4611 5476 6616 8258
1150 2353 4647 5586 6745 8423
1189 2652 4736 5621 6997 8481
1224 2706 4883 5651 7126 8546

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 464668
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
03352 09675 09792 13400 14398
15100 44843 47463 79724 91205
4th Prize Rs.200/-
0613 0828 1214 1787 2526 3536 4262
4726 6409 9643
5th Prize Rs.100/-
0279 1255 2023 2138 5300 6043 6059
6484 8386 9436
6th Prize Rs.50/-
0015 1325 3224 4312 5991 7985 9012
0028 1534 3294 4595 6145 7991 9340
0072 1564 3375 4617 6232 8027 9519
0189 1577 3444 4727 6359 8187 9685
0198 1734 3447 4822 6383 8188 9721
0204 2039 3637 4877 6518 8207 9801
0272 2140 3690 5330 6634 8446 9871
0312 2228 3778 5446 6996 8470 9921
0327 2485 3806 5489 7005 8488 9976
0405 2548 3874 5692 7109 8619 9979
0498 2714 4055 5770 7143 8690
0837 2908 4119 5884 7150 8736
0864 2913 4185 5904 7263 8746
1067 3005 4211 5932 7290 8878
1078 3205 4239 5963 7587 8938

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 132672
2nd Prize Rs.7000/- 50101
3rd Prize Rs.3500/-
05646 33216 49391 53271 55904
57256 62797 79520 90789 97137
4th Prize Rs.200/-
0096 0641 1975 3784 3980 4240 6644
7725 8973 9399
5th Prize Rs.100/-
2772 4595 4775 4798 6969 7232 7278
7656 8420 8507
6th Prize Rs.50/-
0030 1643 3643 4560 5725 7765 9014
0237 1775 3655 4568 5727 8182 9052
0267 1789 3677 4569 5846 8189 9214
0306 2062 3701 4588 6135 8248 9271
0310 2422 3753 4694 6195 8375 9404
0392 2500 3754 4822 6275 8502 9743
0428 2692 3836 4835 6377 8530 9831
0439 2724 3862 5288 6450 8638 9898
0650 3026 3879 5290 6483 8650 9935
0928 3041 4066 5325 6486 8694 9987
1133 3136 4180 5391 6555 8849
1134 3170 4365 5545 6680 8857
1158 3360 4446 5587 7274 8867
1564 3597 4520 5682 7581 8929
1576 3603 4557 5692 7736 8950

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 349978
2nd Prize Rs.7000/- 73832
3rd Prize Rs.3500/-
10905 15254 37183 48422 50647
61018 61074 62035 65633 89084
4th Prize Rs.200/-
1671 3475 3702 4404 4593 5089 7732
8808 9333 9771
5th Prize Rs.100/-
1278 2041 2117 2623 2910 6301 6888
8052 9010 9487
6th Prize Rs.50/-
0001 1139 2619 4109 5237 7160 8918
0010 1279 2889 4251 5348 7238 9057
0110 1312 3076 4271 5582 7281 9082
0164 1349 3081 4573 5894 8006 9157
0187 1492 3140 4729 5937 8009 9259
0191 1539 3158 4774 6001 8019 9348
0231 1581 3200 4792 6191 8097 9555
0340 1601 3235 4824 6214 8160 9617
0463 1774 3259 4883 6387 8246 9791
0549 1856 3360 4944 6433 8327 9807
0590 2056 3466 4957 6728 8366
0742 2084 3565 5045 6835 8445
0776 2112 3596 5078 6894 8457
0852 2211 3621 5086 6951 8536
0980 2605 3845 5136 7145 8666

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 447768
2nd Prize Rs.7000/- 35151
3rd Prize Rs.3500/-
04736 14918 15395 20211 29770
30870 40576 67783 70737 80834
4th Prize Rs.200/-
0505 1105 1508 2542 2970 4265 5983
8133 9144 9541
5th Prize Rs.100/-
1099 2764 4758 5400 5598 6059 6960
8347 9168 9960
6th Prize Rs.50/-
0172 1413 3010 4649 5883 7497 9208
0204 1774 3056 4717 5925 7759 9363
0212 1873 3122 4819 5990 7787 9376
0235 1878 3167 4876 6105 7893 9381
0290 1890 3186 5022 6121 8049 9444
0377 2083 3220 5033 6441 8082 9821
0493 2111 3302 5154 6658 8120 9855
0548 2165 3667 5221 6824 8201 9891
0806 2269 3770 5225 6895 8266 9944
0906 2278 4003 5232 6949 8424 9974
0927 2482 4033 5245 6976 8477
1102 2552 4468 5338 7135 8600
1154 2627 4515 5473 7209 8625
1181 2822 4554 5768 7409 8792
1316 2867 4623 5776 7453 9186

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 173348
2nd Prize Rs.7000/- 57463
3rd Prize Rs.3500/-
12799 23027 25110 31097 32113
38813 41141 62007 86743 97291
4th Prize Rs.200/-
1942 5185 6200 7520 8096 8564 8652
8688 9122 9936
5th Prize Rs.100/-
1199 1985 2824 3749 4104 4817 5842
8304 9158 9967
6th Prize Rs.50/-
0283 2873 4202 5481 6504 7809 9009
0462 2875 4250 5600 6548 7821 9013
0685 2931 4306 5605 6715 7861 9126
0735 3069 4365 5911 6821 7874 9403
0752 3172 4388 5916 6946 7909 9463
1319 3307 4515 6084 7012 8012 9582
1517 3330 4772 6085 7024 8022 9787
1709 3332 4847 6130 7036 8129 9828
1855 3559 5028 6135 7073 8208 9957
1866 3632 5121 6165 7124 8238 9963
2161 3798 5169 6183 7145 8248
2214 3831 5296 6255 7599 8249
2359 3927 5343 6339 7732 8349
2637 4057 5416 6375 7740 8411
2857 4119 5437 6492 7807 8838

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 647205
2nd Prize Rs.7000/- 42308
3rd Prize Rs.3500/-
14938 27483 34339 40905 46019
52406 59358 61064 75262 87097
4th Prize Rs.200/-
2073 2525 4570 5652 6092 6830 7160
7758 8010 9701
5th Prize Rs.100/-
2428 3169 4242 4450 5556 5709 7581
8117 8638 9457
6th Prize Rs.50/-
0096 1969 3579 4773 6546 7868 9178
0186 1971 3594 4806 6944 7934 9196
0434 2024 3632 4932 6949 8116 9238
0542 2388 3670 5009 7111 8190 9397
0632 2511 3900 5079 7134 8297 9436
0844 2554 3998 5135 7203 8308 9444
0961 2724 4029 5197 7223 8360 9503
0985 2739 4031 5229 7421 8375 9687
1041 2894 4034 5369 7479 8415 9905
1174 2925 4326 5421 7508 8458 9954
1254 3042 4440 5448 7520 8792
1281 3136 4474 5533 7539 8797
1326 3267 4524 5947 7543 8875
1406 3334 4568 6155 7661 9006
1802 3407 4732 6412 7717 9041

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 139229
2nd Prize Rs.7000/- 41602
3rd Prize Rs.3500/-
17700 28108 28824 39442 41224
52136 63743 74524 85413 96534
4th Prize Rs.200/-
0757 0982 1090 4295 7652 8426 8749
9036 9269 9827
5th Prize Rs.100/-
0055 2295 3312 3380 3660 4666 4770
6147 7167 8894
6th Prize Rs.50/-
0060 1529 2474 4186 5834 7354 8856
0073 1566 2524 4250 6022 7413 8955
0094 1633 2534 4404 6046 7430 9039
0126 1635 2591 4484 6307 7441 9184
0245 1789 2625 4493 6336 7824 9320
0295 1835 2779 4630 6550 7846 9465
0316 1880 2850 4681 6572 7850 9514
0504 1935 3186 4739 6784 7929 9579
0613 1954 3431 4782 6804 7956 9851
0619 2049 3625 4912 6848 8212 9984
0777 2052 3642 5050 7267 8406
0883 2132 3800 5209 7284 8647
1024 2304 3864 5333 7304 8722
1338 2332 4004 5424 7314 8723
1340 2407 4171 5500 7331 8838

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 638816
2nd Prize Rs.7000/- 73157
3rd Prize Rs.3500/-
16632 27121 38236 38987 49331
51950 62408 73540 84545 95680
4th Prize Rs.200/-
2058 3630 3965 4238 6474 6596 7514
7730 8621 9003
5th Prize Rs.100/-
0535 0599 2125 3024 3763 5376 6825
6949 7358 7515
6th Prize Rs.50/-
0000 1520 3122 4519 5974 7403 8748
0054 1593 3443 4565 5987 7457 8776
0245 1615 3500 4781 6254 7598 8783
0541 1812 3583 4824 6430 7613 8989
0612 1902 3728 4934 6653 7656 9260
0711 2287 3921 5381 6665 7895 9332
0790 2490 4007 5536 6673 7969 9336
0808 2558 4022 5564 6747 7970 9682
0854 2560 4098 5622 6789 8079 9697
0950 2599 4126 5703 6858 8143 9963
1021 2634 4323 5741 6932 8154
1035 2654 4353 5776 6995 8298
1112 2865 4365 5867 7000 8470
1240 3049 4386 5889 7009 8649
1476 3070 4396 5897 7020 8705

# అణగదొక్కుతున్న జగన్

≫ కుట్రచేస్తున్నారని ఆరోపించారు.తండ్రి వైఎస్సార్ లాగానే జగన్ రెడ్డి కూడా బిసిలను అణగదొక్కుతున్నాడు.బిసిలపై దౌర్జన్యకాండకు పాల్పడుతున్నారని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ బిసిలను నేతలుగా తయారుచేస్తే జగన్‌రెడ్డి వారికి రాజకీయ అవకాశాలు దూరం చేస్తున్నాడని ఆరోపించారు.బీసీలంటే జగన్‌రెడ్డికి ఎందుకంత చిన్నచూపు? బిసిలు నేతలుగా ఎదగకూడదా? బిసిలు వ్యాపారం చేసుకోకూడదా? అని ప్రశ్నించారు.వైస్ జగన్ బీసీల రిజర్వేషన్లలో కోత పెట్టారు. బిసిల ఇళ్ళు ధ్వంశం చేశారు.వారి భూములు బలవంతంగా లాక్కున్నారు.అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారని విమర్శించారు.ఆదిరెడ్డి భవాని కుటుంబ సభ్యుల అరెస్టుకు జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.

# వెంటనే విడాకులు

≫చేసింది. యేళ్లపాటు విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం గతేడాది సెప్టెంబర్‌లో తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం దానిని వెల్లడించింది.

1955 హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13బి ప్రకారం పర స్పర అంగీకారంతో విడిపోవాలనుకున్నాసరే వెంటనే విడాకులు మంజూరు చేయకుండా కనీసం 6 నెలలు వేచి చూడాలన్న నిబంధన విధించారు. ఆ ఆరునెలల సమయంలో విడిపోవాలనుకున్న దంపతులు ఓవేళ మనసు మార్చుకొని కలిసి జీవించేందుకు నిర్ణయించుకునేందుకు వీలుకల్పించాలనే ఉద్దేశంతో ఆ నిబంధన విధించారు.

# ఎపిలో అంతా కుల రాజకీయాలే

≫ స్ఫూర్తితోనే చరిత్రలో కలకాలం నిలిచిపోయేలా తెలంగాణలో కాళేశ్వరం, యాదాద్రి, డా.బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయం లాంటి చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రమేర్పడక ముందు ఇక్కడ నుండి కార్మికులు బతుకుతెరువు కోసం వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలకు వలస పోయేవారని, కానీ నేడు రాష్ట్రం అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించి దేశంలోనే నంబరు వన్‌గా తీర్చిదిద్దడంతో దేశవిదేశాల నుండి ఎన్నో పెట్టుబడులు, పరిశ్రమలు, మల్టీనేషనల్ కంపెనీలు రాష్ట్రానికి తరలిరావడంతో కార్మికులు, ప్రతిభావంతులు మన రాష్ట్రంవైపే చూస్తూ వలస వస్తున్నారన్నారు. కార్మిక పక్షపాతి అయిన కెసిఆర్ కార్మికుల కోసం ఎన్నో కారక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివిధాల కాపాడుతున్నారని ఆయా వివరాలను సవివరంగా తెలుపుతూ కెసిఆరే తమ నాయకుడుగా పలు రాష్ట్రాల ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని పబ్లిక్ సెక్టార్లను అమ్మివేస్తూ, పెట్రోలు, డీజిల్‌తోపాటు గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి ఆదానీవంటి కార్పొరేట్ వ్యక్తులు శక్తులకు దేశసంపదను దోచిపెటుడుతున్నారని దుయ్యబడుతూ కార్మికుల ఉసూరు ఆయనకు తగులకమానదని ఎద్దేవా చేశారు. గత మూడు సంవత్సరాలు కొవిడ్-19 మహమ్మారి కారణంగా ఎంతోమంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని అన్నివిధాల తప్పక ఆదుకొంటుందని భరోసానిస్తూ కార్మికశాఖలో 18వేల కోట్లున్నాయని, కార్మికుల కోసం కార్మిక భవనాలతోపాటు వారి పిల్లలకు పాఠశాలలు, ఆస్పత్రులు ప్రత్యేకంగా నిర్మించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు మంచిరోజులు వస్తున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన తెలంగాణ సచివాలయంలో అడుగిడుతూనే సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న క్రమబద్ధీకరణ ఫైల్‌పై తొలి సంతకం చేసి 40 విభాగాలలో 5544మంది కాంట్రాక్టు ఉద్యోగల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన వివరించారు.

# సైబర్ నేరగాడు అరెస్ట్

≫చెందిన ఫ్లెక్సీ సిటీ గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుతో నకిలీ కాల్ సెంటర్ నడుపుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ మెహ్కాన్ చౌహాన్(37) అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి ల్యాప్‌టాప్, ఆల్‌ఇన్‌వన్ కంప్యూటర్ సిస్టం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాల్ సెంటర్ ద్వారా పెద్దఎత్తున మోసాలకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. 60 మొబైల్ నెంబర్లతో మోసాలకు పాల్పడ్డ నిందితుడు 9 మొబైల్ ఫోన్ నంబర్లపై బాధితులు ఇప్పటికే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ అరెస్టులో కీలక పాత్ర పోషించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ దూడి, కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్, కడప టుటౌన్ సీఐ సయ్యద హసం, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, టుటౌన్ ఎస్సై జయరాములు, సైబర్ క్రైం సబ్ ఇన్‌స్పెక్టర్ మధుమల్లేశ్వరరెడ్డి, సిబ్బందిని అభినందించినట్లు ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

**2-5-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
ద్వాదశి రా.09-44; ఉత్తర సా.06-25
వర్జ్యం తె.03-20 ల 04-02
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాలకు అనుకూల సమయం.

**వృషభం:** విద్యార్థులకు పరీక్షా సమయం. రుణాలు లభిస్తాయి.

**మిథునం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు. విదేశీ వస్తువులు కొనుగోలు.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**తుల:** ఆకస్మిక ధన ప్రాప్తి. మిత్రులతో స్వల్ప విభేదాలకు ఆస్కారం. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలు న్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**మీనం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

## విద్యుత్ సరఫరాకు అంతరాయం, రాకపోకలకు ఆటంకం


**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో రెండు రోజులుగా అకాల వర్షాలు జన జీవనాన్ని స్థంభింపజేస్తున్నాయి. ఉదయం నుంచిమధ్యాహ్నం వరకు ఎండలు ముచ్చెమటలు పట్టిస్తుండగా భయభ్రాంతుల్ని చేస్తుండగా మధ్యాహ్నం నుంచి వర్షం అతాల కుతలం చేస్తుంది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు మెరుపులతో పిడుగు పాటుతో జనం భయభ్రాంతులౌతున్నారు. ఇక శ్రీకాళహస్తి- చెన్నై మార్గంలో రాష్ట్ర రహదారిపై చెట్లునేలకొరగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక చినుకు పడితే చాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుంది. ఓ వైపు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన జనానికి బస చేయటానికి గదులు ప్రశ్నార్థకం కాగా ఎక్కడ తలదాచు కోవాలన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఆకాల వర్షం: రైతులకుకష్టం: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సంఫరాకు అంతరాయం కల్గింది. అసలే ఉబ్బ దీస్తుంటే విద్యుత్ సరఫరాను



నిలిపివేయటంతో జనం తల్లడిల్లారు. నెల రోజులుగా శ్రీకాళహస్తిలోనూ పరిసరాల్లో ఎండలు దడపుట్టిస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండలతో విపరీతమైన పెగ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణంలో మాత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. అయితే ఉరుములు మెరుపులతో జనం భయభ్రాంతు లయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాల యానికి వచ్చిన జనం వర్షంతో నిలవనీడ లేక తల్లడిల్లారు. ఆదివారం కూడా మధ్యాహ్నం నుంచి పిడుగులతోకూడిన వర్షంతో గందరగోళంగా మారింది. ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు వచ్చిన జనం వర్షంలో తడుస్తూనే పూజల క్యూలైన్లలో కనబడ్డారు. పసిపిల్లలు, వృద్దుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తి పరి సర ప్రాంతాలు వ్యవసాయక ప్రధాన గ్రామాలు. చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు పండించిన పంటలు ఒబ్బిడి జరిగాయి. అయితే నిల్వ చేసుకునేసదుపాయం లేకపోవటంతో కొన్ని గ్రామాల్లో రోడ్ల మీద, మరి కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లోనే ధాన్యం నిల్వ చేసారు. వర్షంతో పట్టలు అందుబాటులో లేక సతమత మయ్యారు. ఇక చుట్టు పక్కల గల మామిడి తోటల్లో పం డిన మామిడి పంట నేల రాలింది. దాంతో మామిడి వ్యాపారులు నష్ట పోయారు. పట్టణంలో వర్షంతో రోడ్ల న్ని జలమయమయ్యాయి. వర్షంతో ఇళ్ళ బయట చల్లబడింది కానీ ఇళ్ళలో సెగ లేపేసింది. దాంతో ఉక్కపోతతో సతమతమయ్యారు.

# ఏడుకొండలవాడే సంపన్నదేవుడు!



**- వరుసగా నాలుగవ నెలలోనూ**

**రూ.110కోట్లు దాటిన హుండీ ఆదాయం**

**పి.పద్మనాభమ్, తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందువుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుడే అత్యంత సంపన్న వంత మైన దేవుడుగా కీర్తింపబ డుతున్నాడు. అందుకు తగ్గట్లు నెలనెలా దేశ విదేశాల్లోని భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కాను కల రూపంలో హుండీకి సమర్పి స్తున్న ఆదాయం కూడా అంతకంతకూ రెట్టింపవుతోంది. తాజాగా ఏప్రిల్‌నెలకు సంబంధించి కానుకల రూపంలో వెంకన్న హుండీకి 115.18కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2023 నూతన సంవత్సరంలో వరుసగా జనవరి నెలనుంచి దేవదేవుని హుండీ ఆదాయం గమనిస్తే జనవరిలో 123.07కోట్లు రూపాయలు రాబడి చేకూరింది. ఫిబ్రవరిలో 114.29కోట్లురూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారి హుండీ కానుకల ద్వారా లభించే ఆదాయాన్ని బట్టి తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ కూడా ప్రవేశపెడతారు. ఇలా 2023-24 సంవత్సరానికి గాను 4,411కోట్ల రూపాయల అంచనాతో పద్దును ఆమోదించిన విషయం విదితమే. ఇందులో హుండీ ద్వారానే 1,600కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరుతుందని లెక్కలేశారు. ఇవన్నీ గమనిస్తూ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022 సంవత్సరంలో మార్చినెలలో కరోనా వైరస్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 130-140కోట్లరూపాయలవరకు చేకూరిన విషయం విదితమే. 2023వ సంవత్సరంలో వరుసగా గత నాలుగునెలలుగా నెలవారీ హుండీ ఆదాయం కూడా 110-120కోట్ల రూపాయల మధ్యనే ఉంది. దేశవిదేశాల్లోని భక్తులు ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనమ్ చేసుకుని తమ మొక్కులుతీర్చుకునేందుకు తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. ఏప్రిల్‌నెలలో 10వతేదీ హుండీ ద్వారా 5.16కోట్లు రూపా యలు, 17వతేదీ 5.14 కోట్లు రూపాయలు, 11న 4.48కోట్లు, 9న 4.86కోట్లు, 4వతేదీ 4.56కోట్లు, 2వతేదీ 4.40కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 4కోట్ల రూపాయలలోపు ఆదాయం చేకూరడంతో 115.18కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఇక రానున్న మూడునెలలు వేసవి సెలవులు, భక్తుల రద్దీ విపరీతంగా పెరగనుండటంతో వడ్డీకాసుల వెంకన్నకు రానున్న నెలలు కూడా కీలకమే. ఇదిలా వుండగా ఏప్రిల్ నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య సరాసరి 20.65లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ 2వతేదీ 82,398 మంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 9న 86,129మందికి, 8న 85,8450 మందికి, 30వతేదీ 82,582మంది భక్తులకు, ఆ తరువాత 81,305మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తుల సంఖ్య పెరగడంతో బాటు హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడంలేదు.

# సునామీలా శివభక్తులు, వందల సంఖ్యలో అభిషేకాలు

## చైర్మన్ ఇఒ స్వీయ పర్యవేక్షణ - దళారులను కట్టడి చేసిన పాలకులు

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 310 మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబులు సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ఇక ఇఒ సుమారు 8గంటల పాటు కంచుగడప వద్ద నిల్చోని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చోనే దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఒ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.



కంచుగడప వద్ద ఇఓ, క్యూలైన్లను పరిశీలిస్తున్న చైర్మెన్

# పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులతో దాడి

## - గడపగడపకు కార్యక్రమంలో ఉద్రిక్తత - అసమ్మతి నేతలు అరెస్టు

**సోమందేపల్లి, మే 01 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టన గడపగడప కార్యక్రమం సోమందేపల్లిమండలంలో అబాసుపాలైంది. ప్రభుత్వ పనితీరు, కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధిని ప్రజలకు చేరువ చేయడంలో నాయకుల అవగాహన రాహిత్యంతో అబాసుపాలైంది. సాక్షాత్తు మాజీరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రస్తుత పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై అసమ్మతి నేతల తీరు వైసీపీ పార్టీకి తీరని రీతిలో నష్టం దాపురించేలా సోమందేపల్లి మండలంలో జరిగిన సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ.. వివరాలలోకి వెళితే.. గడపగడప కార్యక్రమం సోమవారం మండలంలోని చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లి, ఈదులబళ్లాపురం పంచాయితీ రేణుకానగర్‌లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉదయం 8 : 30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై పెనుకొండ, హిందూపురం రహదారిలో రేణుకాగనర్ సమీపంలో వెళ్తుండగా వైసీపీ అసమ్మతి వర్గ నాయకుడు ఈదులబళ్లాపురం సర్పంచు కుమారుడు నాగభూషణరెడ్డి, వందలాది మంది తన అనుచరులతో కలిసి శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకోవడం, కారుపై దాడి చేయడం, చెప్పుల వర్షం కురిపించడం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ చేతకాని ఎమ్మెల్యే, దద్దమ్మ వంటి పరుశ పదజాలంతోనే కాక బాషకు అందని రీతిలో తిట్ల పురానం కురిపిస్తూ కాన్వాయ్‌ను అటకాయించారు. మా గ్రామంలో అడుగు పెట్టడానికి వీళ్లేదని, వెనక్కి తిరిగి వెళ్లాలని పెద్ద ఎత్తున మహిళలతో కలిసి గిడవలకు దిగారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ల గడుస్తున్న సందర్భంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మా గ్రామానికి రావడం ఎంత వరకు సబబు అంటూ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం తారు రోడ్డు లేదని, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యతో కేవలం 20 ఇళ్లు ఉన్న చిన్న గ్రామం కుదేలైపోతోందని నిలదీశారు. ఏమి చేయని ఎమ్మెల్యే మాకెందుకు అంటూ పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ కాన్వాయ్‌కి అడ్డంగా పడుకునాన్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు ఏమి చేయలేని స్థితిలో ప్రేక్షక పాత్ర వహిస్తూ చేతులెత్తేశారు. ఈ సందర్భంలో అసమ్మతి నేతలప్రతిఘటనను అతికష్టం మీద అధిగమిస్తూ చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లిలో జరిగే గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే తరలి వెళ్లారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో పెనుకొండ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో రేణుకానగర్ వాసులకు నచ్చజెబుతూ పరిస్థితి సర్దుమనిగేలా చేయడం ఎమ్మెల్యే కార్యక్రమం యదావిధిగా కొనసాగించడానికి ప్రజలను సమాయత్తం చేయడం జరిగింది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న గడపగడప కార్యక్రమాన్ని అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనంపై చెప్పుల వర్షం కురిపించిన అసమ్మతి నేత నాగభూషణ రెడ్డిని పెనుకొండ సిఐ కరుణాకర్‌రెడ్డి, కియా ఎస్ఐ వెంకటరమణలు ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స తమ అభిమాన నేత శంకరన్నను అవమానించిన నాగభూషణ్‌రెడ్డి తదితరులపై సోమందేపల్లి మండల నాయకులు జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి వెంకట రత్నం, సోమందేపల్లి ఉపసర్పంచు వేణులు ఆగ్రహం వెల్లబుచ్చుతూ వందలాదిమంది అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాగభూషణ్‌రెడ్డిపై తిరుగుబాటు చేశారు. ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తిని కూర్చిలో కూర్చోపెట్టి రాచమర్యాదలు చేస్తారా అంటూ పోలీసులపై మండి పడ్డారు.



శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న మహిళలు, గ్రామస్తులు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ ఎం.దీపిక**

**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :** జిల్లాలని భోగాపురం మండలం సవరవిల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 2,100 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు నిమిత్తం విజయనగరం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం, ఎ.ఎస్.ఆర్, అనకాపల్లి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందిని కూడా వినియోగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, సభాస్థలం, సి.ఎం.ఆర్.ఎక్స్‌పో, శిలా ఫలాకాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్ధేశం చేసామన్నారు. అంతేకాకుండా, వాహనాల రాకపోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ప్రజల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, బందోబస్తు నిమిత్తం ముగ్గురు అదనపు ఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 48 మంది ఇన్స్‌పెక్టర్లు/ఆర్ఐలు, 136 మంది ఎస్ఐలు/ఆర్.ఎస్.ఐలు, 467మంది ఎఎస్ఐ/హెచ్‌సిలు, 692 మంది కానిస్టేబుళ్లు, 182 మంది మహిళా పోలీసులు, 211మంది హోంగార్డులను, 93 మంది ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులను, 134 మంది ఎస్టీఎఫ్ పోలీసులతో సుమారు 2,100 మందిని వినియోస్తున్నామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ పలుసార్లు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లును ఇతర పోలీసు అధికారులతో సమీక్షించారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్పీ సిఐలు జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, భోగాపురం సిఐ విజయనాథ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రమంతటా ఘనంగా మేడే వేడుకలు

## కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం(మేడే) సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కర్షకులు, శ్రామీకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ రాజ్‌భవన్ నుంచి ఒక ప్రకటన ద్వారా విడుదల చేసిన తన సందేశంలో అంతర్జాతీయంగా కార్మికులు జరుపుకునే ఉత్సవం మేడే చారిత్రక స్ఫూర్తి అన్నారు హక్కుల కోసం, సమన్యాయం కోసం జరిగిన ఉద్యమన్నారు. ఈ స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా శ్రమిం చాలన్నారు. ఉత్పాదకరంగంలో ఫలితాలు సాధించాలన్నారు. ట్వీటర్ వేదికగా సీఎం జగన్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. తన సందేశంలో శ్రామిక శక్తిని మించిన ఆస్తిలేదన్నారు. శ్రామికులు భాగస్వామ్యం లేని చోట అభివృద్ధి ఉండదని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందన మన్నారు. కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వమన్నారు. వారి ప్రయోజనం కోసం అనేక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చింది. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అన్నారు. అన్ని రంగాల కారి ్మకులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వరంగ కార్మికులు ప్రభుత్వం అవసరమై డిమాండ్లను పరిష్కరిస్తుందన్నారు.

మేడే సందర్భంగా కార్మి కులకు విపక్షనేత నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మేడే సందర్భంగా సీసీఎం, సీపీఐ. సీపీ ఐఎం ఎల్ తదితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాలు విజయవాడ, విశాఖ, గుంటూరు. ఒంగోలు, రాజమండ్రి. గుంటూరు. కర్నూలు, కడప, తిరుపతి నగరాల్లో ఘనంగా ఉత్సవాలను నిర్వహించాయి. ఆయా నగరాలు, పట్టణా కూడళ్ళలో అరుణ పతాకాలను ఎగురవేసారు.

# ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు సాధించాకే శంకుస్థాపన

## జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం (భోగాపురం), మే1 (ప్రభాత వార్త) :** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ ప్రాంత వాసులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టుకు మే 3న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగసభలో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి భోగాపురం మండలం సవరవిల్లి వద్ద సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఉత్తరాంధ్ర వాసులుగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం పట్ల తాము ఎంతో ఆనందంగా వున్నట్లు పేర్కొన్నారు. రూ.4,500 కోట్లతో భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయడంతో సహా, రూ.194 కోట్లతో తారకరామ తీర్థసాగరం పెండింగ్ పనులకు, మత్స్యకార చిరకాల వాంఛ అయిన ఫిషింగ్ జెట్టీ పూసపాటిరేగ మండలం చింతపల్లిలో నిర్మాణానికి రూ.23.74 కోట్లతో సీఎం శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల తరహాలో కాకుండా భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణకు సంబంధించి కోర్టుల్లో వున్న వివాదాలన్నీ పరిష్కరించి, అవసరమైన అన్ని అనుమతులూ సాధించాకే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ శంకుస్థాపన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జిల్లాలోని భోగాపురం మండలంలో జరిపే పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. సవరవిల్లి వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంతమంది వచ్చినా సరిపడే రీతిలో బహిరంగసభ వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం సభావేదిక జాతీయ రహదారిని ఆనుకొని వున్న కారణంగా ఈ కార్యక్రమం వల్ల జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా నాతవలస నుంచి రాజాపులోవ వరకు 200 మంది పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మూవింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డిఓ ఎం.వి.సూర్యకళ, జి.ఎం.ఆర్.సంస్థ సిఇఒ మన్మోయ్, ప్రాజెక్టు హెడ్ రామరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల మొదట్లోనే ఏడుకొండలు కిటకిట

**సర్వదర్శనానికి 24గంటలు**

**తిరుమల, మే1 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు మొదలైన తొలిరోజే సోమవారం కలియుగవైకుంఠం తిరుమల భక్త జనసంద్రంగా మారింది. వారాంతపు రోజులు శని, ఆదివారాలు సోమవారం మే డే సెలవు రావడంతో వెంకన్న దర్శనానికి దేశంలోని అనేక ప్రాంతాలనుంచి భక్తులు భారీగా చేరుకున్నారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) వైకుంఠమ్ 2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆళ్వారుట్యాంకు వరకు లైన్లు చేరాయి. సోమవారం ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఐదుగంటలు సమయం పడుతుంది. సోమవారం సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణ మయ్యే భక్తులు కూడా బస్సుల కోసం నిరీక్షించారు. వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులుతీశారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జోరు వాన కురిసింది. ఉదయం నుంచి మేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో మద్యాహ్నం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది.

# చికాగో కార్మికోద్యమ స్ఫూర్తితో 'పదండి ముందుకు పోదాం'

## గుంతకల్లు రైల్వేలో ఘనంగా మేడే

**గుంతకల్లు రైల్వే, మే 01 ప్రభాతవార్త** రైల్వే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో మే డే కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే డీజిల్ షెడ్, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పోరాడితే పోయేది ఏమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్ మార్క్స్ నినాదంతో ప్రతి కార్మికుడు తన న్యాయమైన డిమాండ్ సాధనకై యాజమాన్యానికి వ్యతిరేకంగా కదం తొక్కుతూ ముందుకు సాగాలన్నారు. రైల్వేలో ప్రైవేటీకరణను నిరసిస్తూ, నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, రైల్వేలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న గ్రూప్-డి ఖాళీలను రైల్వే యాజమాన్యం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యాక్ట్ అప్రెంటిసులను గ్రూప్-డి సబ్‌ఇన్‌స్టిట్యూట్‌లుగా నియమించుకుని రైల్వే రోలింగ్ స్టాక్‌లో వారి నైపుణ్యం వృథా కాకుండా వినియోగించు కోవలాన్నారు. 1928, 1932, 1968, 1974 రైల్వేలో జరిగిన సమ్మెలో అసువులు బాసిన కార్మికుల స్ఫూర్తితో రైల్వేను రక్షించుకోవాలన్నారు. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో ఏడాదిన్నర పాటు స్తంభింప చేసిన కరువు భత్యాన్ని తక్షణం విడుదల చేయాలని, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్ఫూర్తితో కదం తొక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లోకో మోటివ్ షెడ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఈ మంగాచార్యులు, రైల్వే ఆసుపత్రి డిఎంఐ డాక్టర్ మురళీ మోహన్, లోకో మోటివ్ షెడ్ ఎడిఇఇ జైనూల్ ఆబిదీన్, ఎడిఎంఇలు, నవీన్‌కుమార్, చక్రధర్‌లు రైల్వే కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయడం విశేషం. కార్యక్రమాల్లో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు యస్.మస్తాన్ వలి, కెఎండి గౌస్, జనరల్ ఫోర్ మెన్ యస్.ఎం.బాషాలతోపాటు డీజిల్ షెడ్ మే డే కమిటీకి చెందిన పలువురు సభ్యులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఆయా బ్రాంచిలకు చెందిన యూనియన్ ప్రతినిధులు, నాయకులు, వివిధ కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మే డే సందర్భంగా రక్తదానం చేస్తున్న రైల్వే కార్మికులు



# పరిశుభ్ర తిరుమల స్ఫూర్తిగా నెలలో ఒకరోజు స్వచ్ఛంద శ్రమదానం !

## మీడియాతో కలసి రోడ్లు ఊడ్చిన టిటిడి అధికారులు

తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి: జాతిపిత మహాత్మాగాంధీ "స్వచ్ఛత"కు ఆదర్శంగా నిలిచారని, స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిశుభ్ర తిరుమల స్ఫూర్తిగా తీసుకుని ఇక నుంచి ప్రతి ఉద్యోగి సుందర తిరుమలకు నెలలో ఒకరోజు శ్రమదానం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి అంకితభావంతో సేవచేయడం మనముందున్న బాధ్యత అన్నారు. తిరుమలలో పారిశుధ్యం విధులు చేపట్టిన సులభ్ సంస్థ కార్మికులు సమ్మెకు దిగడంతో స్వచ్ఛంద పారిశుధ్యం పనుల్లో రెండవరోజు సోమవారం ఉదయం మూడుగంటలపాటు తిరుమల మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి కొండపై ఆలయం పరిసరాలతోబాటు అతిథిగృహాలు, కాటేజీ ప్రాంతాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్లు, శంఖుమిట్టకాటేజీ పరిసరాలు, ఎస్ఎంజిహెచ్, టిబిసి, ఎస్ఎంసి జనరేటర్ ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చి పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా తిరుమల విరాజిల్లుతోందని, ఇక్కడ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇంకా రానున్న రోజుల్లో నెలలో ఒకరోజు "సుందర తిరుమల-శుద్ధ తిరుమల"ఆచరించేలా కార్యాచరణ రూపొందించామన్నారు. తిరుమల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో మనకు మనమే ఆదర్శంగా ఉండాలన్నారు. ఇందుకు తిరుమలలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, పోలీసుశాఖ, పర్యాటకశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగాలు, మీడియా ప్రతినిధులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొందామని కోరారు. ఒకపై ప్రతినెలా శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఆపదసమయంలో భక్తుల సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చేయిచేయి కలిపి పరిస్థితిని చక్కదిద్దిన టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారిసేవకులు, మీడియాసిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# గరుడవాహనంపై కల్యాణవేదికకు గోవిందుడు - కన్నులపండువగా పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించిన తొలినాళ్ళలో భూలోకంలోకి వచ్చి నారాయణపురంలోని పద్మావతిదేవిని వివాహంచేసుకున్న ఘట్టాన్ని తలపిస్తూ మూడురోజులు తిరుమలలో నిర్వహించిన పద్మావతి పరిణయోత్సవాలు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం గజరాజరక్షకుడు గోవిందుడు గరుడవాహనాన్ని అధిరోహించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని కల్యాణవేదికకు మంగళవాయిద్యాల నడుమ ఉభయదేవేరులతో కలసి



వేంచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి ఎదుర్కోలు, పూలబంతుల ఆటలు, కల్యాణఘట్టం, ఆస్థానం, ప్రసాద నివేదన చేశారు. అనంతరం స్వామివారు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరుకున్నారు. ప్రతి ఏటా తిరుమలలో పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖమాసంలో నవమి, దశమి, ఏకాదశి ఘడియల్లో ముగిసేలాగా తిరుమల తిరుపతి దేవస్థానం కన్నులపండువగా జరిపిస్తుంది. మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. అంతకుముందు ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్ప వయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

వార్త

పరిపాలనను అతి కొద్ది మంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతులలోను ఉంచరాదు.

- చార్లెస్ ఇ. హ్యూబ్స్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

మా


నవ జాతిని పట్టిపీడిస్తున్న ధూమపానం, మద్యపానాలను పారద్రోలే విషయంలో పాలకులు ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో దేశవ్యాప్తంగా ఎన్ని కోట్ల కుటుంబాలు చితికిపోతున్నాయో, రోగగ్రస్తులై మంచానికే పరిమితమై కృంగి కృశించి ఎందరో మరణిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని మరికొంతకాలం మోసం చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసి వేధించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వారి ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే, సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నది? తెలుగు రాష్ట్రాల వరకు తీసుకున్నా, మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండవచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. చీప్ లిక్కర్ పేరుతో రంగులు కలిపిన సారా అమ్ముకుంటూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుకుంటున్నారు. మద్యం పానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరోవాదనకు తావులేదు. మద్యపానాన్ని ఆదాయ దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో పాలకులు విఫలమవుతున్నారే మోననిపిస్తున్నది. ఊపిరి తిత్తులకేన్సర్, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువై ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూటయాభై కోట్ల మందికిపైగా ధూమ పానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబం ధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికం. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. ఇటీవల కాలంలో పదిహేనేళ్లలోపు వయసున్న పిల్లలు కూడా దీనికి అలవాటుపడడం ఆందోళన కలిగించే అంశం. బీడీ, సిగిరెట్లు తాగేవారి కంటే వారు వదిలే పొగను పీల్చే పక్కనున్నవారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని వైద్యనిపుణులే చెబు తున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విష వాయువులున్నాయని అవి అనేకరోగాలకు కారణాలవుతున్నాయి. అయితే బీడీపరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తుందనేది కాదనలేని నిజం. అడవుల్లో ఉన్నలక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీరపరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతోవారంతా ఏకమై ఎదురుతిరగడం, వాటికి రాజకీయఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. ఇక బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ పొగాకు ఉత్పత్తుల చట్టం2003 ప్రకారం ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏమేమి వస్తాయో వివరించడంలో చట్టంలో లోపాలు చోటుచేసుకున్నాయి. అన్నింటికంటే ప్రభుత్వ నోటీసులో బహిరంగ ప్రదేశాల్లో రోడ్లులేకపోవడం పెద్దలోపం కొట్టొచ్చినట్టు కన్పించింది. దీనికితోడు జరిమానాలు విధించే విధంగా చట్టానికిరూపకల్పన చేశారు. అవి చెల్లించకపోతే ఎవరు ఎలాచర్యలు తీసుకుంటారో స్పష్టతలేదు. ఆ డబ్బు ఎక్కడ జమచేయాలో తెలియని పరిస్థితి. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని అప్పుడే బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలు తేల్చిచెప్పాయి. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గడువును అప్పట్లో పొడిగించుకున్నాయి. చట్టం అయితేచేశారు కానీ అమలుచేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకు పైగా దేశంలో పొగాకువ్యాపారం జరుగుతుందనిఅంచనా. ఇప్పటికీ వేలాది మంది రైతులు పొగాకుపై ఆధారపడి ఉన్నారు. ఒకనాడు పొగాకు సాగును అనేక ప్రోత్సాహాలిచ్చి ప్రభుత్వమే చేయూతనందించింది. పొగాకు రైతుల తోపాటు మరెంతోమంది కూలీలు దానిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది. వారికి ముందుగాప్రత్యామ్నాయం చూపించాలి. అవేవీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధిఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపిపొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని భూటాన్‌దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణసాధ్యంకానీ, అమలు చేయలేని చట్టాలుచేస్తే నవ్వులపాలుకాక తప్పదు.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

# రాష్ట్ర విభజన సమస్యలకు పరిష్కారమెప్పుడు?

**విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీల కంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి.**



కొలనుకొండ శివాజి

రెండువేల పంతొమ్మిది ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదాను పక్కన బడేశాయి. కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో మరలావైసిపి, టిడిపిహోదా ప్రస్తావన ఎత్తుకున్నాయి. దీంతో హోదా వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోణంలో చూడటం లేదు. విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీలకంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి. 2014లో సిఎంగా ఎన్నికైన చంద్రబాబునాయుడైతే ఏకంగా స్వర్గానికి మెట్టుగా వర్ణించారు. వైసిపి కూడా బిజెపికి వంతపాడింది. కొంతకాలం తరువాత హోదా కాదు ప్యాకేజీ అన్నారు. దీంతో వైసిపి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఆందోళనబాట పట్టింది. కేంద్రం హోదా ఇవ్వడం సాధ్యం కాదని ప్రకటించింది. టిడిపి ఆందోళన బాటపట్టింది. ఈ రెండు పార్టీలూ హోదా విషయంలో బిజెపి ఆడమన్నట్లు ఆడాయి. మినహా రాష్ట్రప్రజల అవసరాలు, ఆర్థికస్థితిగతులపై ఒక నిర్ణయాత్మక వ్యవహారం ఏదీ నడపలేదు. రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంలోనూ, ఇబ్బందిపడటంలోనూ బిజెపికి కీలకపాత్ర ఉందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పూర్తిగా రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు బిజెపి ప్రభుత్వానికి ప్రధాని మోడీకి పట్టలేదు. ఏ ఎండకాగొడుగు అన్నట్లు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రాష్ట్రప్రజలను నిలువునా మోసం చేసింది. 2014 మార్చిలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఎపికి ప్రత్యేక హోదా ప్రతిపత్తి ఇవ్వాలని తీర్మానించారు. హోదా అమలు అసాధ్యం కాదని తేల్చేశారు. 2016 సెప్టెంబర్ 8వ తేదీన అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ యుపిఎ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలను ఎన్‌డిఎ నెరవేరుస్తుందని ప్రకటించారు. హోదావల్ల ఎంత ఆర్థిక లబ్ధి కలుగుతుందో అంతకు సమానమైన ప్రత్యేక ఆర్థికసాయం ఇవ్వాలని నిర్ణయించినట్లూ తెలిపారు. 2017 మార్చిలో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకటించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం అడ్డుపుల్ల వేసింది. 2014 మే ఒకటోతేదీన జరిగిన కేబినెట్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ జరిగిన ఖర్చును రాష్ట్ర వాటాగా పరిగణించి అప్పటినుండి కేంద్రం నిధులు వెచ్చిస్తుందని పేర్కొన్నారు. 2020-2011 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రాజెక్టువ్యయం 16010కోట్ల రూపాయలుగా ప్రకటించారు. ప్రాజెక్టు వ్యయం ఆయకట్టు అభివృద్ధి, ముంపు బాధితులకు మెరుగైన పరిహారం, తదితరాలన్నీ 203 భూసేకరణ చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతాయని నిర్ణయించారు. 2014 లెక్కల ప్రకారం సవరించిన అంచనాలూ పిపిఎకు పంపాలని కేబినెట్లో తీర్మానించారు. దీని ఆధారంగా సుమారు రూ.54 వేల కోట్లకు ప్రాజెక్టు వ్యయం పెరిగింది. అందులో రూ.34వేల కోట్లు పునరావాసం,



పునర్నిర్మాణం కోసమేనని అంచనా వేశారు. 2017 మార్చి 15వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్రం నిధులు ఇవ్వదని నిర్ణయించారు. నాలుగేళ్లకూ కలిపి నాబార్డు నుంచి 23,814 కోట్లు తీసుకునేందుకూ అనుమతిచ్చారు. ఇక్కడే కేంద్రం మెలికి పెట్టింది. అప్పటివరకూ జరిగిన ఇరిగేషన్ కాంపోనెంట్‌ను మాత్రమే కేంద్రం భరిస్తుందని తెలిపింది. పునరావాసం, పునర్నిర్మాణం తమ పరిధిలోలేదని, అది రాష్ట్రం పరిధిలోదేనని చెప్పకనే చెప్పేసింది. ఒకవైపు ముంపునకు గురవుతాయని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన కేంద్రం ఆ ఏడుమండలాల్లో ఎంత మంది ఉన్నారు. ఎంత భూమి ఉంది. ఆర్‌అండ్‌ఆర్‌కు ఎంత ఖర్చవుతుంది అనే అంశాలు తెలియకుండా ఉండదు. అయినా పునరావాసం బాధ్యతనుండి తప్పుకుంది. ఈ ప్రాజెక్టులో అతిపెద్ద ఖర్చుఆర్‌అండ్ ఆర్. దీన్ని అప్పటి టిడిపిగానీ, ఇప్పటి వైసిపిగానీ ప్రశ్నించడం లేదు. జూన్ వస్తే వర్షాల సీజన్ మొదలవుతుంది. పునరావాసం పూర్తి చేయకపోతే వందలాదిమంది మరలా వరద ముంపుబారిన పడాల్సివస్తుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి కొత్త రైల్వేజోన్ రావాల్సి ఉంది. పునర్విభజన చట్టం 2014 షెడ్యూలు 13, మౌలిక వసతులు(8)లో రైల్వేజోన్ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఐదేళ్ల అనంతరం 2019 ఫిబ్రవరి 27వ తేదీన విశాఖ కేంద్రం సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. కీలకమైన వాల్తేర్ డివిజన్‌ను విడదీసి రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ పెడుతున్నట్లు ప్రకటించారు. నూతన జోన్లో గుంతకల్లు గుంటూరు, విజయవాడ డివిజన్లు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. వాల్తేరు డివిజన్లో విశాఖపట్నం మాత్రమే ఉంటుంది. అంతకు మించి ఒక్క అడుగూ ముందుకు పడలేదు. విభజన చట్టంలో పేర్కొన్నఅత్యంత కీలకమైన వాటిల్లో గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమిక్ కాంప్లెక్స్ విభజన చట్టంలో షెడ్యూలు 13లో మౌలిక వసతుల్లో (4)స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక క్రాకర్ యూనిట్ పెట్టాలని నిర్ణయించారు. ఎథెన్, నాఫ్తా, ప్రొఫేస్ గ్యాస్ నిల్వలను ఉపయోగించి దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు. గ్యాస్‌ను రసాయనిక ప్రక్రియలో విభజించి పెట్రో కెమికల్ ఉత్పత్తుల్లా వేర్వేరు అవసరాలకు ఉపయోగిస్తారు. ఇటువంటి వాటిని ప్రపంచవ్యాప్తంగా క్రాకర్ యూనిట్‌గా పిలుస్తున్నారు. రాష్ట్రంలో రూ.32 వేలకోట్లతో ఏడాదికి మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీతో క్రాకర్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, కంపెనీలు, ఉపాధి కల్పనా యూనిట్లు అన్నీ కూడా హక్కుగా రావాల్సి ఉంది. కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రం వాటిని రాజకీయ, వ్యాపార కోణంలో చూస్తూ ఇస్తే ఇస్తాం, లేకపోతే లేదు అనిప్రకటిస్తోంది. దీనిపై ఎవరూ ప్రశ్నించడం లేదు. రాష్ట్రానికి రావాల్సిన చట్టపరమైన హక్కులను సాధించుకోవడం పక్కనబెట్టి వైసిపి, టిడిపి బిజెపితో రాజకీయ డ్రామాలాడుతున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16వేల కోట్ల రూపాయల ఆర్థికలోటు ఉందనిలెక్క తేల్చి యేడాదికికొంత చొప్పున తీరుస్తామని కేంద్ర పాలకులు ప్రకటించారు. ఆచరణలో 2014 నుండి ఇప్పటివరకూ సుమారు నాలుగువేల కోట్లు మించి రాలేదు. రుణమాఫీలు, పెన్షన్లు, విద్యుత్ సంస్థల్లో ఆర్థిక వ్యత్యాసాల సర్దుబాట్లు ఇవన్నీకూడా లోటుకాదనీ ప్రకటించారు. రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలకు రూ.ఐదువేల కోట్లు కావాలని కోరితే గుంటూరుకు రూ.500 కోట్లు, విజయవాడకు రూ. 500కోట్లు, అమరావతికి రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ పద్ధతిలో నిధులు ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. వీటి కింద ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, రాయలసీమలో నాలుగు జిల్లాలకు కలిపిజిల్లాకు రూ.50కోట్లు చొప్పునయేడాదికి రూ.350 కోట్లు ఇస్తామని వెల్లడించారు. ఇది చట్టంలో పేర్కొన్నఅంశం ఆచరణలో రూ. 1050కోట్లు ఇచ్చారు. అనంతరం హోదా స్థానంలో ప్యాకేజీ ప్రకటించారు. ఇప్పటికీ రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొంటున్న పోలవరానికి సంబంధించి సుమారు రూ.3000 కోట్లు కేంద్రం నుండిరావాల్సి ఉంది. అవి పునరావాసం కింద పెట్టినవని, అందువల్ల తాము ఇవ్వలేమనీ కేంద్రం చెబుతోంది. కేంద్రం మంజూరు చేసిన 17 ప్రధాన విద్యాసంస్థలకు సుమారు రూ.9000 కోట్లు రావాల్సి ఉండగా రూ.500కోట్లకు మించి ఇచ్చింది లేదు. కీలకమైన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.1500 కోట్లుఅవసరం ఉందని అంచనా వేస్తే మూడోవంతు కూడా ఇవ్వలేదు. ఉపాధి కల్పనా సంస్థఊసేలేదు. కడప ఉక్కుకర్మాగారం తమ పార్టీ నిర్ణయమని చెప్పిన బిజెపి అనంతరం తప్పుకుంది. దుగరాజపట్నంపోర్టు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఆచరణలో సాధ్యంకాదని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం కావాలంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాల్సి ఉంది. ●


(రచయిత: ఎఐసిసి సభ్యులు)

# పర్యావరణ సమతౌల్యం పెంపొందించాలి

ముఖేష్ వీరంటి

దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో జనావాసం పెరిగిపోవడంతో నివాసయోగ్యం కోసం అనేక ఆహ్లాదకర మొక్కలు, చెట్లు నరుకుతూ ఆకాశ నిర్మాణాలు చేపడుతున్నారు. భూతాపం పెరిగిపోవడంతో అన్ని దేశాలు గగ్గోలుపెడుతున్నాయి. భూతాపాన్ని నిలువరించి పర్యావరణ సమతౌల్యం పెంపొందించడానికి అనేక చట్టాలు చేశారు. ఈ ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో ఐక్యరాజ్యసమితి సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. గత దశాబ్దకాలంలో భారత్‌లో పలు అడవులు, చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయి. ఉత్తరాఖండ్ వరదలు, కేరళ తుఫాన్లు, జన ఆస్తి నష్టం చవిచూశాం. దీన్ని పరిశీలించిన పర్యావరణ శాస్త్రవేత్తలు దేశంలోని చాలా రాష్ట్రాలను హెచ్చరించడం జరిగింది. పలు రాష్ట్రాలు ఆగమేఘాల మీద హరితహారం, పచ్చదనం కోసం మొక్కలు నాటడం, గ్రీన్ చాలెంజ్ చేయడం జరిగింది. ఇది ఒక శుభ పరిణామమే కానీ వేగంగా ఫలితాలు రావాలనే సంకల్పంతో ప్రజలకు తద్వారా జీవ వైవిధ్యానికి ఉపయోగపడే మొక్కలు పెంచడం లేదు. దాని స్థానంలో జీవ వైవిధ్యాన్ని తుంచే మొక్కలు కోనోకార్పస్ లాంటి విషం వేదజల్లే మొక్కలు విరివిగా పెంచుతున్నారు. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని అంతేకాకుండా మానవాళి వినాశనం హేతు మొక్కలుగా వీటికి పేరు అని, ఇవి రాష్ట్రంలో అనేక నగరాల్లో పెరుగుతున్నాయి. శరవేగంగా అభివృద్ధిలోకి వెళుతూ హరితహారం, గ్రీన్‌ఛాలెంజ్‌లతో ఎదుగుతున్న తెలంగాణలో ప్రతి మున్సిపల్ నగరాల్లో ఈ మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. శంఖు రూపంలో పచ్చగా, అందంగా ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధదేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి. భారత్, పాకిస్థాన్, అరబ్, మధ్యప్రాచ్యదేశాల్లో వేడితాపాన్ని తగ్గించడం కోసం ఈమొక్కలను రహదారులు, గార్డెనింగ్, కమ్యూనిటీ అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు. కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇవి వేర్లను చాలా లోతుగా దూరంగా వ్యాపింపచేయడంతో భూగర్భజలాలు అంతరించిపోతున్నాయి. అంతేకాకుండా అతి తక్కువస్థాయిలో కార్బన్ డైఆక్సైడ్ పీల్చుకుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఉన్నవారు ఈచెట్లగాలి తీసుకున్నా శ్వాసకోశ వ్యాధులు అధికంగావచ్చే ప్రమాదం పొంచిఉంది. ఈ కారణంగా కోనోకార్పస్ మొక్కలపట్ల వ్యతిరేకత ప్రారంభమైనది. కోనోకార్పస్ అమెరికాఖండాల్లోని తీరప్రాంతానికి చెందిన మొక్క. ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో పెరిగే మాంగ్రూస్ జాతిమొక్క. వేగంగా, ఎత్తుగా, పచ్చగా పెరుగుతుంది. అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఎడారినుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుఫాన్లకువేగంగా వీచేవేడి గాలులకు అడ్డుగోడగా పనిచేస్తుందని మొదట్లో ఈ మొక్కలను విస్తృతంగా నాటారు. ఏపుగా ఒక కోన్‌షేప్‌లో పెరుగుతుంది కాబట్టి ఆప్రాంతాలను సందర్శించిన నర్సరీల నిర్వాహకులు, ప్లాంటేషన్ ఎక్స్‌పర్ట్ దీన్ని భారత దేశానికి తీసుకు వచ్చారు. ఇక్కడ ముఖ్యంగా మున్సిపాలిటీలు, అరబ్ ఏరియాల్లో నాటారు. మనప్రాంతానికి చెందిన మొక్కకాదు కాబట్టి ఇది పర్యావరణ సంబంధ దుష్ప్రభావాలను కలిగిస్తుంది. అంతేకాకుండా శ్వాససంబంధ వ్యాధులు, అనేకరకాల ఎలర్జీలకు కోనోకార్పస్ కారణం అవుతుందని ప్రొఫెసర్లు తెలిపారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితవనం నర్సరీల్లో కోనోకార్పస్‌ను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. వీటిస్థానంలో వేప, గానుగ, ఇతర పూల మొక్కలను పెంచాలని చెప్పారు. ●

# ప్రజావాక్కు



## నకిలీ బురద నిజమేనా?

**రాష్ట్ర** శాసనసభ స్పీకర్‌డిగ్రీ సర్టిఫికెట్‌తోసహా ఇతర సర్టిఫికెట్లు నకిలీవని సమాచార హక్కుచట్టం ద్వారా వాస్తవాలు రాబట్టినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు, మీడియా ముందుకు వచ్చారు. అదే విషయం సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రోల్ అవుతోంది. గతంలో ఎన్నడూ ఒకశాసనసభ స్పీకర్‌పై ఇలాంటి ఆరోపణలు రాలేదు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైనది. పవిత్రమైనది. దీనిపై రాష్ట్ర గవర్నర్ విచారించి తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకుని స్పీకర్ స్థానం, గౌరవం కాపాడాలి. తప్పు ఎవరు చేసినా శిక్షార్హులే?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## బెట్టింగ్ మాయలో యువత

**వేసవి** సెలవుల్లో ఐపిఎల్‌తో దేశమంతా క్రికెట్లో ఊగడం అలవాటే. కానీ ఫాంటసీ ఆప్‌ల రూపంలో బెట్టింగ్ భూతానికి యువత బానిస అవుతుంది. సాక్షాత్ క్రికెట్‌ను నడిపే బిసిసిఐయే ఫాంటసీ ఆప్ డ్రీమ్ 11ను స్పాన్సర్‌గా ఎన్నుకోవడం, విచ్చలవిడిగా మితిమీరిన అడ్వర్టయిజ్‌మెంట్స్‌తో యువత తెలియకుండానే వాటి మాయలో పడిపోతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఫాంటసీ ఆప్‌లు నిషేధించినప్పటికీ ప్రాక్సీ సెట్టింగ్స్ ఉపయోగించి ఆర్థికంగానే కాక మానసికంగా క్షోభపడుతున్నారు. కొంత మంది యువవత ఈ ఆప్‌ల బారిన పడి అప్పులు చేసి, అవి తీర్చలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే దేశ యువత పెడదారినపడి కుటుంబానికి, సమాజానికిభారంఅయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ఫాంటసీ ఆప్స్, బెట్టింగ్‌లను కట్టడి చేయాలి

-దిడ్డి శ్రీకాంత్, జమ్మికుంట

## మంత్రిగారికి ఎన్నికల భయమా?

**రాష్ట్ర**మంత్రి ధర్మానప్రసాదరావు ప్రతి సందర్భంలో అదీ అధికార కార్యక్రమాల్లో కూడా ఓట్లేయాలంటూ ప్రజలను బెదిరించడం పరిపాటి అయింది. ఎప్పుడో సంవత్సరం తర్వాత జరిగే ఎన్నికలకు మంత్రిగారు ఎందుకు అంత కంగారు పడుతున్నారు? సమావేశాలు పెట్టి గేట్లు వేస్తారు. ఎవరైనా గేటు తీస్తే వారిమీద ప్రతాపం చూపిస్తారు! వలంటీర్లను బెదిరిస్తారు. నేతలకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా? ఎన్నికలు అంటే మంత్రిగారికి భయమా? మంత్రులే ఇలావుంటే పాలన ఎలా ఉంటుందో?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## నూతన సచివాలయం

**తెలంగాణ** రాష్ట్రానికి అన్ని హంగులతో నూతన సచివాలయం నిర్మించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అభినందనలు. అదే సందర్భంలో అన్నింటిలో వెనుకబడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు అక్కడినేతల నిర్వాకంతో రాజధాని కూడా లేని దుస్థితి నెలకొంది. ఈ దుస్థితికి కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యం కూడా ఒక కారణంగా చెప్పాలి. గతంలో అమరావతి రాజధానిగా ప్రధాని శంకుస్థాపన కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కేసిఆర్ అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని ఆశీర్వదించారు. రాజకీయాలు ఎలాఉన్నా బిఆర్‌ఎస్‌పార్టీ అధినేతగా కెసిఆర్‌అమరావతే రాజధానిగా కొనసాగాలన్న తమ పార్టీ విధానాన్ని ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్నన చూరగొనాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విద్యాశాఖపై వింత ప్రయోగాలు

**విద్యాశాఖపై** ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి, యూకెజిలతో కూడిన ఇంగ్లీష్‌మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలను ఎందుకు ఇమిటేట్ చేయమంటూ ఉన్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## వేతనాలు పెంచాలి

**గ్రామీణ** ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విష పురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

# అన్నదాతలను ఆదుకోవాలి

మేకిరి దామోదర్

ప్రకృతి కన్నెర్ర చేసినా, పాలకులు ఉదాసీనత ప్రదర్శించినా నేలతల్లిని, శ్రమను నమ్ముకొని అన్నదాతలు కుటుంబ సమేతంగా రాత్రింబవళ్లు ఆరుగాలం కష్టపడి పంట పండించి భారత జాతికి పట్టెడు అన్నం పెడుతున్నారు. నేడు పంట చేతికి వచ్చే వేళ, అకాల వర్షాలు, వడగండ్ల బీభత్సం మూలంగా రెక్కల కష్టం కళ్లముందే చూస్తుండగానే కొట్టుకుపోతుందని కన్నీరు మున్నీ రై రోధిస్తున్నారు. ఇలా రైతుల పరిస్థితి హృదయ విదారకరంగా మారడంతో వీరు దయనీయస్థితిని అనుభవిస్తున్నారు. దీనికితోడు గత మార్చినెలలో 16నుంచి 21వ తేదీవరకు వడగళ్ల వానలు పెద్దఎత్తున పడ్డాయి. ఆ వేళ ఆయా జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించి, ఎకరానికి పదివేల రూపాయల సాయం ప్రకటించారు. వారి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ నాడు 1,30,968 మంది రైతులు, 151,645 ఎకరాల విస్తీర్ణంలో పంటను కోల్పోయినట్లు నివేధించారు. రూ.151 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ సాయం బాధితులకు పంపిణీ చేయకముందే, మళ్లీ భారీగా వడగళ్లు బీభత్సం సృష్టించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలా అకాల వర్షాలు వరుసగా కురుస్తూ ప్రకృతి సృష్టించే బీభత్సం అన్నదాతల బతుకులపై దెబ్బ మీద దెబ్బ తీయడంతో మూల్గేనక్కపై తాటిపండులా యే యేడాదికి ఆయేడాది దుర్భరంగా మారడం బాధాకరం. ఈ బీభత్సం వల్ల విరిగిన చెట్ల వలన దారిపొడవునా ఇబ్బందులు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అంతేకాదు భారీవర్షం వలన కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో అరకొర వసతుల మూలంగా నీటి ప్రవాహంలో పండించిన ధాన్యం కొట్టుకపోవడం జరిగింది. పిడుగులు పడటంతో మనుషులు, పశువులు చనిపోయారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాల్లో విడవకుండా నాలుగు రోజులు ఊహించనిరీతిలో అకాల భారీ వర్షాల విపత్తు నుండి రైతుల పంట ఉత్పత్తులకు రక్షణ కల్పించడం కష్టంగా మారింది. ప్రాథమిక అంచనాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 27 జిల్లాల్లో సుమారు 2,36,184 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో అత్యధికంగా 1.60 లక్షల ఎకరాల్లో వరిపైర్లకు నష్టం వాటిలినట్లు వ్యవసాయశాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ అకాల వడగళ్ల వర్షబీభత్సంతో దెబ్బ తిన్న పంటలు వరి, మిరప, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పెసలు, జొన్న, పొద్దుతిరుగుడు లాంటి పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే మామిడి, నిమ్మ, బొప్పాయి తదితర పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఇదే క్రమంలో పంట నష్టం అత్యధికంగా జరిగిన జిల్లాలు జగిత్యాల, సూర్యాపేట, కరీంనగర్, జనగాం,



పెద్దపల్లి, హనుమకొండ, సిద్దిపేట, మహబూబ్‌బాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధికంగా, మిగతా జిల్లాల్లో కూడా ఇదే మేర పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇలా ప్రాథమికంగా తేలడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ యాసంగి సీజన్లోనే అకాల వర్షాలతో రైతులు పంటనష్టం పోవడం రెండోసారి కావడంతో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం సాయం అందించాలి. కమిటీలు, సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలి. పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. ఈ నష్టపరిహారం అన్నదాతల కష్టానికి, నష్టానికి పూర్తిస్తాయి లబ్ధి చేకూర్చనప్పటికీ, వారికి కష్టకాలంలో కొంతమేరకు అండగా మేమున్నామనే ధైర్యం ఇచ్చినట్లుగా ఉంటుందని ప్రభుత్వాలు భావించాలి. రైతులు నష్టపోయారు అంటే? ఆ ప్రభావం అన్ని వ్యవస్థలపై, అన్ని వర్గాలపై పడుతుందనేది కాదనలేని నిజం. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రతి యేటా ఇలా అన్నదాతలు శ్రమకోర్చి పండించిన పంటను అకాలవర్షాలు నట్టేట ముంచడంతో అప్పులు తీర్చుకోలేక, ఆర్థికభారం మోయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దారుణాలు చూస్తున్నాం. ఈ రైతు ఆత్మహత్యలను ఇన్నాళ్ల స్వాతంత్ర్య పాలనలో కూడా ఆపలేమా? దీనికి పాలకుల విధానాల లోపం లేదా ఏదిఏమైనా ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యలతో వీరిని ఆదుకోవాల్సిన విధానాలను ప్రభుత్వాలు మెరుగుపరుచుకోవాలి. వారికి భరోసా కల్పించాలి. ఇలా ప్రకృతి విపత్తుల నుండి అన్నదాతలను ఆదుకోవడానికి ఉద్దేశించిన పంటల బీమా పథకం ఏ దశలోనూ రైతాంగానికి బీమా ఇవ్వలేని పరిస్థితులను ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లో ప్రకృతి బీభత్సాల మూలంగా పంట నష్టపోయిన వారికి బీమా రూపంలో తక్షణ సాయం అందిస్తున్న విధానాలను అమలు చేయాలి. పంటల బీమా, మద్దతుధర లాంటికీలక అంశాలపై స్వామినాథన్ మేలిమి సిఫారసులకు ఇకనైనా కార్యరూపం దాల్చాలి. అన్న దాతలు ఏ దశలోనూ నష్టపోకుండా జాతీయ రక్షణ చట్టాన్ని కేంద్రం రూపొందించాలి. పంట నష్టం అంచనాలకు ఉండే పరిమితులైన 33శాతం దెబ్బతింటేనే పరిహారం, నెలల వ్యవధిలోరెండు సార్లు పంటనష్టానికి గురైతే ఒక్కసారి మాత్రమే పరిహారమిచ్చేలా ఉన్న నిబంధనలు సవరించాలి. అన్నదాత భద్రతే ఈ దేశ ఆహార భద్రత అనేలా పాలనసాగాలి. నేడు మనరాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన అన్నదాతలు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వంఅండగా ఉంటుందనే ప్రకటనలతో ఓదార్చడం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో నష్టం జరిగి వడగండ్ల వరుస బీభత్సాలను అంచనా వేసి అన్నదాతలు అందరికీ తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికా రుల వైఫల్యం లేకుండా పారదర్శకంగా నష్టపోయిన ప్రతి అన్న దాతకు నష్టపరిహారం అందించేలా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలి. అన్నదాతలకు భరోసా కల్పించి పాలకులు వారి రుణం తీర్చుకోవాలి. అన్నదాతల భద్రత అంటే అది మన భద్రత అని భావించాలి. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత

- నిరుపేద కుటుంబాలకు సాలీనా మూడు సిలిండర్లు ఉచితం
- 30వేల కోట్లతో అగ్రిఫండ్, 3వేల కోట్లతో నదులు, చెరువుల్లో పూడికతీత
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా




**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. బెంగళూరులో జరిగిన పార్టీ కార్యక్రమంలో భారీ ఎత్తున హామీలు కుమ్మరించింది. నిరుపేదలందరికీ మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందచేస్తామని వెల్లడిచింది. విజన్ డాక్యుమెంట్ పేరిట బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఈ మేనిఫెస్టోను విడుదలచేసారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పల సమక్షంలో మేనిఫెస్టో విడుదలయింది. మొత్తం 16 వాగ్దానాలు ఇచ్చిన బిజెపి ప్రతి నిరుపేద కుటుం బానికి అరలీటరు నందిని పాలు, ఐదు కిలోల శ్రీ అన్నశ్రీ ధాన్య అంటే చిరుధాన్యాలు నెలవారీ రేషన్‌కిట్లు అందచేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి పోషణ పేరు పెట్టింది. కర్ణాటక మిల్క్ సమాఖ్యను అమూల్‌తో విలీనం చేయడంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు వెల్లువెత్తించిన తర్వాత బిజెపి నందిని పాలగురించి ప్రకటించింది. ఉగాది, గణేశ హబ్బ, దీపావళి పండుగలకు అందరు నిరుపేద కుటుంబాలకు బిపిఎల్‌కార్డు దారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీచేస్తామని వెల్లడించింది. ప్రతి వార్డులోను అటల్ ఆహార కేంద్రాలను ప్రారంభిస్తామని అందుబాటు ధరల్లో అందరికీ ఆహార ఉత్పత్తులు సరఫరాచేస్తామని వెల్లడించింది. ఆటో, క్యాబ్‌డ్రైవర్లతోపాటు ఉత్పత్తుల డెలివరీ వ్యక్తులకు కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. హెల్త్‌కేర్‌పరంగా బిజెపి ప్రభుత్వరంగ మౌలికవనరులను మరింత పటిష్టంచేస్తామని, మిషన్ స్వాస్థ్య కర్ణాటక ద్వారా నమ్మక్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని, వాటన్నింటిలోనూ డయాగ్నస్టిక్ సౌకర్యాలుంటాయన్నారు. ప్రతి వార్డులోను నమ్మక్లినిక్‌లుంటాయన్నారు. సీనియర్ సిటిజన్లకు వార్షిక హెల్త్‌చెకప్‌లుఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంగా బెంగళూరును అభివృద్ధిచేస్తామని టెక్నాలజీ వృద్ధి ఉన్న నగరంగా మరింత తీర్చిదిద్దుతామని వివరించారు. సులభతరజీవనశైలి, రవాణా నెట్‌వర్క్‌లతో బెంగళూరును డిజిటల్ ఇన్నొవేషన్ డిజిటల్ హబ్‌గా మారుస్తామని బజెపి ప్రకటించింది. రైతులకు రెట్టింపు రాబడులు తెస్తామని ప్రకటించిన బిజెపి వెయ్యికిపైగా కొత్త ఉత్పత్తి సంఘాలను ఏర్పాటుచేస్తామని, వాటిలో 200వరకూ మత్స్యశాఖలో ఏర్పాటవుతాయన్నారు. ఐదు అగ్రిక్లస్టర్ పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని, మూడు ఆహార శుద్ధి పార్కులను రాష్ట్రంలోప్రారంభిస్తామని వెల్లడించింది. మూడువేల కోట్లతో 17 నదుల్లో పూడికతీత, 500 చెరువుల్లో పూడికతీత చేపడతామని వివరించిన బిజెపి రైతులకు ఈ చర్యలు ఎంతోమేలుచేస్తాయన్నారు. 30వేల కోట్లరూపాయలు అగ్రిఫండ్‌గా ఏర్పాటుచేసి కర్ణాటకలోని వివిధప్రాంతాల్లో మైక్రోస్టోరేజి సౌకర్యాలను వృద్ధిచేస్తామని వెల్లడించింది.

ప్రభుత్వరంగంలో నూరుశాతం ఉద్యోగాల భర్తీ, బిఎంటిసి బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చి ఇవి ఛార్జింగ్‌స్టేషన్ల ఏర్పాటు. 1500 కోట్లతో కల్యాణ్ కర్ణాటక అభివృద్ధి, ఉమ్మడి పౌరస్మృతి అమలు, నిరాశ్రయు లకు పదిలక్షల ఇళ్లస్థలాలు, కర్ణాటక రెసిడెంట్స్ వెల్ఫేర్ కన్సల్టేటివ్‌కమిటీని ఏర్పాటు, విశ్వేశ్వరయ్య విద్యాస్కీం ప్రారంభం, 2025 నాటికి 5జి ఇంటర్నెట్ అమలు తెస్తామని, 1800 కోట్లతో వరదనియంత్రణ ప్రణాళిక, కర్ణా టక చిత్రపరిశ్రమకు ఇండస్ట్రీహోదా, మతవిద్వేషాలు అరి కట్టేందుకు కర్ణాటక పోలీస్‌శాఖలో ప్రత్యేక విభాగం వంటి వాటిని అమలుచేస్తామని బిజెపి హామీ ఇచ్చింది.



## పరాగ్వే అధ్యక్ష ఎన్నికల్లో శాంటియాగోపే విజయం

**శాన్‌సియాన్(పరాగ్వే), మే 1:** పరాగ్వేకు నిర్వహించిన అధ్యక్ష ఎన్నికల్లో కన్సర్వేటివ్ కొలరాడో పార్టీ విజయం సాధించింది. ఓట్లలో అన్ని బ్యాలెట్లను లెక్కించిన తర్వాత శాంటియాగోకు పెనా విజయంసాధించినట్లు 42శాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆర్థికవేత్తగా పేరున్న శాంటియాగోపేకు ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. జాతీయ సంకీర్ణ కూటమి అభ్యర్థిగా పోటీచేసిన ఎఫ్రెయిన్ అలెగ్రేకు 28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో ఆయన ఓటమిని అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశంలో సుమారు 70 ఏళ్లపాటు కొనసాగిన రాజకీయ చిత్రాన్ని మొత్తం కొలరాడోపార్టీ మార్చి వేసింది. ఆదివారం అధ్యక్ష ఎన్నికల విజేతను ఒకే రౌండ్ ఓట్ల లెక్కింపులో నిర్ధారణ అయింది. 44 ఏళ్ల పెనా మాట్లాడుతూ కొలరాడో విజయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం పరాగ్వే ప్రజల విజయంగా చెప్పారు. భవిష్యత్తులో మనం ఎంతోచేయాల్సి ఉందని, ఆర్థికప్రతిష్ఠంభనను అధిగమించాలని, ఆర్థికలోటును భర్తీచేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఏ ఒక్క వ్యక్తివల్లనో లేదా ఒక పార్టీ వల్లనోసాధ్యం కాదని, సమిష్టికృషితోనే సాధ్యమని తెలిపారు. విపక్షనేతగా ఉన్న అలెగ్రేమాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి మా కూటమి ఎంతోచేసిందని, అయితే ఎన్నికల ఫలితాలు తక్కువ చాలదని తేటతెల్లం చేసాయన్నారు. పెరుగుతున్నఆర్థికలోటుభర్తీకి ఆయన ప్రచారంలో అనేక పరిష్కారాలను కూడా సూచించారు. అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామని హామీ ఇచ్చారు. తైవాన్‌తో ఉన్న సుదీర్ఘ సంబంధాలను కలిపేసుకుని చైనాతో ముందుకుపోతామని ప్రకటించారు. తైవాన్‌తో సంబంధాలున్న 14 దేశాల్లో పరాగ్వే కూడా ఒకటిగా ఉంది. ప్రస్తుతం ఎన్నికైన కొలరాడోపార్టీ తైవాన్, ఇజ్రాయిల్‌దేశాలతో సంబంధాలు కొనసాగించాలని నిర్ణయించింది.


# కర్ణాటక ఎన్నికలు మోడీ కోసం కాదు

### కన్నడ ప్రజల భవిష్యత్తు, శ్రేయస్సుకోసం: తుమకూరు ర్యాలీలో రాహుల్ గాంధీ



**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాని తన ఎన్నికల ప్రసంగాల్లో 91సార్లు తనను నిందించారన్న వ్యాఖ్యలపై రాహుల్ స్పందిస్తూ కర్ణాటకలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ప్రజలకు సుస్థిర పాలన అందించే ప్రభుత్వ కోసమని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కర్ణాటక భవిష్యత్తు కార్యాచరణను ప్రశ్నించిన రాహుల్ ఎన్నికలు ప్రధాని మోడీ కోసమా లేక ప్రజలకు సుస్థిరపాలన అందించడంకోసమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంకోసం కర్ణాటకలో పర్యటిస్తూ కర్ణాటక శ్రేయస్సు,అభివృద్ధి గురించి మాట్లాడటం మాని కేవలం తన వ్యక్తిగతంపై మాట్లాడటం మోడీ అనుసరించిన రాజనీతికి నిదర్శనమని ఎద్దేవా చేసారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకకు మీరేం చేసారన్నది చెప్పాలన్నారు. వచ్చే ఐదేళ్లకాలంలో మీరు ఏంచేస్తారన్న అంశాలను స్పష్టంచేయాలని, యువత, విద్య, ఆరోగ్యం రంగాలకు ఏమేమి చేస్తారో చెప్పాలని, అవినీతినిరోధానికి చర్యలు ఏమిటన్నది వివరించాలని రాహుల్ పట్టుబట్టారు. తుమకూరు జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో రాహుల్ మాట్లాడుతూ ఈఎన్నికలు మీకోసం కాదు. కర్ణాటకప్రజల భవిష్యత్తు, శ్రేయస్సు కోసమని, కాంగ్రెస్ మిమ్మల్ని 91 సార్లు తిట్టిందని చెప్పారని, కానీ మీరు ఎప్పుడూ కర్ణాటకకు ఏంచేసారో చెప్పలేదని అన్నారు. మీ తదుపరి ప్రసంగాల్లో అయినా కర్ణాటకకు మీరేంచేస్తారన్నది చెప్పాలన్నారు. కర్ణాటకకు ఎప్పుడు పర్యటనకు వచ్చినా మా పార్టీ నాయకులు సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు వారిపనిపైనే మాట్లాడతారని, మా నేతలందరి పేర్లను వల్లిస్తారని, కానీ మీ ప్రసంగాల్లో ఎప్పుడూ మీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పల పేర్లు ఎందుకు ప్రస్తావించరని ప్రశ్నించారు. ఒకటిరెండుసార్లు మీరు వారిపేర్లను ప్రస్తావిస్తే వారుసైతం సంతోషిస్తారన్నారు. కర్ణాటక ఎన్నికలు ఏ ఒక్క వ్యక్తి కోసమో కాదని, నరేంద్రమోడీ కోసమో కాదని కర్ణాటక ప్రజల భవిష్యత్తు శ్రేయస్సు కోసమని రాహుల్ వెల్లడించారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, మహిళలకు గృహలక్ష్మికింద నెలవారీ రెండువేల ఆర్థికసాయం, పదికిలోల బియ్యం ఉచిత పంపిణీ నిరుద్యోగ పట్టభద్రులకు నెలవారీ మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 చొప్పున ఇస్తామని, 25 ఏళ్లలోపు వారికి ఈ నిధి అందుతుందని, మహిళలకు ప్రభుత్వ రంగ రవాణాలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, సఖీపేరిట ఈ సదుపాయం అందుతుందన్నారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకలో భారీ ఎత్తున అవినీతిచోటు చేసుకుంటున్నదని, అన్ని ప్రభుత్వ పనుల్లోను 40శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాశ్రేయస్సును మరిచారని, నేతలు తమ శ్రేయస్సును చూసుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. సామాన్య మానవుల జేబునుంచే ఇవన్నీ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానికి ఈ 40శాతం కమీషన్ గురించి తెలియనిది కాదని, అన్నీ ఆయనకు అవగాహన ఉందని, మూడేళ్లపాటు జరిగిన ఈ లూటీపై మీరెందుకు చర్యలు తీసుకోవడంలేదని, మీరు కర్ణాటక ప్రజలకు జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేసారు.

## టోక్యో వర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్‌గా జాక్‌మా



**టోక్యో,మే 1:** చైనా ఇకామర్స్ దిగ్గజం ఆలిబాబా గ్రూప్ సహవ్యవస్థాపకుడు జాక్‌మా టోక్యోకళాశాలలో ప్రొఫెసర్ అవతారం ఎత్తారు. టోక్యో వర్సిటీ పర్యవేక్షణలో నడుస్తున్న కళాశాల పరిశోధన సంస్థలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొనసాగేందుకు నిర్ణయించారు.సుస్థిరవ్యవసాయం, ఆహార ఉత్పత్తిరంగంలో జాక్‌మా పరిశోధనలకు నాయకత్వం వహిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది. జాక్‌మాకు సొంతంగా జాక్‌మా ఫౌండేషన్‌కూడా ఉంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వాణిజ్య, వ్యాపార, పారిశ్రామికరంగాల్లో తన అనుభవాలను వివరించడంతో పాటు వారిని ఉన్నతస్థాయి ఇతీర్చిదిద్దడంలో తన వంతు కృషిచేయడం కూడా ఇష్టమని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్పొరేట్ యాజమాన్యం, సృజనాత్మక ఒరవడులను కూడా విద్యార్థులకు బోధిస్తారు. ఇటీవలి టెక్నాలజీ, ఇంటర్నెట్ కంపెనీలపై వేసిన ఉక్కుపాదం పరంగా జాక్‌మాపైనా చైనా ప్రభుత్వం ఉగ్రరూపం ప్రదర్శిస్తోంది. ఆలిబాబా ఫైనాన్షియల్ అనుబంధ సంస్థ యాంట్‌గ్రూప్ భారీ ఐపిఒకు సైతం బ్రేకులు వేసింది. దానితో చైనా ప్రభుత్వ నియంత్రణ సంస్థల తీరుతెన్నులపై ఆయన విమర్శలుచేసారు. షాంఘైలో జరిగిన ఒక సదస్సులోప్రసంగిస్తూ ఆర్థికవ్యవస్థల లోపాలను ఎత్తిచూపించారు. దీనితో ఆంక్షలు వెల్లువెత్తడంతో అత్యంత నిరాడంబరంగా కొన్నేళ్లపాటుకొనసాగారు. చైనాకు వచ్చేముందు విదేశాల్లోనే ఎక్కువ కాలం గడిపారు. ఇపుడు తాజాగా టోక్యో వర్సిటీకి విజిటింగ్‌ప్రొఫెసర్‌గా నియమిస్తున్నట్లు ఆయన నియామకం అక్టోబరు చివరినుంచి అమలుకు వచ్చినా సోమవారంనుంచే ఆయన బాధ్యతలు చేపడతారని వెల్లడించింది. 2019లో స్థాపించిన టోక్యోకళాశాల టోక్యో వర్సిటీకి అనుబంధంగాపనిచేస్తోంది. పరిశోధకులు, విదేశీ సంస్థలు అనుబంధంగా ఉంటాయి. కాలేజ్ డి ఫ్రాన్స్‌కూడా టోక్యో కళాశాలతోకలిసి పనిచేస్తుంది. డిజిటల్ విప్లవంపైనా దేశంలోను, బయటిప్రాంతంలోను ఉన్న తీరుతెన్నులపై అధ్యయనం చేస్తుంది. 2050నాటికి జీవనశైలిలో వచ్చే మార్పులపైనా కూడా పరిశోధనలను జాక్‌మా పర్యవేక్షిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది.

## ఏప్రిల్ జిఎస్టీ వసూళ్లు 1.87 లక్షల కోట్లు




**న్యూఢిల్లీ, మే 1:** జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్‌నెలలో 12శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిన వృద్ధిచెంది ఏప్రిల్‌నెల వసూళ్లు 1,85,035 కోట్లువరకూ వచ్చాయని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. మొట్టమొదటిసారిగా జిఎస్‌టి స్థూల వసూళ్లు 1.75 లక్షలకోట్ల మార్కును దాటేసాయి. స్థూల జిఎస్‌టి రాబడులు ఏప్రిల్ నెలలో చూస్తే సిజిఎస్‌టి 38,440 కోట్లు, ఎస్‌జిఎస్‌టి 47,412 కోట్లు, ఐజిఎస్‌టి 89,158 కోట్లు వరకూ వసూలయ్యాయని తెలిపింది. ఐజిఎస్‌టిలో 34,972 కోట్లరూపాయలు దిగుమతి ఉత్పత్తులపైనే వచ్చిందని, సెస్‌రూపంలో 12,025 కోట్లువచ్చిందని ఆర్థికశాఖ వివరించింది. దిగుమతులపైనా సుంకాలరూపంలో 901 కోట్లు వసూలు చేసినట్లు వివరించింది. గత ఏడాది ఇదే నెలలో వచ్చిన వసూళ్లకంటే 12శాతంపెరిగాయని పరోక్షపన్నులబోర్డు వివరించింది. దేశీయ లావాదేవీలు కూడా 16 శాతం పెరిగాయి. వరుసగా రెండోసారి కూడా వసూళ్లపెరిగాయి. కేంద్రం ఫిబ్రవరిలో 1.49లక్షలకోట్లు వసూలుచేస్తే 1.60 లక్షలకోట్లు మార్చి నెలలో వసూలు చేసింది. తాజాగా 1.87 లక్షలకోట్ల రూపాయలు జిఎస్టీరూపంలో వసూళ్లు చేసిందని ఆర్థికశాఖ వివరించింది.

# ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హాతమార్చాం

### టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్



**అంకారా, మే 1:**సిరియాలోని ఐఎస్ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీని తాము హతమార్చామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ ప్రకటించారు. తుర్కిష్ నేషనల్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆపరేషన్‌లో ఇస్లామిక్ స్టేట్ చీఫ్ చనిపోయాడని ఎర్డోగాన్ తెలిపారు. తమ ఇంటెలిజెన్స్ అతని కోసం ఎంతోకాలంగా వెతుకుతోందని ఆయన పేర్కొన్నారు. ఐఎస్ చీఫ్ హతమైన విషయాన్ని సిరియాలోని స్థానిక ప్రభుత్వ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. ఉత్తర సిరియాలోని జందారిస్ పట్టణంలో చేపట్టిన ఆపరేషన్‌లో ఐఎస్ చీఫ్‌ను టర్కీ దళాలు మట్టుబెట్టాయని తెలుస్తోంది. టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ యేడాది ఫిబ్రవరి 6న వచ్చిన భూకంపంలో ఆ ప్రాంతం తీవ్రంగా దెబ్బతిన్నది. అయితే, ఐఎస్ చీఫ్ హత్యపై సిరియన్ నేషనల్ ఆర్మీ ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. నేషనల్ ఆర్మీకి రష్యా,ఇరాన్ మద్దతు ఇస్తున్నాయి. సిరియాపై ఆధిపత్యం కోసం నేషనల్ ఆర్మీ ఓవైపు, టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ మరోవైపు, ఐఎస్ఐఎస్ ఇంకో వైపున ఇప్పటివరకూ పోరాడుతూ వచ్చాయి. జందారిస్‌లో టర్కీ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా దాదాపు గంటసేపు ఏకధా టిగా కాల్పులు జరిగాయని, ఆ తర్వాత ఓ పెద్ద పేలుడుజరిగిందని స్థానికులు తెలిపారు. ఆ ప్రాం తాన్ని టర్కీదళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ దాడిలో ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీ చని పోయినట్లు తేలింది.అయితే, అతడు తనను తాను ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. **సిరియాలో ఐఎస్ పాత్ర:** అబుహుస్సేన్ అల్‌ఖురేషీ 2022నవంబర్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ బాధ్యతలు చేపట్టాడు. అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న అబుహాసన్ అల్‌హాస్మీ అల్‌ఖురేషీని దక్షిణసిరియాలో చేపట్టిన ఓ ఆపరేషన్‌లో అమెరికా మట్టుపెట్టింది. 2014లో అబుబకర్ అల్‌బాగ్దాదీ నేతృత్వంలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ ఇరాక్, సిరియాల్లోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత అమెరికా చేపట్టిన ఆపరేషన్‌లో భారీగా నష్టపోయింది. మిగిలిన కొద్దిపాటి ఉగ్రవాదులు చెల్లాచెదురయ్యారు. మరోవైపు రష్యా మద్దతుతో సిరియా ప్రభుత్వదళాలు కూడా ఐఎస్ ఉగ్రవాదుల్ని మట్టుపెట్టాయి.

## పోస్టర్లు, ఫ్లెక్సీలు పెడితే ముఖ్యమంత్రి కాలేరు!

### అజిత్‌పవార్ పోస్టర్లపై సిఎం ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, మే 1:** పోస్టర్లు, ఫ్లెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటుచేసినంతమాత్రాన ఎవ్వరూ ముఖ్యమంత్రి కాలేరని, ఎవరు సిఎం కావాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే పేర్కొన్నారు. తాము ప్రజలకు సేవలకులమని చెపుతూ విపక్షంలో సీఎం పదవికోసం పోటీ మొదలైందని, తమను తట్టుకోవడం వారివల్ల కాదని ఏక్‌నాథ్‌షిండే సెటైర్లువేసారు. మహారాష్ట్రలో తాజా రాజకీయాల నేపథ్యంలో ప్రకంపనలు కొనసాగుతున్నాయి. రాన్నున కాలంలో ఎన్‌సిపి నాయకుడే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అవుతాడని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ వ్యాఖ్యలుచేయడం ఆపై వివిధప్రాం తాల్లో అజిత్‌పవార్ ముఖ్యమంత్రికావాలని కోరుతూ పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు పోస్టర్లను ఆయన మద్దతు దారులుఏర్పాటుచేయడం జరిగాయి. వీటిపైనే షిండే స్పందిస్తూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ముఖ్యమంత్రి అయితే ఇప్పటికే చాలామంది నేతలు అయ్యేవారన్నారు. అజిత్‌పవార్ బిజెపి హైకమాండ్‌తో చర్చలు జరిపారని, ఎన్‌సిపి రానున్న కాలంలో అతిపెద్ద పార్టీగా అవతరించబోతున్నదని, మహారాష్ట్రను పాలించేది ఎన్‌సిపి నాయకుడేనని, ఎన్‌సిపినుంచే ముఖ్యమంత్రి అవుతారన్న జయంత్‌పాటిల్ వ్యాఖ్యలు ఇపుడు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. శరద్‌పవార్ నేతృత్వంలో ఎమ్మెల్యేలంతా ఏకం అయ్యారని సిఎం పదవి తమ పార్టీకే ఖాయమని ఆయన వ్యాఖ్యలు చేసారు. అయితే తాను ఎట్టిపరిస్థితుల్లోను పార్టీని మారడం లేదని అజిత్‌పవార్ ఈ పుకార్లను కొట్టివేసారు.

## మ్యూజిక్ మ్యాస్ట్రో రెహమాన్ కచేరి నిలిపివేత



**పూణె, మే 1:** ఆస్కార్ విజేత సంగీతకారుడు ఎఆర్‌రెహమాన్ సంగీత కచేరిని నిబంధనలకు అనుగుణంగా లేదని మహారాష్ట్ర పూణె నగరంలో నిలిపివేసారు. పదిగంటలు తర్వాత ఈ కచేరి నిర్వహించడానికి వీలులేదని ముందుగానే పోలీసులు ఉత్తర్వులు జారీచేసారు. ముందురోజు నిర్వహించిన ఈ కచేరి వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక పోలీస్ అధికారి వేదికపైకి వెళ్లి రహమాన్ ఇతర కళాకారులు, నిర్వాహకులను మ్యూజిక్ షో వెంటనే నిలిపివేయాలని, పది గంటలు దాటినతర్వాత అనుమతులు లేవని స్పష్టంచేయడం విడియోల్లో కనిపించింది. మ్యూజిక్‌మ్యాస్ట్రో రెహమాన్ కచేరికి హాజర య్యేందుకు వేలాదిగా అభిమానులు వచ్చారు. పూణెలోని రాజ్ బహద్దూర్ మిల్స్ ఆవరణలో ఈకచేరిని ఏర్పాటు చేసారు. రాత్రి పది గంటలు దాటినందున నిబంధనలమేరకు షో కొనసాగించవద్దని మేం కోరామని పోలీసులు తెలిపారు. మేం సూచించిన నిబంధనలమేరకే వారు కచేరిని నిలిపివేసారని పోలీస్ అధికారులు తెలిపారు. బందర్‌గార్డెన్‌పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌పాటిల్ మాట్లాడుతూ ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, మేం చేసిన విజ్ఞప్తి మేరకు రెహమాన్ షోను నిలిపివేసారని తెలిపారు.

# రాజద్రోహ చట్టంపై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

### కేంద్రం అభ్యర్థనతో నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 1:** రాజద్రోహ చట్టంపై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు రెండో వారానికి వాయిదావేసింది. ఈ చట్టం పునఃపరిశీలన కీలకదశలో ఉన్నదని, పూర్తి చేయడానికి మరింత గడువు కావాలని కేంద్రం కోరడంతో అందుకు అంగీకరించింది. భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)లోని సెక్షన్ 124ఎ నిబంధనపై కేంద్రం పున:సమీక్ష ప్రక్రియ ప్రారంభించిందని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రస్తుతం దీనిపై నిపుణులతో చర్చలు కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అవి పూర్తయిన తర్వాత నివేదికను పార్లమెంట్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అందువల్ల ఈకేసుపై విచారణను పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తర్వాత చేపట్టాలని అటార్నీ జనరల్ కోరారు. కేంద్ర అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఈ అంశంపై విచారణను ఆగస్టు రెండో వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలంనాటి ఈ రాజద్రోహ చట్టం అమలును నిలిపివేస్తూ గతేడాది మే 11న సుప్రీంకోర్టు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ చట్టంపై కేంద్రం పునఃసమీక్ష జరిపి తదుపరి నిర్ణయంతీసుకునేంతవరకు అమలును నిలిపివేస్తున్నట్లు పేర్కొంది.అప్పటివరకు సెక్షన్ 124ఎ కింద కొత్త కేసులు నమోదు చేయొద్దని ఆదేశించింది. ఇప్పటికే ఎఫ్‌ఐఆర్‌లు నమోదైన కేసుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ అంశంపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ కోరగా..సుప్రీంకోర్టు తిరస్కరించింది. దానికన్నా ముందు ఈ అంశంపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించాల్సి ఉందని తెలిపింది.


# ఢిల్లీ రెజ్లర్ల దీక్షకు నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ మద్దతు

**న్యూఢిల్లీ,మే 1:** బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుడు మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ డిమాండ్‌చేసారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రెజ్లర్లకు మద్దతు తెలిపిన సిద్దూ బ్రిజ్‌భూషణ్ ఏ తప్పు చేయకపోతే ధైర్యంగా ఎందుకు విచారణ ఎదుర్కొనడంలేదని ప్రశ్నించారు. చట్టం పెద్ద వ్యక్తులకు చుట్టంగా మారుతుందా అని సిద్దూ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఎందుకు ఆలస్యం అయింది, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు బయటపెట్టడంలేదు,అసలు ఫిర్యాదును పోలీసులు పట్టించుకున్నా బ్రిజ్‌భూషణ్‌ను రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.సోమవారం ఆయన దీక్షాశిబిరాన్ని సందర్శించి రెజ్లర్లకు సంపూర్ణ మద్దతుప్రకటించారు. వారి డిమాండ్లు న్యాయబద్ధ మైనవని వాటిని పరిష్కరించడంలో ఎందుకు తాత్సారం జరుగుతోం దన్నారు. పోక్సో చట్టంకింద నమోదయిన కేసులు నాన్‌బెయిలబుల్ అని అయినా ఇప్పటివరకూ ఎందుకు అరెస్టులుచేయలేదన్నారు. పెద్దవారికి ఒకన్యాయం, బాధితులకుమరో న్యాయమా అని నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ ప్రశ్నించారు. వారం రోజులుగా రెజ్లర్ల సమాఖ్య చీఫ్‌ను అరెస్టు చేయాలని, ఆయన్ను పదవినుంచి తొలగించాలని భారీ ఎత్తున డిమాండ్లు వివిన్న రంగాలనుంచి వస్తున్నా పాలకపక్షం ఎంపి అయినందువల్లనే ఆతడిని అరెస్టు చేయడం లేదని సిద్దూ ఆరోపించారు.



## వివాదాస్పద ఫ్యాక్టరీల చట్టం ఉపసంహారణ

### మేడే వేడుకల్లో సిఎం స్టాలిన్ వెల్లడి




**చెన్నై, మే 1:** వివాదాస్పదంగా మారిన పనిగంటల సవరింపు చట్టాలను ఉపసంహరించుకునేందుకు తమిళనాడు డిఎంకె ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యాక్టరీల సవరణ బిల్లు 2023ను ఉపసంహరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వెల్లడిం చారు. గతనెల 24వ తేదీ ముఖ్య మంత్రి ఈ బిల్లును పెండింగ్‌లో ఉంచారు. రాజకీయ పార్టీలనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. డిఎంకె మిత్రపక్షాలు సైతం ఈ బిల్లును వ్యతిరేకించాయి. అన్ని ట్రేడ్‌యూనియన్లు కూడా ఈ బిల్లును వెంటనే ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. మేడే వేడుకల సందర్భంగా ఈ వివాదాస్పదంగా భావిస్తున్న పనిగంటళ సవరణకోసం తెచ్చిన ఫ్యాక్టరీలచట్టం సవరణ బిల్లును ఉపసంహరిస్తున్నట్లుప్రకటించారు. ఈ బిల్లు కేవలం ఒక విభాగానికి చెందిన పరిశ్రమలకోసమే తెచ్చామని, అన్ని రంగాలకోసం కానేకాదన్నారు. అయితే ఈబిల్లును వివిధ రాజకీయపక్షాలు, ట్రేడ్‌యూనియన్లు వ్యక్తంచేసిన ఆందోళనలమేరకు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ఉపసంహారణ సమాచారం అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావు కార్యాలయం నుంచి నిర్దేశిత సమయంలో ఎమ్మెల్యేలందరికీ పంపిణీచేయడం జరుగుతుందని సిఎం స్టాలిన్ వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 68.71 కోట్లకు పెరిగిన బాధితులు

### 68.63 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లోను ద్వీపకల్పదేశాల్లోను వెలుగులోకి వస్తున్న కరోనా ఉప వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఆదేశాలప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 68.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.63 లక్షలమంది చనిపోయారు. మరో 39,303 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.51 లక్షలమంది చనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి విషమించింది. రవకిరీలు 24.46 కోట్లకుపైగా నమోదు కాగా మరో 21.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమంది చనిపోయారు. మరో 6537 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.92 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.65కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,752 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,792 మందిపరిస్థితి ఇప్ప టికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే మొత్తం 1.41కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 27,243 మంది చని పోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,544 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనక రంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులి టెన్లు విడుదల చేసాయి.



## ఒక్కరోజులో కరోనా కేసులు 4276, మృతులు 8

### దేశంలో మొత్తం బాధితులు 4,49,49,671

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసా గుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4276 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,49,671కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,70,878 మంది కోలుకోగా 47,246 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,547చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,65,891కి చేరగా, 80,13,372 మంది వరకు కోలుకున్నారు. 1,48,514మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,95,530కి చేరింది.అందులో 68,12,969మంది కోలుకున్నారు.71,831మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,86,405కి చేరింది. అందులో 40,44,628 మంది కోలుకున్నారు.40,349మంది మరణించారు.తమిళనాడు లో కరోనా బాధితులసంఖ్య 36,08,618కి చేరింది. అందులో 35,67,834 మంది కోలుకున్నారు. 38,069మంది మరణించారు.

# పెద్దదోర్నాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి సురేష్

**పెద్దదోర్నాల, మే1, ప్రభాతవార్త** పెద్దదోర్నాల మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దదోర్నాల ఐసీడీఎస్ ప్రాజెక్టు నూతన కార్యాలయ భవనాన్ని సోమవారం జరిగిన కార్యక్రమలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కృషి చేస్తూ సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చిందని, దీంతో గ్రామీణ ప్రాంతాలకు కూడా పరిపాలన సౌలభ్యము సౌకర్యంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణతో పాటు తల్లి బిడ్డల సురక్షిత ఆరోగ్యం కోసం ఎంతో పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సీడీపీఓ పద్మజ,

సూపర్‌వైజర్లు భార్గవి, అంజమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు లతాభాయి, సర్పంచ్ చిత్తూరి హారిక, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు అమ్మిరెడ్డి రామిరెడ్డి,

మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ మజీద్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఘన స్వాగతం పలికారు.

# మోడీ విద్యా విధానంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## -సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ



శిక్షణా తరగతులలో భాగంగా మాట్లాడుతున్న సిపిసి జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 1 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని యావత్ విద్యార్థి లోకం తిప్పికొట్టాలని, అలాగే అప్రమత్తంగా ఉండాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య పార్టీ వింగ్ జాతీయ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు తిరుపతిలో 10 రోజుల పాటు జరగనున్నాయి. ఈ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా విధానాన్ని దూరం చేస్తూ, మతోన్మాద హిందుత్వ పోకడలను విద్యా విధానంలో చొప్పించేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పక్కా ఆర్‌ఎస్‌ఎస్ వాదిగా గాడ్సే నోటి నుండి ఊడిపడి మోడీ.. పాఠ్యాంశాల్లో సిలబస్ మొత్తం మార్చివేసి మనువాదాన్ని తీసుకొస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని, రాజ్యాంగ వ్యవస్థలను సైతం తన గుప్పిట్లో పెట్టుకుని వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు పంట పండించేందుకు లక్ష రూ॥లు రుణం తీసుకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, 10 లక్షల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన వారిని కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. 13 లక్షల కోట్ల రూ॥లు కార్పొరేట్ సంస్థలకు చెందిన రుణాలను మాఫీ చేసిన ఘనత మోడీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మోడీ అనుసరిస్తున్న విద్యార్థి, యువజన ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యవంతులు కావాలని, అలాగే బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని కోరారు. అందుకు విద్యార్థులకు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తరువాత ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విక్కీ మహేశ్వర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తోందని, వారు చెప్పిందే నిజమైన చరిత్ర అని ప్రజలను మభ్యపెడుతున్నారని, దీనిని విద్యార్థుల నుండి మేథావుల వరకు గ్రహించాలన్నారు. పాఠ్యాంశాలలో జరుగుతున్న మార్పులను ప్రతి ఒక్కరు గ్రహించాలని, మనువాద భావజాలంపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ విద్యా విభాగం కన్వీనర్ అని రాజీంవాలే, యుగల్ రాయల్, కృష్ణ జా, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి, సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామల్లేశ్వరుల నుండి అన్నవరం స్వామికి పట్టువస్త్రాలు

## - అమ్మవారికి 104 గ్రాముల లక్ష్మీ కాసులహారం, 29 గ్రాముల పచ్చల నెక్లెస్, 391 గ్రాముల వెండి పళ్లెం

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాతువార్త' :** అన్నవరం తూర్పు గోదావరి జిల్లా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము నుండి ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, ట్రస్టు బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసులు, దేవిశెట్టి బాలకృష్ణ, తొట్టడి వేదకుమారి, వైదిక సిబ్బంది రాచకొండ శ్రీనివాస శాస్త్రి, తంగిరాల వెంకటేశ్వర ఘనాపాఠి ఇంకా వేద పండితులు, అర్చకులు మరియు ఏఈవో ఎన్ రమేష్, ఆలయ సిబ్బంది పాల్గొని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి పట్టువస్త్రములు సమర్పించడమైనది. ముందుగా అన్నవరం ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ మర్యాదలతో మంగళవాయిద్యముల నడుమ ఇంద్రకీలాద్రి అతిథులను ఆహ్వానించి వారికి అన్నవరం సత్యనారాయణ స్వామి, అనంత లక్ష్మి సత్యవతి దేవి'ల దర్శనానంతరం స్వామి అమ్మవార్ల శేషవస్త్రములు మరియు ప్రసాదములు అందచేశారు.



- దుర్గమ్మకు బంగారు వెండి ఆభరణాలు : ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన కనకదుర్గమ్మ అలంకారమునకు హైదరాబాద్, ఎఎస్ రావు నగర్‌కు చెందిన డి.వెంకట సత్యవాణి మరియు కుటుంబ సభ్యులు 104 గ్రాముల బంగారు లక్ష్మీ కాసులహారం, 29 గ్రాముల బ ంగారు పచ్చల నెక్లెస్, 391 గ్రాముల వెండి పళ్ళెమును ఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

- నిత్యాన్నదాన విరాళాలు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు చెన్నయ్, ఇందిరానగర్‌కు చెందిన భోగరం వెంకట మార్కండేయ శర్మ కుటుంబ సభ్యులతో సహా కలసి రూ.5,00,000/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబకు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం

## - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

**పెద్దదోర్నాల, మే1, ప్రభాతవార్త** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా గడపగడపకు పథకాలు అందిస్తూ ప్రజల్లో నిలిచిపోతున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పెద్దదోర్నాల- 3 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సురేష్ అన్నారు. జగనన్న ప్రభుత్వం రాజకీయాలకు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. మంత్రి సురేష్ గడపగడపకు తిరిగిప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పెద్దదోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లతా భాయి, గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక, మాజీ జడ్పీటీసీ సభ్యులు అమ్మిరెడ్డి రామిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్



అబ్దుల్ మజీద్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

### ఆర్థికంగా ఆదుకోవాలని తల్లిదండ్రుల వినతి

**పెద్దేముల్, మే 1, ప్రభాతవార్త:** ఒకే కాన్పులో ముగ్గురు పిల్లల సంతా నం కలిగిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. పెద్దేముల్ మం డలం లోని నాగులపల్లి గ్రామానికి చెందిన కుర్వ మమత, కుర్వ బాల్‌రాజ్ దంపతులకు రెండవ కాన్పులో ఒకేసారి ముగ్గురు కుమారులు జన్మించారు. తల్లి పిల్లలు క్షేమంగా ఉన్నారు. మమ త బాల్‌రాజ్ దంపతులకు మొదటి సంతానంగా ఒక పాప ఉంది. వీరు నిరుపేద కుటుం బానికి చెందినవారు. వీరి ఆర్థికపరిస్థితి బాగాలేనందున ప్రభు త్వం ఆర్థికంగా ఆదుకోవాలని పిల్లల తల్లిదండ్రులు, మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 6న టిఎస్ఆర్‌జెసి ప్రవేశపరీక్ష

### 59,340 మంది దరఖాస్తులు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల (రెసిడె న్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్- 2023 పరీక్షను ఈ నెల 6న నిర్వహించనున్నారు. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు సొసైటీ కార్యదర్శి రమణకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 59,340 మంది విద్యార్థులు టీఎస్ఆర్‌జేసీ ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నట్టు ఆయన తెలిపారు. సోమవారం నుంచే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

# జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికే సిఎం కప్ క్రీడలు

## ఎపి సిఎం కప్ టోర్నమెంట్ 2023ను డిక్లరేషన్‌తో ప్రారంభించిన క్రీడల మంత్రి ఆర్కె రోజా



**తిరుపతి (క్రీడా), మే 1, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపి సిఎం కప్ టోర్నమెంట్ ఫైనల్స్‌ను తిరుపతి జిల్లాలో జరపడం ఎంతో సంతోషిస్తున్నామని క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్కె రోజా అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎస్వి యూనివర్సిటీ స్టేడియంలో 2023 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏపిసిఎం కప్ టోర్నమెంట్‌ను 1 మే 2023 నుంచి మే 5 వరకు తిరుపతిలో పురుషులు, మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి ఆర్కె రోజా శ్యాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, యువజన సర్వీసులు వాణీ మోహన్, జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి, శ్యాప్ విసి అండ్ ఎండీ హర్ష వర్ధన్, శ్యాప్ డైరెక్టర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. అనంతపురం జిల్లా మొదలు 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు మార్చ్ ఫస్ట్ నిర్వహించగా మంత్రి వందనం స్వీకరించారు. మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున క్రీడా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరగలేదని, ఇది గొప్ప కార్యక్రమం అన్నారు. సుమారు 4900 మంది మహిళా, పురుష క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. తిరుపతి శ్రీ వారి పాదాల చెంత క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు. మనం క్రీడలలో పాల్గొనడం గెలిచేందుకు పోటీ పడాలని, మెడల్ సాధించలేక పోయినా నిరాశ చెందాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, సహకారం అందిస్తుందని, వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులుగా ఎదుగుటకు తోడ్పాటు ఉంటుందని అన్నారు. క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులను ఆల్‌ది బెస్ట్ తెలిపి ఏపిసిఎం కప్ 2023 డిక్లరేషన్‌తో క్రీడలను ప్రారంభించారు. శ్యాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, సంతోషంగా ఉండాలని, స్నేహితులతో సంతోషంగా గడపాలని ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే అందరు క్రీడాకారులకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళీ, ఎస్ఈఆర్డబ్ల్యూ ఎస్ విజయకుమార్, సిఈవో సెట్విన్ మురళి కృష్ణ రెడ్డి, పిడి డిఆర్‌డిఏ జ్యోతి, చీఫ్ కోచ్ సయ్యద్ హుస్సేన్, డిఎంహెచ్‌ఓ శ్రీహరి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు రైతుల ఉసురు తగులుతుంది

## రాష్ట్రంలో 2వేల కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేదు

## వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల



**పాలేరు(ఖమ్మం), ప్రభాతవార్త** అకాల వర్షానికి తడిచి ధాన్యం మొలకలు వస్తున్నా చోద్యం చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల ఉసురు తగిలి తీరుతుందని వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పి ఇప్పటి వరకు రెండు వేల కేంద్రాలు కూడా తెరవలేదని విమర్శించారు. సోమవారం ఖమ్మం రూరల్‌లోని క్యాంపు కార్యాలయంలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ఆమె అనంతరం కూసుమంచి మండలంలోని పాలేరులో పంటను కోల్పోయిన రైతులను పరామర్శించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో బస్తాల్లో నింపిన ధాన్యం తడిసి పోతుందన్నారు. తరుగు పేరుతో పెద్ద దోపిడి జరుగుందని, క్వింటాకు రూ.10 కిలోల తాలు తియ్యడం ఏమిటని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల మీద ఎక్కడ చూసిన ధాన్యం కనిపిస్తుందని, పండించడం వరకు రైతు బాధ్యత అని, రైతు పంటను కొనవల్సిన బాధ్యత సర్కార్‌పై ఉందన్నారు. ఆరుగాలం పంట పండిస్తే రైతుకు భరోసా లేదని, ఇక పొలాల్లోనే అకాల వర్షాలకు ధాన్యం రాలిపోయిందని కేసీఆర్ పాలనలో రైతుకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా వడ్లను అధికారులు కొనుగోలు చేయడం లేదని షర్మిల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రూ.5 వేలు ఇచ్చి పరిహారం ఇవ్వకపోతే ఎలా అని, రైతుల ఉసురు కేసీఆర్‌కు తగులుతుందని షర్మిల తెలిపారు. రాష్ట్రంలో ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని ప్రభుత్వం చెప్పిందని, కనీసం రెండు వేల కేంద్రాలు కూడా తెరవలేదన్నారు. రాష్ట్రంలో ఈ సారి 56 లక్షల ఎకరాల్లో వరి పంట సాగయ్యిందని కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందన్నారు. కానీ ఇప్పటి వరకు కొన్నది కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని, ఇదే ఖమ్మం జిల్లాలో 230 కేంద్రాలు తెరిచాం అని ప్రభుత్వం చెప్పిందని కేవలం 15 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ నత్తనడక సాగుతుందని, కేసీఆర్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, పండగలా ఉన్న వ్యవసాయాన్ని దండగ చేశాడన్నారు. వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనాలని, తరుగు పేరుతోజరుగుతున్న దోపిడిని అరికట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిల అన్నారు.

## ఎ.పి. సాహిత్య అకాడమి డైరెక్టర్‌గా భువనేశ్వరి

**అద్దంకి , మే 1 , ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఆకాడమి డైరెక్టర్‌గా అద్దంకికి చెందిన కొల్లా భువనేశ్వరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ పదవిలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రెండేళ్లపాటు కొనసాగనున్నారు. వైసిపి పార్టీలో చురుకైన మహిళా నాయకురాలుగా నాయకత్వంలో ఉండగా, ఈమెను డైరెక్టర్ పదవి వరించింది. అద్దంకి వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్యకు తన నియామాకానికి సహకరించిన నేపద్యంలో ఆమె ప్రత్యేకంగా చైతన్యకు బోకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈమెతో పాటు మరో ముగ్గురు కూడ డైరెక్టర్‌లుగా వివిధ జిల్లాలకు చెందిన వారు కూడ నియమించబడిన వారిలో వున్నారు. మొత్తం ఈ అకాడమిలో నలుగురిని డైరెక్టర్‌లు నియమించారు.



## కంచి స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎంపి మాగుంట

**ఒంగోలు టౌన్, మే1, ప్రభాతవార్త** విజయయాత్ర సందర్భంగా జొన్నవాడ కామాక్షమ్మ దేవస్థానానికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధిపతి శంకరవిజయేంద్ర సరస్వతి స్వామిని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి దర్శించుకుని దివ్య ఆశీస్సులు తీసుకున్నారు.

## జగన్‌తో యూఎఇ రాయబారి అబ్దుల్‌నాసర్ అల్హాలి భేటీ

**విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను భారత్‌లో యూఏఈ రాయబారి అబ్దుల్‌నాసర్ అల్హాలి కలుసుకున్నారు. ఇరువురు కొద్ది సేపు భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించారు. ఎలాంటి సహాయ, సహకారాలు అందించడానికైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే రాష్ట్రం తరపున సహకరిస్తామని సీఎం జగన్ తెలిపారు. సుశిక్షితులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సుశిక్షితులైన మానవవనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫుడ్‌పార్క్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, టూరిజం, హాస్పిటాలిటీ. గ్రిడ్ హైడ్రోజన్,, పోర్ట్‌లు, పెట్రో కెమికల్స్, మౌలిక సదుపాయాల కల్పన వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి యూఏఈ రాయబారి అబ్దుల్‌నాసర్ అల్హాలి వివరించారు. సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, యూఏఈ రాయబార కార్యలయ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వర్షానికి తడిసిన వైట్‌బర్లి పొగాకు

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి

**హనుమంతునిపాడు, మే1, ప్రభాతవార్త** అకాల వర్షాల వల్ల మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు తీవ్ర నష్టం తెచ్చింది. ఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశారు. పంట ఇంటికి వచ్చిందనుకున్న తరుణంలో మాయదారి వర్షం మా కడుపు మీద కొట్టిందని రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీ కనకవారిపల్లి గ్రామానికి చెందిన వెలుగోటి శ్రీనివాసులురెడ్డి అనే రైతు ఐదు ఎకరాల్లో వైట్‌బర్లి పొగాకు సాగు చేశారు. ఈదుర గాలులతో కురిసిన అకాల వర్షానికి పై కప్పు లేచిపోయి వైట్‌బర్లి పొగాకు మొత్తం తడిచి ముద్ద అయిపోయింది. ప్రభుత్వ పరంగా తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు. మొత్తం మీద ఈ వర్షం ఈదుర గాలులతో రైతులను కుంగదీసింది.

## 12 నుంచి కామన్ పిజి ప్రవేశపరీక్ష దరఖాస్తులు

### నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2023కు మే 12 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తెలిపారు. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి వివిధ యూనివర్సిటీల వీసీలు విడుదల చేశారు. మే 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 11 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 18 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ చివరి వారంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఆరోతేదీ వరకు ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఎడ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023కి దరఖాస్తు చేసు కోవడానికి తుది గడువును మరోసారి పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మే 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఎడ్‌సెట్- 2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఎ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 25 వరకు, తరువాత మే 1 వరకు ఉన్న అవకాశాన్ని 6వ తేదీ వరకు పొడిగించినట్టు కన్వీనర్ తెలిపారు. డిగ్రీ ఫైనల్ సెమిస్టర్, ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసిన వారు ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని కన్వీనర్ సూచించారు. ఇప్పటి వరకు ఎడ్‌సెట్-2023కి 22వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అయితే ఎడ్‌సెట్ ధరఖాస్తులు 9 పట్టణాల్లో ఎక్కువ సంఖ్యలో రావడంతో ఆయా పట్టణాల్లోని సెంటర్లను బ్లాక్ చేసినట్టు అధికారులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణే లక్ష్యం: ఎపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మయ్య

**గుంటూరు, మే 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణే అంతిమ లక్ష్య సాధనగా న్యాయపరమైన పోరాటాలకు మాదిగ, మాదిగ ఉపకులస్థులు సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగి పిలుపునిచ్చారు.. గుంటూరు ఎసి కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్‌లో సోమవారం గుంటూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం గుండాల అనంద్ మాదిగ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉసురుపాటి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ఎస్సీ వర్గీకరణతోనే మాది, మాదిగ ఉపకులాలకు సమాన వాటా దక్కుతుందనే బలమైన అకాంక్షతో 29 ఏళ్ల నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేపడుతోందని అన్నారు.. వర్గీకరణ న్యాయపరమైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన అనే కమిషన్లు ఇప్పటికే తెలియజెప్పాయని అన్నారు.. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటం వల్లే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలగటం లేదని విమర్శించారు.. సుదీర్ఘకాలంగా అనే ఉద్యమాలతో ఎమ్మార్పీఎస్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమిస్తూనే, మరోవైపు కోర్టులోని న్యాయపరమైన అడ్డంకులను తొలగించేందుకు పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. అందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎమ్మార్పీఎస్ న్యాయపరమైన ఎసీన వర్గీకరణ పోరాటానికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు షాలెం రాజు మాదిగ, దాసరి నాగేశ్వరరావుమాదిగ, వేటూరి విజయకుమార్ మాదిగ, గుంటూరు, పల్నాడు జిల్లాల కన్వీనర్లు కారసాల రమేష్ మాదిగ, పేరుపోగు రామయ్యమాదిగ, ఇన్‌చార్జి కోట సుబ్బు మాదిగ, సిటీ అధ్యక్షుడు అరుణ్, ఎలీషా, నగేష్, వీరయ్య, సాగర్, జార్జి, రమేష్ పొన్నిగంటి, కృష్ణాజిల్లాలో కన్వీనర్ మానుకొండ శ్రీధర్ మాదిగ, ఎర్రగుంట్ల రాజు, గుంటూరు-1 నేత గోపి, మహిళా నేతలు, ప్రశాంతికుమారి, అరుణారెడ్డి, వివిధ నియోజకవర్గాలు, మండలాల పార్టీ ఇన్‌చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి-కడప మధ్య 12 విద్యుత్ ఎసి బస్సులు

## - జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసి చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 1 ప్రభాతవార్త:** తిరుపతి-కడప మధ్య 12 విద్యుత్ ఏసి బస్సులు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఏపిఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి ఈ బస్సులకు స్థానిక సెంట్రల్ బస్ స్టేషన్ నందు ఆయన చేతుల మీదుగా పూజలు చేసి, అనంతరం పచ్చ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో మొట్టమొదటగా తిరుపతి అలిపిరి డిపోకు 100 విద్యుత్ ఏసి బస్సులను కేటాయించిన విషయం విధితమేనన్నారు. ఇందులో తిరుపతి-తిరుమల మధ్య 50 బస్సులు, తిరుమల-రేణిగుంట ఎయిర్ పోర్ట్ మధ్య 14, తిరుపతి-మదనపల్లి 12, తిరుపతి-నెల్లూరు 12, తిరుపతి-కడప మధ్య 12 బస్సులు కేటాయించామన్నారు. ప్రస్తుతం తిరుపతి-తిరుమల, తిరుమల-రేణిగుంట విమానాశ్రయంకు బస్సులు నడుస్తుండగా, నేడు తిరుపతి-కడప మధ్య ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ బస్సులను ప్రవేశపెట్టడానికి ముఖ్య కారణం.. కాలుష్య నివారణ, ప్రయాణీకులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడానికి, అలాగే ఇంధనం ఖర్చు తగ్గించుకోవడానికి అన్నారు. ఈ విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టిన తరువాత ప్రయాణీకుల నుండి విశేష స్పందన రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తిరుపతి-కడప మధ్య మంగళవారం నుండి 12 బస్సులతో 36 ట్రిప్పులు తిప్పుతామన్నారు. టికెట్ ధర పెద్దలకు 340, పిల్లలకు 260 రూ॥లుగా నిర్ణయించామన్నారు. ఈ బస్సులు తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ నుండి ఉదయం4-30, 5-30, 6-30, 7-00, 7-30, 8-30, 9-30, 10-30, 11-30, మధ్యాహ్నం12-30, 1-30, 2-30, 3-30, సాయంత్రం 4-00, 5-00, 5-30, 6-30, చివరి ట్రిప్పు రాత్రి 7-30 గంటలకు అందుబాటులో ఉంటుదందన్నారు. ఇదే విధంగా కడప నుండి తిరుపతికి ఇవే సమాయాలలో బస్సులు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కడప జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపినాథరెడ్డి, తిరుపతి, కడప జిల్లా ప్రజా రవాణా అధికారులు టి.చెంగల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సిటిఎం ఎం.భాస్కర్, ఇతర అధికారులు, జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయ పిఆర్‌ఓ బి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తాం

## - రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేస్తుంటే స్పందించరా - వైఎస్సార్సీపి, టిడిపి, జనసేన పార్టీలు ఎటువైపో తేల్చు కోవాలి
## - బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎవి.నాగేశ్వరరావు


మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు

**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో** కార్మికులు, కర్షకులు, శ్రామికులు హక్కులు పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం రాబోవు రోజుల్లో ఐక్యంగా ఉద్యమిస్తామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేవశ్వరరావు అన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరాలు, గ్రామాల్లో వాడవాడల సిఐటియు జెండాలు ఎగురవేశారు. అనంతపురం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా కృష్ణకళా మందిరం వరకు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శిలు వెంకటనారాయణ, ముర్తుజా అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం మేడే జరుపుకుంటున్నారని, దేశంలో 100 సంవత్సరాలుగా మేడే జరుపుకుంటున్నామని తెలిపారు. 1923లో మొదటి సారిగా మద్రాస్‌లో ఎం.సింగరవేలు మేడే నిర్వహించారని గుర్తు చేశారు. 8 గంటల పని దినం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలు, స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని దీక్ష బూనే రోజు మేడే అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక సంరక్షణ చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి, ప్రధాన ప్రతిపక్షాలు టిడిపి, జనసేన పార్టీలు కూడా మిన్నకుండి పోవడం నష్టమే అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతోందన్నారు. కరోనా సమయంలో ముందస్తు చర్యలు చేపట్టకుండా లాక్‌డౌన్ విధించిందన్నారు. బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏజి రాజమోహన్, జిల్లా కోశాధికారి గోపాల్, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజు, శ్రీనివాసులు, తిరుమలేష్, ఎర్రిస్వామి, గురురాజు, లక్ష్మీనరసమ్మ, వరలక్ష్మి, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జమున, అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, హమాలీ యూనియన్ నాయకులు బాబు, సుభహాన్, ఆటో యూనియన్ నాయకులు ఆది, నాగరాజు, అజాం, గూడ్స్ షెడ్ హమాలీ యూనియన్ నాయకులు మసూద్, సులేమాన్, సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మన్నిల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులూరులో - రూ.13లక్షలు చోరీ

## చోరీ ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పీ నాగరాజు, సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై ఆంజనేయులు, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్, సీసీఎస్ టీమ్



**సంతనూతలపాడు, మే1, ప్రభాతవార్త** సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలోని కొత్తపేట వద్ద ఆదివారం అర్ధరాత్రి వేళల్లో గడ్డం వీరయ్య గృహంలో బీరువాలో, అరమారలో ఉంచిన రూ.13లక్షల నగదు చోరీ జరిగింది. కాగా దీనిపై వీరయ్య సతీమణి నాగవల్లి సంతనూతలపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డం వీరయ్య అదే గ్రామానికి చెందిన తన మిత్రుడు చెన్నారెడ్డి సింగారెడ్డితో కలిసి పొటేలు వ్యాపారం చేస్తూ అందు నిమిత్తం విక్రయించిన రూ.13లక్షలనువీరయ్య ఇంట్లో భద్రపరిచారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన భాస్కరరావుకు వీరు పది రోజుల క్రితం పొటేళ్లను విక్రయించిగా సదరు వ్యక్తి వీరికి రూ.13లక్షలు అందజేశారు. ఆదివారం రాత్రి భారీ వర్షం, పిడుగు, గాలి కారణంగా కరెంట్ పోవడంతో వీరయ్య సతీమణి నాగవల్లిలు తన భామర్ది అనుమోలు సురేష్ ఇంటికి వెళ్లారు. కాగా నాగవల్లి తన పుటింటిలో నిద్రించగా వీరయ్య నిద్ర పట్టలేదని ఆదివారం రాత్రి తన ఇంటి ముందు మంచం వేసుకుని పనుకున్నారు. కాగా ఇంటి తాళాలను దిండుకింద పెట్టుకుని నిద్రపోయాడు. కొంత సేపటికి మరలా వీరయ్య తన బామర్ది ఇంటికి వెళ్ళారు. ఈ క్రమంలో దిండు కింద ఉంచిన ఇంటి తాళాలను మరచిపోయారని పోలీసులకు తెలిపారు. సోమవారం వేకువజామున వీరయ్య భార్య నాగవల్లి ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు, బీరువా తలుపులు తెరచి ఉండి అందులో రూ.13లక్షలు పోయినట్లు ఈ మేరకు గుర్తించుకుని సదరు సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ట్రైనీ ఐపీఎస్ అంకిత స్వర్ణ మహవీర్, ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ వి.శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎస్సై వి.ఆంజనేయులు, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్, టీసీఎస్ బృందం చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అంతే కాకుండా చోరీపై వారు వీరయ్య సతీమణి నాగవల్లి వీరయ్య మిత్రుడు సింగారెడ్డిని స్థానిక గ్రామస్తులు క్షుణ్ణంగా విచారించారు. దీనిపై ఎస్సై వి.ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే చోరీపై పోలీసు బృందం ముమ్మరంగా ఎంక్వైరీ చేపట్టారు.

చోరీకి గురైన నగదు బాధితుల గృహంలోనే లభ్యం:
ఇదిలా ఉండగా గడ్డం వీరయ్య గృహంలో చోరీకి గురైన రూ.13లక్షల సొమ్ము సదరు అతని ఇంటిలోనే లభ్యమైనట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వీరయ్య మిత్రుడు సింగారెడ్డికి పొటేళ్ల అమ్మకంలో సగం డబ్బు రూ.6.50లక్షలు ఎగగొట్టేందుకు గాను బాధితుడు ఈ నాటకం ఆడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# అరటి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## - గొందిరెడ్డిపల్లిలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో:** అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు మండల పరిధిలోని గొందిరెడ్డి పల్లి గ్రామంలో అరటితోట దెబ్బతిన్న రైతు ఎర్రగుంట నాగిరెడ్డి వ్యవసాయ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ఎకరాకు 10,000 చొప్పున 7.5 ఎకరాలకు ఎమ్మెల్యే సొంతగా తక్షణ సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే కార్మికులకు న్యాయం

## - సంక్షేమ పథకాలు ఎత్తేసి.. ఉపాధి లేకుండా చేశారు
## మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీతోనే కార్మిక లోకానికి న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మే డే సందర్భంగా కార్మిక లోకానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో పరిటాల రవీంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వారి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్మికులకు ఏ కష్టం ఉన్నా స్పందించే వారన్నారు. గతంలో మేడే వచ్చిందంటే ఎంతో సందడి చేసుకునే వారని, కానీ ఈ ప్రభుత్వంలో కార్మికుల కళ్లల్లో ఆనందం కనిపించడం లేదన్నారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోయి ప్రభుత్వం నుంచి సంక్షేమం అందక వారి కుటుంబాలలో దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక కొరత వలన భవన నిర్మాణ రంగంతోపాటు అనుబంధ రంగాల కార్మికులు ఉపాధికోల్పోయారన్నారు. మరోవైపు గతంలోకార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే బీమా అందేదని, అలాగే వారి కుటుంబాల్లో వివాహాలు జరిగితే ఆర్థిక సాయం కూడా ఇచ్చేవారన్నారు. కానీ ఇప్పుడు అలాంటి పథకాలేవి లేవన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్‌కు 140 సీట్లు ఖాయం

## ఎపిలో జగన్ పాలన హింసాత్మకం - పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు


బాలాజీ నివాసంలో పిసిసి అధ్యక్షున్ని కలిసిన నాయకులు

**హిందూపురం, మే 1 ప్రభాతవార్త** ప్రస్తుతం జరుగుతున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 140 సీట్లు గెలుచుకుని అధికారం కైవశం చేసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జోస్యం చెప్పారు. ఆయన కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళుతూ మార్గమధ్యంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంకు వచ్చారు. ఆ పార్టీ స్థానిక సీనియర్‌నేత బాలాజీమనోహర్ నివాసంలో అల్పాహారవిందు స్వీకరించారు. తదుపరి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు ఆనుకుని వున్న 12 జిల్లాల్లో తెలుగువారి ప్రాబల్యం ఎక్కువగా వుందని ఇక్కడ ఏపి నుండి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పారు. తాను కూడా సీనియర్ నాయకులు రఘువీరారెడ్డితో కలిసి ఈ నెల 8వతేదీ వరకు ప్రచారంలో పాల్గొంటానన్నారు. అదేవిధంగా హిందూపురం నాయకులు కూడా వివిధ చోట్ల ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన హింసాత్మకంగా సాగుతోందని విమర్శించారు. అప్రజాస్వామికం, శాంతియుతంగా పోరాటాలు చేస్తే వారిపై దాడులు చేయడం, ప్రతిపక్షాలను అణిచివేయాలనుకోవడం దారుణమన్నారు. ఏపిలో కాంట్రాక్టర్లకు బిల్లులు రావాలంటే ప్రభుత్వానికి 40 శాతం పర్సంటేజీలు ఇవ్వకపోతే బిల్లులుకాని దుస్థితి నెలకొందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అన్ని ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల విజయవాడలో కాంగ్రెస్ అధ్యర్యంలో జరిగిన బహిరంగసభకు ప్రజల నుండి అనూహ్యమద్దతు వచ్చిందన్నారు. ప్రజల్లో నిశ్శబ్ద విప్లవం వస్తోందన్నారు. 2024 తరువాత 2029 ఎన్నికలలోపు ఏపిలో వైసిపి, టిడిపి, జనసేనలో ఏదో ఒక పార్టీ మాత్రమే వుంటుందని మిగిలినవి వుండవన్నారు. ఆ మూడు పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం రానుందని గతంలో కాంగ్రెస్ హామి ఇచ్చిన విధంగా ఏపికి ప్రత్యేకహోదా, వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు అన్ని పార్టీలు అనుకూలమేనని లేఖలు ఇచ్చినప్పటికి తాము ఆనాడు అధికారంలో వున్నందున విభజనకు కాంగ్రెసే కారణమన్న నిందను ప్రజలు మోపారని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు కోటా సత్యం, కెటి శ్రీధర్, ఆదిమూర్తి, రవూఫ్, అమానుల్లా, యూనుస్, జమీల్, రామాంజినేయులు, పెనుకొండ నరసింహులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

# వర్సిటీలో మినీ మేనేజ్‌మెంట్ మీట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే1, ప్రభాతవార్త:** ఈనెల 4,5,6 తేదీలలో మినీ మేనేజ్‌మెంట్ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య ఆర్ .శివరాం ప్రసాద్ తెలిపారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ మీట్‌కు సంబందించిన పోస్టర్‌ను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ మీట్‌లో వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో ఉన్న ఎంబిఏ, ఎంకాం, ఎంహెచ్ఆర్ఎం, ఎంబిఏ (ఐబి), ఎంబిఏ (హెచ్ఎ)లతో పాటు అనుబంద కళాశాలలకు చెందిన మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపరాణి, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, తులసీదాసు, టూరిజం విభాగాధిపతి పూర్ణచంద్రరావు, అధ్యాపకులు డాక్టర్ రత్నకిషోర్, డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ కనకదుర్గ, అతిధి అధ్యాపకులు డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య బ్రమ్మాంగారి రథోత్సవం



**బ్రమ్మాంగారి మఠం, మే 01 ప్రభాతవార్త :** భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞానం రచించి జనులను జాగృతపరిచిన మహా యోగి శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ సంవత్సరం ఆరాధన గురుపూజ మహోత్సవాలను ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవాల సందర్భంగా ఐదవ రోజు సోమవారం అశేష భక్త జనం మధ్య బ్రమ్మాంగారి రథోత్సవం కన్నుల పండువగా శోభాయమానంగా ముందుకు కదిలింది. ముందుగా బ్రమ్మ రథానికి పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి, వీరంభట్లయ్య, వీరభద్రయ్య, దత్తాత్రేయ, గోవిందుస్వామి, ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి శివకుమార స్వామి మరియు ఆర్డీవో వెంకట రమణ, శాసన సభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి పూజలు నిర్వహించి బ్రమ్మ రథాన్ని ముందుకు కదిలించారు. బ్రమ్మరథం కదిలినప్పటి నుండి జై వీరబ్రహ్మం జై గోవిందమాంబ జై అంటూ నినాదాలతో మఠం పుర వీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ సాగిన బ్రమ్మరథం గుడి దగ్గరికి చేరుకోవడంతో భక్తులు పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. బ్రమ్మాంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలకు డిఎస్పీ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో సీఐ నరేంద్ర రెడ్డి, ఎస్ఐ విద్యా సాగర్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం అందించిన సేవలు అభినందనీయం అని వారికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్యా చారి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ ఉత్సవాలలో ఎస్ఐ విద్యా సాగర్ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బ్రమ్మ రథం కార్యక్రమంలో జడ్పీటీసి రామగోవిందరెడ్డి, ఎంపీపి వీరనారాయణ రెడ్డి, తహసీల్దారు ఈశ్వరయ్య, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, పంచాయతీ సెక్రటరి సురేష్ బాబు తదితర శాఖల అధికారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి విశ్వవ్యాప్తం - అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

## వేడుకల్లో ఎపి ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారుడు ఎం.జ్ఞానేంద్రరెడ్డి

**సచివాలయం. మే 1. ప్రభాతవార్త.** సింగపూర్ తెలుగు సమాజం అధ్వర్యంలో 01-05-2023న సింగపూర్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారులు ఎం.జ్ఞానేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ సింగపూర్ తెలుగు సమాజం చేస్తున్న అనేక విశిష్ట సేవలను ఆయన గుర్తు చేశారు. తెలుగు సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడంలో సింగపూర్ తెలుగు సమాజం ఒక వారధిలా పనిచేస్తు అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదని, శ్రమ దోపిడిని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే అన్నారు. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా అమెరికా, యూరప్ దేశాలల్లో అనేక భారీ పరిశ్రమలులు స్థాపించారని, ఆ పరిశ్రమల్లో గాలి, వెలుతురు, కనీస సౌకర్యాలు లేకుండా రోజుకు 16 నుండి 18 గంటల పాటు కార్మికులతో పని చేయించుకునేవారని, దీనిని నిరసిస్తూ 1886 మేలో చికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు బీజం వేసిందన్నారు. క్రమంగా జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరిందన్నారు.

వెట్టిచాకిరి మేం చేయలేం అంటూ ఎదురించి పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదించి కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయడం వలనే ఈ రోజు ప్రతి కార్మికుడు 8 గంటలు పనిచేసి, మిగితా సమయం విశ్రాంతి పొందుతున్నారని, ఇది కార్మికులు సాధించిన విజయం అన్నారు. దీనిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కార్మికులు చేసిన త్యాగాలను స్మరించుకొంటూ మే 1వ తేదిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటున్నామని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మికులకు అందచేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి మరియు రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి సింగపూర్లో ఉన్న తెలుగు ప్రజలకు, పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ప్రజా గాయకులు మరియు శాసనమండలి సభ్యులు జి.వెంకన్న, సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మరెడ్డి మరియు మాజీ అధ్యక్షులు కోటిరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 'కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం'

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి

**సచివాలయం, మే1, ప్రభాతవార్త:** మే 10వ తేదీన కర్నాటక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు వంటివి అక్రమ రవాణా చేయకుండా నియంత్రించేందుకు మొత్తం 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. సోమవారం ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ సహచర కమీషనర్లు గోయల్, పాండేలతో కలిసి కర్నాటక రాష్ట్రంతో సరిహద్దు కలిగిన కర్నాటక సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, గోవా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఛీఫ్ సెక్రటరీ, డీజీపీ, సీఈవో ఇతర సీనియర్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంతో సరిహద్దు కలిగిన జిల్లాల్లో పోలీస్, ఎక్సైజ్, వాణిజ్య, పన్నులు, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు సిబ్బందితో కూడిన 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకూ 3వేల 8 లీటర్ల అక్రమ ఐఎంఎఫ్ఎల్ లిక్కర్‌ను, ఒక్కొక్కటి 90 మిల్లీ లీటర్లు కలిగిన 444 టెట్రా ప్యాక్‌లను, రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆయా చెక్ పోస్టులలో నిరంతరం నిఘా పెట్టామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరిష్ కుమార్ గుప్తా, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి ఆర్కే మీనా, ఎస్ఈబి డైరెక్టర్ రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శం.. సచివాలయ వ్యవస్థ - రూ.4కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి

**పులివెందుల రూరల్, మే 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం వేముల మండలంలోని మీదిపెంట్ల పంచాయతీ పరిధిలోని భూమయ్యగారిపల్లెలో రూ.4కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, వేముల మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టరు శివక్రిష్ణారెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవితో కలిసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నాటి ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో దానికి కట్టుబడి బాధ్యతలు చేపట్టిన వెంటనే వందశాతం హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. సచివాలయ ఉద్యోగుల ఎంపికలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్రంలో 36వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.3కోట్లతో నిర్మించిన సాయిబాబా కల్యాణ మండపాన్ని వారు ప్రారంభించారు. అంతకుముందు జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా, అంకాలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, భూమయ్యగారిపల్లె, మీదిపెంట్ల గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజారెడ్డి, మండల పరిశీలకులు రామలింగారెడ్డి, వైకాపా నాయకుడు చల్లా వెంకట నారాయణ, యువ నాయకులు నాగేళ్ల పవన్ విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రవీంద్ర, వంశీ, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మరకా మల్లారెడ్డి యాదవ్, సర్పంచి వేమయ్య, మాజీ సర్పంచి నాగిరెడ్డి యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, డీఈ రవీంద్ర, ఏఈలు అబ్దుల్లా, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ - ఎ ++ గుర్తింపు




**గండేపల్లి, మే 01, (ప్రభాతవార్త ):** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ వద్ద గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అటానమస్‌కు నాక్ -ఎ++ గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ కళాశాలలో గల ల్యాబ్, లైబ్రరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు 3.60 స్కోర్‌తో నాక్ ఎ++ను గుర్తింపు లభించినట్లు సతీష్‌రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యా సంస్థల, యూనివర్సిటీల యొక్క క్వాలిటీ స్టేటస్, కరిక్యులం, టీచింగ్, లెర్నింగ్, ప్రాసెస్, ఫ్యాకల్టీ రీసర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరుల తదితర అంశాలకు ప్రాధాన్యత క్రమంలో ప్రమాణాలుగా తీసుకుని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, డీన్‌లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ జి.సురేష్, డాక్టర్ కెవిఎస్ రామచంద్ర మూర్తి, డాక్టర్ టి.నరేంద్రుడు, ప్రో.జె. పవన్, ప్రో.జె.డి.వెంకటేష్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో టిడిపి నిరసన

## పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట

## అక్రమాలకు అడ్డాగా వైఎస్సార్సీ పాలన: నసీర్ ధ్వజం

**గుంటూరు, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అక్రమాలకు అడ్డాగా జగన్ ప్రభుత్వపాలన సాగుతోందని గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ విమర్శించారు.. తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పిలుపు మేరకు సోమవారం గుంటూరు 'తూర్పు' నియోజకవర్గంలో స్థానిక బస్టాండ్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా 'జగనాసుర అవినీతి సిఎం' పేరిట గడ్డిబొమ్మను దహనం చేసే యత్నంలో పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.. ఈ ఘటనలో కార్యకర్తలకు స్వల్పగాయాలయ్యాయి. నసీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రాక్షస పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. సిఎం జగన్ పాలనలో అవినీతి అక్రమాలు, దోపిడీలు, మాదకద్రవ్యాలు, ఇసుక మాఫియా, భూ కబ్జాలు, ఇలా అనేక అరాచక శక్తులను వైకాపా ప్రభుత్వం పోషిస్తోందని దుయ్యబట్టారు.. సైకో పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.. ప్రజలకు ఈ రాక్షస పాలన నుంచి విముక్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా గుంటూరు సిటీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సొపాటి రత్నం, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మహంకాళి నరసింహారావు, బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు పటాన్ జమీర్, ఎంఇ హుస్సేన్, ఆఫీజ్, అఫ్రోజ్, గుడిమెట్ల దయారత్నం, గుడిపల్లి వాణి, విజయలక్ష్మి, మల్లికా, వంగర ఏడుకొండు, మాదాసు మురళి, కొండెపు శేఖర్, ఎర్రగుంట్ల ఆనంద్, గుడిపల్లి నవీన్, తాడివాక సుబ్బారావు, రాచకొండ లక్ష్మయ్య, రహమాన్, మాజీ కార్పొరేటర్ బాషి తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఫోటో లుక్: అషూరెడ్డి

## 'రామబాణం' గ్యారెంటీ హిట్: గోపీచంద్

లక్ష్యం, లౌక్యం వంటి హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత మంచి కథను అందించిన భూపతిరాజాగారికి ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుందన్నారు. ఈ కథను వాసు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. మా గత చిత్ర లక్ష్యం, లౌక్యం మాదిరిగానే ఎంటం టైన్‌మెంట్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. డింపుల్ హాయతి బాగా చేసిందని, ఆమెకు మంచి



భవిష్యత్ ఉంటుందన్నారు. ఖుష్బుగారితో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఈసంస్థ నిర్మాతలు, హీరో ఎపుడూ పాజిటివ్‌గా ఉంటారని అన్నారు. భూపతిరాజాగారు మంచి కథను అందించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో మంచి విజయం దక్కాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హాయతి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, రచయిత, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు మారుతి, దర్శకుడు సంపత్‌నంది, నటుడు ఆలీ, సప్తగిరి, భూపతిరాజా, స్క్రీన్ ప్లే రచయిత అబ్బూరి రవి, రచయిత మధు, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, గీత రచయిత భాస్కరభట్ల మాట్లాడారు.

## 'బలగం' సంగీత దర్శకుడికి ఫాల్కే పురస్కారం



సూపర్‌డూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సినిమా బలగం.. బంధాలు, బంధుత్వాల గురించి మనసులను తాకి మరీ చెప్పిన చిత్రమిది.. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు.. హర్షిత్‌రెడ్డి, హన్షిత ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈసినిమాను సమర్పిం చారు. కుటుంబ కథాచిత్రంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలంగాణ ఆత్మ, తెలంగాణ సంస్కృతి, తెలంగాణలో బంధాలు, బంధుత్వాలు, విలువలు మట్టివాసనను చెప్పిన బలగం చిత్రాన్ని ఎన్నో అవార్డులు వచ్చాయి.. తాజాగా 13వ దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమా పేరు మార్మోగుతోంది.. బలగం సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోకు ఉత్తమ సంగీత దర్శకుడిగా ఈవేదిక మీద అవార్డు దక్కింది. టీమ్‌తోపాటు నిర్మాత హర్షిత్‌రెడ్డి కూడ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దాదాపు 780పైగా సినిమాలు ఈపోటీలో పాల్గొన్నాయి. 81 దేశాల నుంచి సంగీత దర్శఉకలు పోటీపడ్డారు. బలగం సంగీత దర్శకుడు బీమ్స్‌ను వరించింది.. ప్రియదర్శి పులికొండ హీరోగా నటించారు.. కావ్య కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..

## 'విమానం'లో అనసూయ లుక్

విలక్షణ నటుడు దర్శక, రచయిత సముద్రఖని ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం 'విమానం'.. అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా భార్య లేకపోయినా కొడుకుని అల్లారు ముద్దుగా పెంచే తండ్రి వీరయ్య పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం ఆ కుమారుడి విమానం ఎక్కాలన్న కోరిక చుట్టూ సినిమా సాగుతుంది.. ఈచిత్రంలో అనసూయ భరధ్వాజ్ పాత్ర ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది. తాజాగా విమానం చిత్రం మేకర్స్ మేడే సందర్భంగా అనసూయ భరద్వాజ్ లుక్‌తోకూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో అనసూయ చీర ధరించి కన్పించింది.. ఈ లుక్‌న చూస్తుంటే ఆమెపాత్ర ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రం జూనన 9న విడుదల కాబోతోందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



## బాలకృష్ణ సినిమాతోనే మోక్షజ్ఞ అరంగేట్రం

'నందమూరి' నట వారసుడు మోక్షజ్ఞ. ఎంట్రీ కోసం అభిమానులలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే విదేశాల్లో నటన పై కోర్సులు చేస్తున్నారట ఆయన.. కాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి ముహూర్తం కుదిరిందని టాక్.. ఈచిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు అంటున్నారు.. ఈచిత్రంలో మోక్షజ్ఞ మెయిర్ లీడ్ కాద.. త్వరలో బాలయ్య తో బోయపాటి శ్రీను చేయబోయే సినిమా నవంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. అఖండ2గా రాబోతున్న ఈచిత్రంలో మోక్షజ్ఞకు కూడ స్పెషల్ రోల్ రాశారని తెలిసింది. బోయపాటితో అయితేనే మోక్షజ్ఞ ఎంట్రీ ఓ రేంజ్‌లో ఉంటుందని బాలకృష్ణ భావిస్తున్నారని తెలిసింది.. అదే జరిగితే ఫ్యాన్స్‌కు పండగే ఇది.. మరో వైపు బాలయ్య సినిమాతోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటే బాగుంటుందని నందమూరి ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తంచేస్తూ ఆనందంలోఉన్నారు.



## 'మోసగాళ్లకు మోసగాడు' రీరిలీజ్

సూపర్‌స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకుని మే 31న అభిమానుల కోరిక మేరకు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని మళ్లీ విడుదల చేస్తున్నామని ప్రముఖనిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలిపారు.. పద్మాలయ సంస్థకు పునాది మోసగాళ్లకు మోసగాడు.. చిత్రం... ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకుఎప్పటికీ గుర్తుండిపోయేలా చిత్రం అన్నారు. అభిమానుల కోరిక మేకరకు కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని మే 31న ఈచిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్లీ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈమేరకు సోమవారం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఆ రోజుల్లో ఈసినిమాను తీయటానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్‌గారే అన్నారు. అయన ఎన్ఎటి ద్వారా ఎన్నో విజయవంతంమై చిత్రాలు తీశారన్నారు. మనం కూడ సంస్థను



స్థాపించి చిత్రాలు తీయాలనే కోరికతో స్థాపించబడ్డ సంస్థ పద్మాలయ అన్నారు. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, చిత్రాలు జూబ్లీలు ఆడాయన్నారు. కృష్ణగారి జయంతి సందర్భంగా మే31న మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఎంచుకోవటానికి కారణం కృష్ణగారి అభిమానులు అన్నారు. మళ్లీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారని తెలిపారు.. అభిమానుల కోరిక మేరకు కృష్ణగారికి ఘనమైన నివాళిగా ఈచిత్రాన్ని మళ్లీ విడుదల చేయనున్నామని తెలిపారు.. అదే విధంగా కృష్ణగారు నటించిన అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్లు పూర్తయిందన్నారు. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## రాజ్‌తరుణ్ 'పురుషోత్తముడు'

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే రోజున ఘనంగా ప్రారంభించారు.. రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబైకు చెందిన హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, స్వామినాయుడు, రాజా రవీంద్ర, సూర్యకిరణ్, చేతన్ చీను, దాసరి కిరణ్‌కుమార్, మధు మాదాసు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకుడు రామ్ బీమన మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత సమయం తీసుకుని మంచి స్పాన్ ఉన్న




కథను రాసుకున్నానని తెలిపారు. ఆకతాయి చిత్రం తర్వాత చేస్తున్న సినిమా మంచి కథ కుదిరిందన్నారు. ముంబైలో సెటిల్ అయిన తెలుగువారైన నిర్మాత రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నేను చెప్పిన కథను విని మన మూలాలను మర్చిపోకుండా కథను అంగీకరించా రన్నారు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, రాజమండ్రి, కేరళలో ఓ పాటను విదేశాల్లో తీయబోతున్నామని తెలిపారు జూన్ 1 నుంచి రెగ్యులర్ సూటింగ్ జరుగుతుందని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, దర్శకుడు కథ చెప్పగానే కొత్తగా అన్పించిందన్నారు. చక్కటి ఫ్యామిలీ డ్రామా, అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, నిర్మాత రమేష్ తేజావత్, మరో నిర్మాత ప్రకాష్ తేజావత్, హీరోయిన్ హాసిని, సినిమాటోగ్రాఫర్ పిజి విందా మాట్లాడారు.

## 'మామా మశ్చీంద్ర' ఫస్ట్ సింగిల్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్ర. లో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా మొదటి సింగిల్ 'గాలుల్లోన...' లిరికల్ వీడియోను మే 4న విడుదల చేయను న్నారు. చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తు న్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సుధీర్‌బాబు, దుర్గా, డిజే గెటప్స్‌లో కన్పించారు.. మిర్నాలిని రవి డీజే వైపుచూస్తూ ఉండగా, ఈషారెబ్బా చేతిలో బర్గర్ పట్టుకున్న దుర్గాతో సెల్ఫీ తీసుకుంటుంది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.



## 'భోళాశంకర్' వింటేజ్ మాస్ లుక్

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, అనిల్ సుంకర మెగా మాసివ్ మూవీ భోళాశంకర్. నుంచి చిరంజీవి వింటేజ్ లుక్ పోస్టర్లను తాజాగా విడుదల చేశారు... మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై అక్టేస్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిచేశారు. దీంతో 80శాతం షూటింగ్ పూర్తయింది... మేడే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కన్పించే మూడు కొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీడ్రైవర్‌గా కన్పిస్తున్నారు.. ఓ పోస్టర్‌లో టీ




టైమ్‌ని ఆస్వాదిస్తూ కన్పించారు. చార్మింగ్ స్టైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు మెగాస్టార్.. చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్, వెన్నెల కిశోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ కోల్‌కతాలో ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత చిరంజీవి తమన్నాపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు.. మహతి స్వరసాగతర్ రాకింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్ క్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తారు. దీంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు యాక్షన్ సముపాళ్లలో ఉండనున్నాయి..తమన్నా హీరోయిన్‌గా, కీర్తిసురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తున్నారు.. సుశాంత్ ఈసినిమాలో లవర్‌బాయ్ పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## శరవేగంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' పనులు



గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం చేతులు కలిపారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్ర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైంది.. పది రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన ఎడిటింగ్ పనులు కూడ ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదలవ్వటం విశేషం..పవన్, హరీశ్‌శంకర్ కలయిలో గబ్బర్‌సింగ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే.. కాగా ఉస్తాద్ భగత్‌సింగ్ మ్యూజిక్ సిట్టింగ్స్ మొదలయ్యాయని తెలుపుతూ మేకర్స్ తాజాగా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో దేవిశ్రీ, హరీశ్‌శంకర్ ఎంతో హుషారుగా కన్పించారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామి మేకర్స్ తెలిపారు.

## 'సెల్ఫిష్' కోసం కొత్తగా ప్రయత్నిస్తున్నాం: దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌తో రాబోతున్నారు. పోస్టర్‌లో ఆశిష్ మాస్ క్యారెక్టర్, నిర్లక్ష్య ధోరణి వైఖరిని మనం ఇప్పటికే చూశాం.. సోమవారం ఫస్ట్‌సింగిల్‌ను లాంచ్ చేశారు. ఇది హీరో పాత్ర తాలూకా మరోకోణం చూపుతుంది.. ఇది సెల్ఫిష్ దిల్ కా ఫస్ట్ బీట్ ,..దిల్ ఖుష్ అనే పాటలో హీరోయిన్ పాత్ర పోషించిన ఇవానాని ఆరాధించే హీరో ఆనం దాన్ని



ప్రజెంట్ చేస్తుంది. పాటను తెలుగు, హిందీ పదాల అందమైన అల్లికతో రామజోగయ్య శాస్త్రి రాశారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరూ కష్టపడి మంచి సాంగ్ చేశారన్నారు. కొత్తదనంతో తీసిన చిత్రాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయన్నారు. కొత్తదనం లేకపోతే చూడటానికి ప్రేక్షకులు రెడీగా లేరన్నారు..ఆశిష్, విశాల్ కాశీ, రామజోగయ్యశాస్త్రి మాట్లాడారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

## లవ్, సైకలాజికల్ థ్రిల్లర్ 'అన్వేషి'

ఓ యువకుడు డిటెక్టివ్ అవ్వాలనుకుంటాడు. అదే సమయంలో ప్రేమలో పడతాడు.. నచ్చిన అమ్మా యితో సంతోషంగా ఉంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది..మా కథకు ఉన్న సంబంధం ఏంటినేది తెలియాలంటే అన్వేషి సినిమా చూడాల్సిందే అంటున్నారు నిర్మాత టి.గణపతిరెడ్డి.. విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరో యిన్లుగా రూపొందుతున్న లవ్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్ అన్వేషి... రుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్ సోమవారంప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు.



# వేసవిలో రీహైడ్రేట్ అవ్వాలంటే..



వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్ని పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటికెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి అవేంటంటే...

**నీళ్లు ...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ..** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెమన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటి నిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు కూరగాయలు..** కొన్ని పండ్లు, కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందుచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ ...** సమస్య ఎక్కువై వాంతులు విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులో ఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలెట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ❑

# రోబోటిక్స్‌తో ప్రయోగాత్మక పాఠాలు

చెవులతో విన్న దాని కంటే కళ్లతో చూసిందే మనకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పిల్లలూ చిన్నతనం నుంచే ఇలాంటి ప్రయోగాత్మక పద్ధతుల్లో పాఠాలు వింటే ఆ కాన్సెప్ట్‌ను ఇక వారు మర్చి పోయే ప్రసక్తే ఉండదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగాత్మకంగా పిల్లలకు పాఠాలు చెబుతున్నారు చెన్నైకి చెందిన ఇద్దరు అక్క చెల్లెళ్లు అదితి, దీప్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల ప్రాతినిధ్యం పెంచడానికి. పాఠశాల దశ నుంచే బాలికల్లో ఈ దిశగా ఆసక్తి రేకెత్తించేందుకు ఏకంగా ఓ సంస్థనే నెలకొల్పారు. ఈ వేదికగా అక్కడి స్కూళ్లలో విభిన్న బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది బాలికల ఉన్నత భవిత కోసం పాటు పడుతున్నారీ సోదరీమణులు. ఇంటా, బయటా టెక్నాలజీని వేదికగా చేసుకుంటే అమ్మాయిలు తమ సమస్యల్ని పరిష్కరించుకోవడం సులభమవు తుందంటోన్న ఈ టెకీ సిస్టర్స్ గురించి తెలుసుకుందాం.

పైకి విసిరిన బంతి తిరిగి కిందే ఎందుకు పడుతుంది? నీళ్లు పల్లానికే ఎందుకు ప్రవహిస్తాయి? విమానం ఆకాశంలో ఎలా ఎగరగలుగు తుంది? మనలో చాలామందికి చిన్న వయసులో ఇలాంటి ప్రశ్నలు తలెత్తే ఉంటాయి. వీటికి వివరణాత్మక సాధానం తప్ప ప్రయోగాత్మక సమాధానం దొరికింది మనలో చాల తక్కువ మందికే అని చెప్పచ్చు. కానీ తన తండ్రి ప్రోత్సాహంతో అదితి దీప్తి మాత్రం ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు ప్రయోగాత్మకంగా సమాధానం తెలుసు కోగలిగారు. తద్వారా విషయమ పరిజ్ఞానమే కాదు. శాస్త్ర సాంకేతికత పైనా పట్టు పెంచుకోగలిగారు.

**ఆ చర్చలే బీజం వేశాయి!** ఎంచుకున్న కెరీర్‌లో రాణించాలంటే పాఠశాల దశలోనే దానికి సంబంధించిన బీజం పడాలంటు న్నారు అదితి, దీప్తి. చిన్న వయసులో ఏ సందేహమొచ్చినా నాన్న మాకు ప్రయోగాత్మకంగా వివరించేవారు. ఇక వారాంతాల్లో పత్రికల్లో వచ్చిన వార్తల గురించి మరింత లోతుగా చర్చించే వాళ్లం దీనివల్ల చుట్టూ ఉన్న ప్రపంచం గురించి సమగ్ర అవగాహన ఏర్పడింది. ఈ ఆసక్తితోనే ప్రతి అంశం గురించి లోతు పరిశోధించి తెలుసుకునే వాళ్లం. అంటున్నారీ అక్కచెల్లెళ్లు. ఇలా తండ్రి ప్రోత్సాహంతో తమకు నచ్చిన రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించారీ ఇద్దరు సోదరీ మణులు. ఈ క్రమలో నార్త్ కరోలినా చాపెల్ హిల్ యూనివర్సిటీ' నుంచి న్యూరో సెన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన దీప్తి ఆపై కొన్నాళ్ల పాటు న్యూరోసైన్స్ టెక్నాలజీకి సంబంధించిన పలు స్టార్టప్స్‌లో పని చేసింది. ఇక సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ విభాగంలో మాస్టర్స్ పూర్తిచేసిన అదితి.. కొన్నేళ్ల పాటు లీగల్ ఇంటర్న్‌గిగా, రీసెర్చ్ ఫెలోగా కొనసాగింది.



**బాలికల బంగారు భవితకు...** విదేశాల్లో చదువు పూర్తిచేసి, ఉద్యోగాలు చేసే క్రమంలో అక్కడి విద్యా విధానాలకు మన దేశంలోని విద్యా విధానానికి ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్నారు అదితి, దీప్తి, దీనికి తోడు మన దేశంలో శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మాయిలు బాగా వెనకబడి ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఎలాగైనా ఈ గ్యాప్‌ని తగ్గించాలనుకున్నా. ఈ క్రమంలోనే తాము చిన్నతనం నుంచి నేర్చుకున్న ప్రయోగాత్మక పద్ధతుల్ని ఈ తరం పిల్లలపై అప్లై చేయాలనుకున్నారీ అక్కచెల్లెళ్లు. నిరక్షరాస్యత, ఆర్థిక పరిస్థితులు సహకరించక.. ఇలా పలు కారణాల రీత్యా మన దేశంలో చాలామంది బాలికలు ఉన్న చదువులకు నోచుకోలేకపోతున్నారు. దీనికి తోడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల సంఖ్యను వేళ్ల మీద లెక్కపెట్టచ్చు. కానీ భవిష్యత్తంతా ఈ రంగాలదే? కాబట్టి వారిలో సృజనాత్మక, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచడం చాలా ముఖ్యం తద్వారా వారిలో విషయ పరిజ్ఞానం పెరగడమే కాదు. కెరీర్‌లోనూ ఉన్నత అవకాశాలు అందుకోగలుగుతారు. ఈ ఆలోచనతోనే రోబోటిక్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ పేరుతో ఓ విద్యా సంస్థను ప్రారంభించాం. అంటూ చెప్పుకొచ్చారీ సోదరీమణులు.



**విద్యా బోధన అలా !....** తమ సంస్థ వేదికగా అక్కడ స్కూళ్ళు, అనాథాశ్రమాల్లో బాలికల కోసం కోడింగ్, రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు అదితి, దీప్తి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద పిల్లలకు విద్య, ఉద్యోగాల అవసరం ఎంతో ఉంటుంది. కానీ అక్కడ వాళ్లు చదువుకోవడానికి తగిన వనరులు , సదుపాయాలు లేకపోవడం మనం చూస్తుంటాం. అందుకే అలాంటి ప్రాంతాల పైనే దృష్టి సాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం నిర్వహించే తరగతుల్లో భాగంగా కోడింగ్, రోబోటిక్స్, వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై బాలికల్లో సమగ్ర అవగాహన తీసుకొస్తున్నాం. బొమ్మలు, డ్రోన్స్, బ్లాక్స్, వంటి పరికరాల్ని/వస్తువుల్ని ఉపయోగించి విద్యా బోధన చేస్తున్నాం. ఇలాంటి వస్తువులు పరికరాలు పిల్లల్ని ఇట్టే ఆకట్టుకోవడంతో పాటు వారిలో ఏకాగ్రతనూ పెంచుతాయి. అలాగే ఈ తరగతుల వల్ల చిన్నరుల్లో సృజనా త్మక , విశ్లేషణాత్మక, కమ్యూనికేషన్ నైపుణ్యాలూ మెరుగవుతాయి. ఇలా ఈ 13 ఏళ్లలో సుమారు 30 వేల మందికి పైగా పిల్లలు ఆయా అంశాల్లో పూర్తి నైపుణ్యాలు సంపాదించుకోగలి గారు. అలాగే మరికొంతమంది ఈ రంగాల్లో ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. భవిష్యత్తులో అమ్మాయిలకు ఈ రంగాల్లో ఇంటర్‌షిప్స్ ఉద్యోగావకా శాలు అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. తద్వారా శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మా యిల ప్రాతినిధ్యం పెంచ డమే మా లక్ష్యం అంటున్నారీ అక్క చెల్లెళ్లు. ❑

# తల కింద ఎత్తు సరిగా ఉందా..



మెడనొప్పా? వంటగదిలో అదే పనిగా విరామం లేకుండా పనిచేయటం, కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం కూర్చోవటం, పడుకున్నప్పుడు తలకింద ఎత్తు సరిగా లేకపోవటం ఇలా దీనికి బోలెడు కారణాలు. తగ్గించుకోవాలంటే..

- మెడ నొప్పి ఉంటే దానితో పాటు తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ. నొప్పి ఉన్న ప్రాంతంలో వేడి లేదా చల్లటి నీళ్లతో కాపడం పెట్టొచ్చు. అలా చేస్తే కొంత ఉపశమనం పొందొచ్చు.
- రోజూ తేలికపాటి వ్యాయామాలు చేస్తూ ఉంటే క్రమంగా నొప్పి తగ్గుతుంది. ఫిజియోథెరపీ చేయించుకున్నా మంచిదే.
- మెడనొప్పి ఎక్కువగా అనిపిస్తే పనికి కొంత విరామం ఇవ్వండి. కంప్యూటర్‌ని తదేకంగా చూస్తూ ఉండక మధ్యమధ్యలో నాలుగడుగులు వేయండి. ఒత్తిడి ఎక్కువగా ఉన్నా తలతో పాటు మెడ కూడా నొప్పి వస్తుంది. ఒత్తిడిని తగ్గించేందుకు పాటలు వినడం, ధ్యానం వంటివి చేయాలి.
- స్మార్ట్ ఫోను చూసే సమయాన్ని తగ్గించుకోవాలి. ఆఫీసులో మీ కుర్చీ ఎత్తు మీ ఎత్తుకు తగినట్లుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించుకోవాలి. అలాగే పని చేసేటప్పుడు అవసతతరమైతే మెడకు బెల్టు ధరిచండి.
- నిద్రించే సమయంలో తలకింద ఎత్తుని సరిచూఐసుకోండి నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో వారితో మసాజ్ చేయించుకోండి. సమస్య తీవ్రంగా బాధిస్తుంటే మాత్రం వైద్యులను సంప్రదించాలి. ❑

# స్నేహహస్తం సరైనదేనా?



కొంచెం అందమైన ఫొటో ఉంచినా.. సృజనాత్మక చూపించినా.. సామాజిక మాధ్యమాల్లో అమ్మాయిల ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టులు, అనుసరించేవారి సంఖ్య పెరుగుతుంటాయి. వారిలో కొందరి ప్రవర్తన నచ్చి మాటా కలుపుతుంటారు. మరి ఆ స్నేహహస్తం. సరైనదేనా గమనించుకోండి..

నిజాయతీతో కూడిన వాళ్లే స్నేహితులవుతారని ఊహించలేం. కాబట్టి, భవిష్యత్ ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే కొంత జాగ్రత్తతో ఉండటం మంచిదే. రిక్వెస్ట్/మెసేజ్ పంపిన వారిని వెంటనే జోడించుకుంటూ వెళ్లకండి. వాళ్ల ప్రొఫైల్‌ని గమనించండి. కేవలం పేరు, ఫొటోలే ఉన్నాయా.. సంబంధిత వివరాలేమైనా ఉన్నాయా పరిశీలించండి. సొంత ఖాతాని ఎవరైనా.. అందంగా ఆకర్షణీయంగా ఉండేలా చూసుకుంటారు. అలా కాకుండా అతి తక్కువ వివరాలున్నాయంటే అనుమానించాల్సిందే. అలాగే ఎన్ని రోజులుగా వాడుతున్నారు, అనుసరిస్తున్నవారి సంఖ్య, స్నేహితుల వివరాలనూ గమనించు కోవాలి. సామాజిక మాధ్యమాలన్నాక ఫొటోలను షేర్ చేయడం మామూలే. ఖాతాకి ఉన్న ఫొటో మినహా వేరేవీ లేకపోయినా నకలుగా భావించండి. సరే.. చాలామందికి వ్యక్తిగత ఫొటోలుంచడం నచ్చదు. కానీ వేరే అంశాలపైనా ఆసక్తి లేకుండా ఉండదు కదా! అలా లేకపోతే అసలు ఖాతానే అనవసరం. కాబట్టి, దీన్నీ పరిగణనలోకి తీసుకోండి. తమ గురించి తాము గొప్పలు చెప్పుకోవడం.. సంభాషణలన్నీ హోదా చుట్టూ, ఖరీదైన విషయాల చుట్టూనే తిరుగుతన్నా.. వాళ్లేదో దాయాలని చూస్తున్నట్లే, నిజమైన స్నేహం కావాలని చాలామందికి ఉంటుంది. కానీ తగినవాళ్లని ఎంచుకోవడమే ముఖ్యం. ఆన్‌లైన స్నేహాలు అనుకున్నంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్టి, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు వంటివి పంచుకోకండి ముఖ్యంగా మనసు అందిస్తున్న సంకేతాలను గమనించుకోండి. ❑

# అరటితో చర్మ సౌందర్యం

చర్మ సౌం దర్యానికి అరటి! అరటిపండులో పోష కాలు పుష్కలం. అంతే కాదు అరటి పండు చర్మ సౌందర్యానికి కూడా పనికొస్తుంది.బనానా ఫేస్‌మాస్క్‌లతో చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.



**మొటిమల నివారణకు :** రెండు టేబుల్ స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా, అరటేబుల్ స్పూన తాజానిమ్మరసం మూడింటిని గిన్నెలో వేసి మెత్తగా పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని పది నిమి షాల తర్వాత చల్లని నీటితో కడుక్కో వాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే సమస్య తలెత్తదు.

**ముడతలు పోవాలంటే :** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్‌స్పూను పెరుగు, అరటేబుల్‌స్పూను తాజా నిమ్మరసం కలిపి ఆ పేస్టును ముఖానికి రాసుకోవాలి. అరగంట తరువాత చల్లటి నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి మూడు నాలుగుసార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**నిగారింపుకోసం..** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూను తేనె రెండూ కలిపి పేస్టులా చేసి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖం కాంతివంతంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది.





## పనసపండు కూల్ షేక్

**కావలసినవి :** సనసపండు ముక్కలు– ఒక కప్పు, పాలు–ఒక కప్పు, పంచదార–తగినంత, యాలకులు । రెండు.

**తయారు :** ముందుడీ పనసపండు ముక్కల్లో విత్తనాలు తీసేయాలి. తరువాత ఆ ముక్కలను మిక్సీలో వేసి పాలుపోసి, యాలకులు వేసి, తగినంత పంచదార వేసి పట్టుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసుకోవాలి. ఐస్‌క్యూబ్‌లు వేసి చల్లటి డ్రింక్‌ను సర్వ్ చేసుకోవాలి. ❑

# చదువు నిర్ణయం తీసుకునే ముందు..

హాజరైన ఎంట్రన్స్ పరీక్షలన్నింటిలోనూ మంచి మార్కులొచ్చాయి. ఇప్పుడు ఏ రంగాన్ని కెరియర్‌గా ఎంచుకోవాలో అని ఆందోళన చెందుతోంది. మెడిసిన్ చదవాలని ఉంది. మరోవైపు సివిల్స్ తీసుకుని ప్రజాసేవ చేయాలని ఉంది. ఇటువంట ప్పుడు మాత్రమే కాదు, కెరియర్‌కు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కొన్ని సూచనలు ఇస్తున్నారు నిపుణులు. అవేంటో చూద్దాం.



- ఒత్తిడి తగ్గే వరకు ఏ నిర్ణయాన్నీ తీసుకోకూడదు. లేదంటే మంచి ఫలితాలు దక్కవు. భవిష్యత్తులో ఈ రంగంలో ఎందుకు అడుగుపెట్టానా అని అనిపించకూడదు. మనసుకు నచ్చినదే కాదు, దానికి భవిష్యత్తు ఉందో లేదో కూడా ఆలోచించగలగాలి. సరైన అవకాశాలు దక్కుతాయో లేదో విశ్లేషించుకోవాలి. ఇవన్నీ ఆలోచించాలంటే కాస్త ప్రశాంతంగా ఉండాలి.
- కెరీర్‌పై పూర్తి అవగాహన ఉన్నా కొన్ని సందర్భాల్లో ఆ రంగంలో మీరనుకున్న ప్రత్యేకతలు లేకపోవచ్చు. ముందుగా తెలిసిన, అనుభవజ్ఞుల వద్ద సమాచారాన్ని సేకరించాలి. ప్రస్తుత పరిస్థితిని మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఆ కెరీర్ మీరనుకున్న ఫలితాలను ఇస్తుందా లేదా అని అంచనా వేయగలగాలి, ఆ తర్వాత నిర్ణయం తీసుకోవడానికి సిద్ధపడాలి.
- లక్ష్యంవైపు వెళ్లానుకోవడం సరైనదే. అయితే ఎంతవరకు సాధ్యపడు తుందో కూడా ఆలోచించాలి. మీరనుకున్న మార్గం గురించి ఇతరులు చెప్పేదాన్ని పూర్తిగా వినాలి. కష్టనష్టాలు తెలుసుకోవాలి. ఎందుకంటే అటువైను అడుగు లేయాలను కుం టున్న మీకు ఆ మార్గం గురించి పూర్తిగా అవగాహన ఉంటే మంచిదే కదా.
- మీ ఆలోచనలను ఎప్పటికప్పుడు ఓ డైరీలో పొందుపరచడం మరవకూడదు. ఇలా చేస్తే ఒత్తిడి కూడా దూరమవుతుంది. కొంత సమయం తర్వాత మీరు రాసిన వాటిని చదివితే దాంట్లోంచి కొత్త ఆలోచన పుట్టడానికి అవకాశం ఉంటుంది. నిర్ణయం తీసుకునే ముందు దానిపై ఇతరుల అభిప్రాయాన్ని వినడమే కాకుండా, మీరెందుకు ఆ దిశగా వెళ్లానుకుంటున్నారో వారికి అవగాహన కలిగించడానికి ప్రయత్నించొచ్చు. చర్చల ద్వారా కూడా మంచి నిర్ణయం వస్తుంది. ❑

# బ్రహ్మాజ్ఞానం



కార్తికేయుడు, సుబ్రహ్మణ్యుడు, స్కందుడు, వరవణభవుడు, షాణ్మాత్రుడు, ఆర్ముగం, మురుగన్, దండాయుధపాణి. ఈపేర్లతో పిలిచే కుమారస్వామి తారకాసుర సం హారం నిమిత్తం జన్మించిన శివపుత్రుడు. పై పేర్లన్నీ ఆయన శక్తిని, మహిమను, అవతార రహస్యాన్ని తెలియజెప్పేవే. ఆయనే బ్రహ్మజ్ఞాన స్వరూపంగా మారాడు. కుమారస్వామి పసివాడుగా తల్లి ఒడిలో ఉన్న సమయంలో శివుడు పార్వతికి ప్రణవ మంత్ర అర్థాన్ని వివరించాడు. ఆమెతో పాటు కుమారుడూ ఆ మంత్రాన్ని పూర్తిగా ఆకళింపు చేసు కున్నాడు. దీంతో అహంకారం పెరిగింది అతనికి. దానికతోడు దేవ సేనకు నాయకత్వం రావడంతో కుమారుడి గర్వం మరింత పెరిగింది. అది ఎంత వరకు వెళ్లిం దంటే.. బ్రహ్మదేవునితో వాదనకు దిగి,ఆయన్నే పరీక్షించే సాహసం చేశాడు. వాదోప వాదాల అనం తరం బ్రహ్మను బంధించాడు. విషయం తెలుసుకున్న శివుడు కుమారుణ్ణి పిలిచి.. బ్రహ్మ విష్ణు మహే శ్వరులు ముగ్గురూ వేరు వేరు రూపాల వారైనా అందరి శక్తులు సమాహారం సృష్టికి అత్యవసరమని వారితత్వాన్ని చెప్పాడు. దీంతో తాను చేసిన తప్పు తెలుసుకున్న కుమారస్వామి ప్రాయశ్చిత్తం కోసం యోగ సాధన చేశాడు. ఆ సాధనలో తన శరీరంలో నిద్రాణమై ఉన్న కుండలినీ శక్తి మేల్కొంది. అది క్రమంగా మణిపూరక, స్వాధిష్టాన, అనాహత, విశుద్ధి చక్రాలు దాటి సహస్రారం వరకు వ్యాపిం చింది. అదే బ్రహ్మ జ్ఞానం అంటే మంచి, బ్రాహ్మ ణ్యం అంటే వికాసం అని అర్థం. అందుకే బ్రహ్మజ్ఞానాన్నే సుబ్రహ్మణ్య తత్త్వం అని కూడా అంటారు. మనిషిలో అంతర్లీనంగా ఉండే కుండలినీ శక్తి షట్చక్రా లను దాటి సహస్రారం చేరేవరకు సర్పరూపంలో మెలి కలు తిరుగుతూ వ్యాపించి ఉం టుంది. అందువల్లనే సుబ్రహ్మ ణ్యునికి ప్రీతికరమైన మార్గశిర శుద్ధ షష్ఠిరోజు ఆలయాల్లో కార్తికేయుణ్ణి సర్పరూపునిగా కొలుస్తారు. సుబ్రహ్మణ్యేశ్వరుడి వాహనం నెమలి. ఇది పురి విప్పితే ఓంకారానికి ప్రతీక. ఆయుధం శూలం ఇది సునిశితమైన మేధా శక్తికి ప్రతీక. వల్లీ, దేవ సేనలు దేవేరులు. వీరు ఇచ్ఛాజ్ఞాన శక్తులకు ప్రతీకలు. దేశంలో ప్రసిద్ధ సుబ్రహ్మణ్య క్షేత్రాలూరు. ఇవన్నీ తమిళనాడులోనే ఉన్నాయి. అవి. తిరుత్తని, పళని, స్వామిమలై, తిరుచ్చందూర్, తిరుప్పర కుంద్రం, పదముదిర్ చోలై. తెలుగు రాష్ట్రాల్లో బిక్కవోలు, రామకుప్పం, మోపిదేవి, నాగుమడక, ఎంతో ప్రసిద్ధి పొందాయి. ❑

ఆధ్యాత్మికం

# ఐపిఎల్ సగం పూర్తయినా రాణింపులేని క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభం అయి సగం రోజులు గడిచి ముగింపుదశకు వచ్చేస్తున్నా ఇప్పటికీ జూలు విదల్చని క్రికెటర్లు ఉన్నారు. వీరిని కోట్లు ఖర్చుచేసి ఫ్రాంచైజీలు కొనుగోలుచేసినా ఆస్థాయిలో వీరు రాణించకపోవడం గమనార్హం. కెకెఆర్ క్రికెటర్ ఆండ్రూ రస్సెల్ ఈసీజన్‌లో దారుణమైన ఆటతీరుతో ఉన్నాడు. ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో కేవలం 142 పరుగులుచేసాడు. విజేతగా నిలిపే ఇన్నింగ్స ఒక్కటీ లేదు. బౌలింగ్‌లోకూడా రాణించలేదు. పృథ్వీషా టీమ్ ఇండియాలోకి ఆతడిని ఎందుకు తీసుకోడంలేదు అనే ప్రశ్నకు ధీటుగా ఈసీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన పృథ్వీ కేవలం 47 పరుగులే చేసాడు. పేలవమైన ఫామ్ వల్లనే టీమిండియాలోకి రాలేకపోతున్నట్లు ఫ్యాన్స్ చెపుతున్నాడు. పృథ్వీ కేవలం ఎనిమిది బౌండరీలు చేసాడు. స్ట్రైక్‌రేట్ కూడా గొప్పగాలేదు. ఇక సెకండ్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చే మొయిన్ ఆలీ ఆటతీరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సిఎస్కేలో ఓపెనర్లు రుతురాజ్ దేవన్‌కాన్వేతోపాటు దూబే ఆడుతుండటంతో మొయిన్ ఆలీ రాణించకపోయినా నడుస్తోంది.

ఇక సిస్కే మరో ఆటగాడు అంబటిరాయుడకి ఈ సీజన్ డిజాస్టర్ అనే చెప్పాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ జట్టులోకి వచ్చినా తన ప్రభావం లేదు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేసి 83 పరుగులే చేసాడు. గతసీజన్‌లో సూపర్‌ఫినిషర్ అయిన దినేశ్‌కార్తీక్ పేలవమైన ఫామ్‌తో ఉన్నాడు. ఆర్సీబీ నమ్మకం ఉంచినా నిలబెట్టుకోలేక పోతున్నాడు. మ్యాచ్‌లు ముగించాల్సిన సమయంలో ఔట్ అయి నిరాశకు గురిచేస్తున్నాడు.

కోల్‌కత్తా జట్టులో సునీల్‌నరైన్ బ్యాటింగ్ బౌలింగ్ విభాగాల్లోకూడా ఫెయిల్ అవుతున్నాడు. ఇప్పటివరకూ కేవలం 13 పరుగులేచేసాడు.

అలాగే రాజస్థాన్ జట్టులో రియాన్‌పరాగ్ కూడా ఘోరంగా ఉన్నాడు. కేవలం 54 పరుగులేచేసాడు. వింతచేష్టలతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యే ఈ క్రికెటర్ ఈ ఐపిఎల్‌లో ఘోరంగా విఫలం అవుతున్నాడు. 13.25 కోట్లను వెచ్చించి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. మిగిలినవాటిలో దారుణంగా ఫెయిల్ అయ్యాడు. ఏడు మ్యాచ్‌ల్లో 63 పరుగులుమాత్రమేచేసాడు. ఒక్క మ్యాచ్‌లోమాత్రమే సెంచరీ సాధించాడు.

ఇక రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్, ఐదెన్ మార్‌క్రమ్ నుంచి కూడా మంచి ప్రదర్శనను ఆశించలేకపోయారు ఫ్యాన్స్. వృద్ధిమాన సాహా గత ఏడాది ఓపెనర్‌గా వీర విహారంచేసాడు. ఈసారి ఆజోరుకు కళ్లెంవేసినట్లుగా ఆడుతున్నాడు.

శుభమన్‌గిల్ దూకుడుగా ఆడుతుంటే సాహా వెనుకబడి పోయాడు. వీరంతా విశేష కృషిచేయకపోతే వీరి ఫ్రాంచైజీలకు ట్రోఫీపై ఆశలు చచ్చి పోతాయనడంలో సందేహంలేదు.



## గుజరాత్ టైటాన్స్‌తో ఢిల్లీ కేపిటల్స్ ఢీ

### నేడు అహ్మాదాబాద్ స్టేడియంలో 44వ ఐపిఎల్ మ్యాచ్

**అహ్మాదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసవిజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. మంగళవారం అహ్మాదాబాద్‌లోని మోడీ స్టేడియంలో ఢిల్లీకేపిటల్స్‌తో తలపడుతోంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరుమ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌కు అడుగుదూరంలో గుజరాత్ టైటాన్స్ నిలవగా ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండుమాత్రమే గెలిచిన ఢిల్లీకేపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో ఉంది. టేబుల్‌టాపర్, లాస్ట్‌ప్లేస్‌టీమ్ మధ్య జరుగుతున్న ఈమ్యాచ్‌పై ఆసక్తి పెరుగుతోంది. గుజరాత్ టైటాన్స్‌ప్రస్తుతంపైచేయిలో ఉంది. ఢిల్లీ కేపిటల్స్ జీటీతో ఏమేరకు పోరాడుతుందన్నది ఆసక్తిగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌లో పటిష్టంగా ఉన్న గుజరాత్ టైటాన్స్ సమిష్టిగా రాణిస్తూ విజయాలందుకుంటున్నది. ఏ ఒక్కరిపైనా ఆధారపడకుండా మ్యాచ్‌కు ఒకరు విన్నర్‌గా నిలుస్తుండటంతో ఆజట్టుకు తిరుగులేదు. మోహిత్‌శర్మ గాయపడటంతో ఆతడు ఫిట్‌గా లేకుంటేనే శివమ్ మావిని బరిలోకి దించుతుంది. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే బోణీచేస్తారు. హార్ధిక్ పాండ్యా, విజయ్‌శంకర్ మిడిలార్డరులో సత్తాచాటుతున్నారు. ఫినిషర్లుగా డేవిడ్‌మిల్లిర్, రాహుల్ తెవాటియాకు తిరుగులేదు. స్పిన్నర్ రషీద్‌ఖాన్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ జట్టుకు అండగా ఉన్నాడు. మహ్మాద్‌షమీ, మోహిత్‌శర్మ, జోష్ లిటిల్‌పేస్ బాధ్యతలుమోస్తున్నారు. నూర్ అహ్మాద్ స్పెషలిస్టు స్పిన్నర్‌గా సత్తా చూపిస్తాడని అంచనా. శ్రీలంక ప్లేయర్ దసన్ షనక, వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ ఈమ్యాచ్‌కు బెంచ్‌కే పరిమితం అవుతారని చెపుతున్నారు. ఢిల్లీకేపిటల్స్‌తో ఆడే గుజరాత్ టైటాన్స్ తుదిజట్టులో వృద్ధిమాన్‌సాహా, శుభమన్‌గిల్, హార్ధిక్ పాండ్యా, విజయ్‌శంకర్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తేవాటియా, రషీద్‌ఖాన్, నూర్ అహ్మాద్, మహ్మాద్ షమీ,మోహిత్‌వర్మ, శివమ్‌మావి, జోషువా లిటిల్ వంటివాళ్లు రెడీ అవుతున్నారు.


## ధోనీకి రిటైర్మెంట్ ఆలోచన లేదు!

### సిఎస్కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ నాయకత్వంలో సిఎస్కేముందుకు సాగుతోంది. ఈక్రమంలో ప్రతి ఒక్కరికీ తలెత్తే అనుమానం వచ్చే సీజన్‌లో ధోనీ ఆడతాడాలేడా అన్నదే ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో మోకాలి నొప్పితో బాధపడుతూనే జట్టునునడిపిస్తున్నాడు. ఎలాగైనా టైటిల్‌నెగ్గి ముంబయితో సమంగా ఐదుసార్లు ఛాంపియన్‌గా సిఎస్కేను నిలపాలన్న తాపత్రయంలో ఉన్నాడు. సిఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ దోనీ నిష్క్రమణంపై స్పందించాడు. పంజాబ్‌చేతిలో చివరి బంతికి ఓటమి పాలయిన అనంతరం ఫ్లెమింగ్‌మాట్లాడుతూ ధోనీ ఎప్పుడూ రిటైర్మెంట్‌పై ప్రత్యేకించి చెప్పలేద న్నాడు. ఇదే చివరి సీజన్ అని ధోనీ ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఆలోచనకూడా ప్రస్తుతానికి లేదు. ఈసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంపైనే దృష్టిపెట్టామని స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. అయితే కోల్‌కత్తా మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తన ఐపిఎల్ కెరీర్ చివరిదశలో ఉందని, ఇక్కడకు వచ్చినవారంతా వీడ్కోలు పలికేందుకు వచ్చినట్లుగా ఉందని చెప్పాడు. గత సీజన్‌లోకూడా ధోనీ ఇలాగే వ్యాఖ్యలుచేయడంపై సందేహాలు వచ్చినా ఈసీజన్‌లో సీఎస్కేను నడిపించాడు. ఈక్రమంలో తన హోంగ్రౌండ్‌లోనే ఐపిఎల్‌కు వీడ్కోలుపలుకుతానని గతంలో చెప్పిన ధోనీ ఇపుడు తన అంతరంగాన్ని బయటపెట్టడంలేదు.

## అనుష్కకు కోహ్లీ పుట్టినరోజు ట్వీట్ వైరల్!



**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ సతీమణి బాలీవుడ్‌నటి అనుష్కశర్మ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంది. ఇప్పటివరకూ ఎవ్వరికీ తెలియని ఫోటోలను కోహ్లీ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. వీటితోపాటు తన ప్రియమైన భార్యకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పాడు. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అనుష్క 35వ ఏట అడుగు పెట్టింది. అన్ని కష్టాలు,సుఖాలు అన్నింటిలో నిన్ను ప్రేమిస్తూనే ఉంటా. నా అన్నీ అయిన నీకు హ్యాపీ బర్త్‌డే అని పోస్టుపెట్టాడు. ఇద్దరూ 2017 డిసెంబరులో పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. కోహ్లీ ఫామ్ కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నపుడు అనుష్క ఆతని వెన్నంటి నిలిచింది. కోహ్లీ పలు సందర్భాల్లోకూడా బయటపెట్టాడు. టెస్టు కెప్టెన్సీకి వీడ్కోలు పలికినపుడు అనుష్క ఎమోషనల్ పోస్టు పెట్టింది.

కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్న తర్వాత తను బాదిన సెంచరీలను సెలబ్రేట్ చేసుకునే సమయంలో తన పెళ్లి ఉంగరాన్ని ముద్దాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఐపిఎల్ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లకు కోహ్లీతోపాటు అనుష్క కూడా హాజరవుతోంది. ఆర్సీబీకి మద్దతు తెలుపుతోంది. గ్రీన్‌డ్రెస్‌లో ఆర్సీబీ మ్యాచ్ గెలిచిన తర్వాత కోహ్లీ ఆమెకు గాల్లో ముద్దులుపంపించిన ఫోటోలు తెగవైరల్ అయ్యాయి.

## పంత్ నేర్చుకున్న క్రికెట్‌క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసులు

**డెహ్రాడూన్:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌కు క్రికెట్ పాఠాలు నేర్పిన క్లబ్‌కు తొలగింపు నోటీసులు అందాయి. ఈ వార్త విన్న రిషబ్‌పంత్ ఎంతో బాధపడ్డాడు. న్యూఢిల్లీలోని వెంకటేశ్వర కళాశాలలో సోనెట్‌క్లబ్ ఉంది. ద్రోణాచార్య అవార్డుగ్రహీత అయిన తారక్ సిన్హా ఈక్లబ్‌లో యువతకు క్రికెట్‌పాఠాలు నేర్పేవారు. ఇప్పటి వరకూ ఈ క్లబ్‌లో 12 మంది భారత క్రికెటర్లు ఓనామాలు నేర్చుకున్నారు. వీరిలో పంత్‌కూడాఒకడు. ఈ క్రమంలోనే తొలగింపుల వార్తపై పంత్ స్పందించాడు. ఎంతోమంది అంతర్జాతీయ క్రికెటర్లను తయారుచేసిన చేస్తున్న నా క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసు అందినట్లు తెలిసి ఎంతో బాధపడినట్లు చెప్పాడు. నా క్రికెట్ కెరీర్‌కు ఈక్లబ్ ఎంతో కీలకపాత్రపోషించిందని, నావంటివారు ఎందరికో ఈ క్లబ్ ఎంతోచేసిందని, మా అందరికీ ఇది ఇల్లువంటి క్లబ్ అని పేర్కొన్నారు. 1969లో ఈక్లబ్‌ను తారక్‌సిన్హా ప్రారంభించారని, కాలేజికన్నా ముందు ఈ క్లబ్, బిర్లాస్కూల్, అజ్మల్ ఖాన్ పార్కు, డిసిఎం గ్రౌండ్, పిజిడిఎవి కాలేజి, రాజధాని కాలేజ్ పిక్నిక్ హబ్‌వంటి ప్రాంతాల్లో నడిచింది. ప్రస్తుతం కాలేజిమేనేజ్‌మెంట్ చేతులుమారడంతో కొత్తగా వచ్చిన మేనేజ్‌మెంట్ 22 ఏళ్లుగా కాలేజిలో ఉన్న క్లబ్‌ను తమ క్యాంపస్‌నుంచి తీసేయాలని ఎవిక్షన్ నోటీసులు పంపించింది. ఈనిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలని రిషబ్‌పంత్ యాజమాన్యాన్ని కోరాడు.

## నాకు ఆ క్రికెటర్ అంటే వల్లమాలిన పిచ్చి

### తన ఫేవరెట్ క్రికెటర్ పేరుచెప్పిన రష్మిక



**న్యూఢిల్లీ:** సౌతిండియా స్టార్ హీరోయిన్ పాన్‌ఇండియా బ్యూటీ రష్మిక మందన్న తన ఫేవరెట్ క్రికెటర్‌పై మనసు పారేసుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అంటే తనకు పిచ్చి అని వెల్లడించింది. స్టార్ స్పోర్ట్స్‌తో చిట్‌చాట్‌చేసిన రష్మిక కోహ్లీ దూకుడు, బ్యాటింగ్‌శైలి తనకు చాలా నచ్చుతాయన్నది. బెంగళూరు అమ్మాయిగా ఆర్సీబీజట్టునే అభిమానిస్తానని వెల్లడించింది. నేను బెంగళూరు వాసిని. కర్ణాటక అమ్మాయిని, మాకు ఈసాకప్ నమ్దేస్లోగన్ ఉంది దీనిగురించి ప్రత్యేకించి చెప్పాల్సింది లేదు. ఈసారి ఆర్సీబీఫైనల్‌కు వెళుతుందని భావిస్తున్నానని తెలిపింది. కోహ్లీ బ్యాటింగ్, దూకుడు నచ్చుతాయని రష్మిక తెలిపింది. పుష్ప మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపుసాధించిన రష్మిక పుష్ప2లోకూడా నటిస్తోంది.

# జెపి మోర్గాన్ అధీనంలోకి ఫస్ట్ రిపబ్లిక్




**కాలిఫోర్నియా, మే 1:** అమెరికాలోని ఫస్ట్‌రిపబ్లిక్ బ్యాంకును జెపిమోర్గాన్ బ్యాంకు తన అధీనంలోకి తెచ్చుకుంది. అమెరికాలో వరుసగామూడో బ్యాంకు కుప్పకూలిన తర్వాత అమెరికా రెగ్యులేటర్ ఈ బ్యాంకులను తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఆ తర్వాత జెపిమోర్గాన్ ఛేజ్‌బ్యాంకు మొత్తం డిపాజిట్లన్నింటినీ తన అధీనంలోకి తీసుకుంది. బ్యాంకు మొత్తం ఆస్తులన్నింటినీ తమ పరిధిలోకి తీసుకున్నట్లు బ్యాంకు ప్రకటించింది. బీమా రహిత డిపాజిట్లను కూడా తాము హస్తగతంచేసుకున్నట్లుప్రకటించింది. ఫెడరల్ డిపాజిట్ బీమా సంస్థ బ్యాంకుకు రిసీవర్‌ను కూడాప్రకటించింది. కాలిఫోర్నియా ఆర్థికపరిరక్షణ సంస్థ సైతం బ్యాంకుపై అన్ని లావాదేవీలను జెపిమోర్గాన్‌కు అందించినట్లు ప్రనకటించింది. జెపిమోర్గాన్ బ్యాంకు ఆస్తులను మొత్తం కొనుగోలుచేసేందుకు ఎఫ్‌డిఐసి కూడా అనుమతినిచ్చింది. ఎఫ్‌డిఐసి కూడా బ్యాంకు మొత్తం ఆస్తులన్న జెపిమోర్గాన్‌కు వెళతాయని వెల్లడించింది. ఈ ఏడాదిలోనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుషేర్లు 97శాతం వరకూ క్షీణించాయి. దీనితో డిపాజిట్లలో కూడా తగ్గుదల భారీగా నమోదయింది. బ్యాంకు ఫెడరల్ రిజర్వునుంచి భారీ మొత్తం రుణం తీసుకుని కార్యకలాపాలను నిర్వహించడం కూడా బ్యాంకు నిర్వహణ వ్యయం పెరిగింది. తక్కువ మార్జిన్లకారణంగా బ్యాంకు పూర్తిగా నష్టాల్లో కూరుకుని పోయింది. బ్యాంకు షేర్లుపడిపోవడంతో బ్యాంకు సిఇఒ మిచేల్ రాఫ్లర్ కంపెనీ స్టాక్ భారీ స్థాయిలో దిగజారిందని కూడా ఈనెల 24వ తేదీ ప్రకటించారు. అలాగే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు సలహాదారులు కూడా అమెరికాలోని దిగ్గజ బ్యాంకుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకు యాజమాన్యానికి ఒక ప్రతిపాదనను కూడా అందించారు. ముందు మార్కెట్‌రేట్‌కంటే ఎక్కువకు ఫస్ట్ రిపబ్లిక్ బాండ్లను జారీచేయాలని, ఆ తర్వాత బ్యాంకు ప్రత్యామ్నాయ వనరులనుంచి నిధులు సమీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు 30 బిలియన్ డాలర్ల డిపాజిట్ కూర్పును పక్కనపెడితే నిధుల సమీకరణపట్ల ఏకాభిప్రనాయానికి రాలేదు. దీనితో బ్యాంకుల క్రమబద్ధీకరణ సంస్థ చర్యలు తీసుకుంది. దీనివల్లనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు 38ఏళ్ల అనుభవానికి గండిపడింది.

## వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గింపు

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, మే 1 :** వాణిజ్య వంటగ్యాస్‌ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. నగరాల్లో భౌగోళిక స్వరూపం ఆధారంగా సిలిండర్‌ధరలు 19 కిలోల సిలిండర్‌కు 171.50 రూపాయలుచొప్పున తగ్గాయి. వంటగ్యాస్ గృహావసరాలకోటాకు మాత్రం ఎలాంటి మార్పులు లేవు. కోల్‌కత్తాలో ఈ సిలిండర్‌ధర 1960.50 రూపాయలుకాగా ముం బయిలో 1808 రూపాయలుగా ఉంది. చెన్నైలో ఇపుడు 2021 రూపాయలుగా 19 కిలోల సిలిండర్‌ను పంపిణీ చేస్తారు. గడచిన రెండు నెలలుగా ముడిచమురు ధరలు గణ నీయంగా తగ్గుతున్నాయి. దీనితో దేశీయ ఎల్‌పిజి సిలిండర్‌ధరలు కూడా తగ్గాయి. నిత్యావసరాల ధరలు పెరుగుతుం డటంతో కొంతమేర గృహావసరాల బడ్జెట్ పెరుగుతూ వస్తోంది. అయితే దేశీయంగా కొన్ని ఆహార ఉత్పత్తులధరలు తగ్గడంతో కొంతమేరకస్టమర్లకు ఉపశమనం కలుగుతోంది. గత మార్చినెలలో వాణిజ్య సిలిండర్‌ధరలను 350.50చొప్పున పెంచాయి. గృహావసరాల సిలిండర్‌ను రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే.



## ఎల్ఐసి ఛైర్మన్‌గా సిద్ధార్ధ మొహాంతి




**ముంబయి, మే 1:** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థకు ఛైర్మన్‌గా సిద్ధార్ధ మొహాంతిని నియమించింది. 2024 జూన్ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఆయన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 2025 జూన్ ఏడవ తేదీ వరకూ కానీ లేదా 62 ఏళ్లు వచ్చేంత వరకూ కాని కొనసాగుతారు. లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ ఆయనే పదవిలో ఉంటారు. 2025 జూన్ నాటికి మొహాంతి సూపరా న్యుయేషన్ కాలానికి చేరుకుంటారు. ఆర్థికసేవల సంస్థల బ్యూరో గత మార్చిలోనే ఎంపికచేసిన అభ్యర్థుల్లో సిద్ధార్ధ మొహాంతిని జాబితా చేసింది. నిబంధనలప్రకారం ఛైర్మన్‌ను కంపెనీ నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లందరూ కలిసి ఎంపికచేయాలి. ప్రభుత్వం ఇందుకు సంబంధించి తుదినిర్ణయం తీసుకుంటుంది. అగదికూడా ఎఫ్ఎస్ఐబి సిఫారసులకు లోబడే ఉంటుంది.




## కోటక్ బ్యాంకు నికర లాభం 10,939 కోట్లు


**ముంబయి, మే 1:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు పనితీరు పటిష్టంగా ఉంది. నాలుగోత్రైమాసికంలో బ్యాంకు అంచనాలను తిరగరాసింది. బ్యాంకు పన్నుల చెల్లింపుల అనంతరం నికరలాభం 10,939 కోట్లకు చేరింది. అంతకుముందు త్రైమాసికంలో 8573 కోట్లవరకే ఉన్న బ్యాంకు లాభాలు 28శాతం వార్షికపద్ధతిన పెరిగాయి. అలాగే నికరలాభాలుపెరగడంతో బ్యాంకు వాటాదారులకు డివిడెండ్‌ను కూడాప్రకటించింది. బ్యాంకు డైరెక్టర్లబోర్డు డివిడెండ్ పంపిణీకి ఆమోదం తెలిపింది. ప్రతి వాటాకు 1.50 రూపాయలుచొప్పున డివిడెండ్ పంపిణీచేయాలని నిర్ణయించారు. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 21,552 కోట్లుగా ఉంది. కంపెనీ వడ్డీ మార్జిన్ కూడా 5.33శాతంనుంచి 5.75శాతానికి పెరిగింది. నిర్వహణ లాభాలు కూడా 12,051 కోట్లనుంచి 14,848 కోట్లకుపెరిగాయి. వార్షిక పద్ధతిలో 23శాతం వృద్ధిని నమోదుచేసాయి. కస్టమర్ ఖాతాలపరంగా కోటక్‌బ్యాంకుకు ప్రస్తుతం 2.2 మిలియన్ల కొత్తకస్టమర్లుచేరినట్లు వెల్లడించింది. దీనితో బ్యాంకుపరిధిలో మొత్తం 41.2 మిలియన్ల మంది ఖాతాదారులున్నట్లు వెల్లడించింది. గత ఏడాది 32.7 మిలియన్లతోపోలిస్తే భారీ వృద్ధిననమోదుచేసింది. బ్యాంకు నికర ఆస్తులు మొత్తంగాచూస్తే 3,52,652 కోట్లుగా ఉన్నాయి. నికర అడ్వాన్సులు 18శాతంపెరిగి 3,19,861కోట్లువరకూ ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. కాసా నిష్పత్తి 52.8శాతంగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.78శాతంగా ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తులు 0.37శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది.బ్యాంకు మూలధన సమన్వయ నిష్పత్తిని చూస్తే ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 21.8శాతంగా ఉంది. కోటక్ బ్యాంకుషేర్లుప్రస్తుతం 1937.70 రూపాయలుగా కొనసాగుతున్నాయి.1.48శాతం వృద్ధిననమోదుచేసింది. 52వారాల గరిష్టంలో 1997కి చేరిన షేరు 52 వారాల కనిష్టంలో 1630చొప్పున ట్రేడ్ అయింది. గడచిన ఏడాదికాలంగా షేర్‌లు 8.31శాతం వృద్ధిని నమోదుచేసాయి. మూడేళ్లలో 42.8శాతం వృద్ధిసాధించినట్లు బ్యాంకు సిఇఒ ఎండి వెల్లడించారు.

# ఐడిఎఫ్‌సి బ్యాంకు నికరలాభం రూ.803 కోట్లు




**ముంబయి, మే 1:** ఐడిఎఫ్‌సి బ్యాంకు మార్చిత్రైమాసికంలో నికరలాభాలు గణనీయంగాపెరిగాయి. 803 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 343 కోట్లు మాత్రమే సాధించిన బ్యాంకు లాభాలు గణనీయంగాపెరిగాయి. 32.7శాతం వృద్ధిని నమోదుచేసింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయాలుకూడా గణనీయంగా 35శాతంపెరిగాయి. 3597 కోట్లకు చేరింది. గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 2669 కోట్లనుంచి 35శాతం వృద్ధినమోదుచేసింది. అదనంగా బ్యాంకు కీలక నిర్వహణ లాభాలు చెప్పుకోదగిన స్థాయిలోపెకరిగాయి. 1342 కోట్లు నమోదుచేసింది. దాదాపు 61శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే నిరర్థక ఆస్తులుకూడా తగ్గాయని, 2.51శాతానికి చేరినట్లు తేలింది. అంతకుముందుత్రైమాసికంలో 2.96శాతం ఉన్న ఎన్‌పిఎలు ఇపుడు 2.51శాతానికి వచ్చాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 3.70శాతంవరకూ ఉన్నట్లు తేలింది. బ్యాంకు నికర నిరర్థక ఆస్తులు 0.86శాతంగా ఉనానయి. గతంలో 1.03శాతంగా ఉంటే ఇపుడు భారీ తగ్గుదల నమోదుచేయడంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టిపెరిగింది. బ్యాంకు కేటాయింపులు పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను 46శాతానికి చేరి 1665కోట్లుగా వెల్లడించింది. రుణవ్యయం కూడా 1.16శాతంగా ఉంది. ఆర్బీఐ మార్గదర్శకాలు 1.5శాతానికంటే తక్కువగా ఉంది.

## కళ తప్పిన విదేశీ కరెన్సీ ఖజానా



**న్యూఢిల్లీ, మే 1:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 2.17 బిలియన్ డాలర్లు క్షీణించి 584.25 బిలియన్ డాలర్లకు చేరాయి. గడతనెల 21వ తేదీతో ముగిసిన వారానికిగాను ఆర్బీఐ కరోఎన్సీ వివరాలను వెల్లడించింది. రెండువారాలపాటు పెరిగిన కరెన్సీ నిల్వలు తదనంతరం క్షీణించాయి. మొత్తంగాచూస్తే విదేశీ కరెన్సీ ఆస్తులు, బం గారం నిల్వలు వంటి వాటితోపోలిస్తే 1.657 బిలియన్ డాలర్లు ఈ వారంలో కొంతమేర పెరిగాయి. తొమ్మిదినెలల గరిష్టానికి గత వారంలో 586.412 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటి వాటి మారకం విలువల తేడాలు కూడా విదేశీ కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. విదేశీ కరెన్సీ ఆస్తులు 2.146 బిలియన్ డాలర్లు క్షీణించి 514.489 బిలియన్ డాలర్లకు చేరా యి. అదనంగా భారత పసిడినిల్వలు కూడా 24 మిలియన్ డాలర్ల విలువలు క్షీణించి మొత్తం 46.151 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 19 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద భారత రిజర్వు స్థాయి 14 మిలియన్ డాలర్లు క్షీణించి 5.176 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రపంచ స్థాయిలో ఎదురయిన ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనిశ్చితి వంటివే విదేశీ కరెన్సీ క్షీణతకు కారణమని ఆర్బీఐ అభిప్రాయపడింది. దీనికి తోడు వినియోగ దారుని ధరలసూచీ రిటైల్ ద్రవ్యోల్బణంకూడా నాలుగో త్రైమాసికంలో 5.2 శాతంగా ఉంది. ఒకదశలో 7.8శాతానికి చేరిన ఈ ద్రవ్యోల్బణం ప్రస్తుతం 5.2శాతంగా ఉంది. అమెరికా డాలర్లకు విదేశీ మార్కెట్లలో పటిష్టమైన డిమాండ్ రావడం కూడా రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. ప్రస్తుతం డాలరుతో రూపాయి చెలామణి 81.82 రూపాయలుగా ఉంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలోను, నగదు మార్కెట్లలోను నెలకొన్న అనిశ్చితి పరిస్థితులే రూపాయి క్షీణతకు కారణమని కరెన్సీ ట్రేడర్లు చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.